VELTHURU TELUGU DAILY

వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి, నల్గొండ : గురువారం 17.09.2026

సంపుటి : 09 సంచిక : 96, పేజీలు : 12 , వెల:రూ . 5/-

SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRAPRADESH

www.velthuru.com

మహేష్ కుమార్ గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ ఆర్. సురేందర్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సింగపూర్ సుముఖత.. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య–పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఇంధన–వాణిజ్య విభాగం శాశ్వత కార్యదర్శి అగస్టిన్ లీ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశమైంది. ఈ భేటీలో రాష్ట్రంలో పెట్టుబడులు, నూతన ప్రాజెక్టులు మరియు అభివృద్ధి అంశాలపై కీలక చర్చలు జరిగాయి.తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేయడానికి తాము సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ ప్రతినిధులు తెలిపారు.మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు వివరాలను సీఎం రేవంత్ రెడ్డి సింగపూర్ ప్రతినిధులకు వివరించారు. తొలిదశలో మూసా, ఈసా నదుల సంగమం 'గాంధీ సరోవర్' వరకు మూసీ పునరుజ్జీవనం చేపట్టనున్నట్లు తెలిపారు.రివర్ ఫ్రంట్ అభివృద్ధితో పాటు నైట్ ఎకానమీని అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సీఎం వెల్లడించారు.

▶ మిగతా 2లో

ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి...

- సింగపూర్ కంపెనీలకు తెలంగాణలో విస్తృత అవకాశాలు
- ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందంతో మంత్రి శ్రీధర్‌బాబు సమావేశం

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తున్న 'భారత్ ఫ్యూచర్ సిటీ'లో పెట్టుబడులు పెట్టేలా సింగపూర్ కంపెనీలను

ధరణి భూ అక్రమాలపై సర్కార్ తీరును ఎండగట్టిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి

- 23 లక్షల ఎకరాల దోపిడీపై ఫైర్...

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

తెలంగాణలో ధరణి పోర్టల్ , భూ అక్రమాల వ్యవహారంపై బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.

అసెంబ్లీలో జరిగిన చర్చ సందర్భంగా ప్రభుత్వం తమ ప్రశ్నలకు సమాధానాలు చెప్పకుండా తప్పించుకుంటోందని,

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరపురాని రోజు

- ప్రజాస్వామ్యం, స్వేచ్ఛకు నాంది పలికిన చారిత్రక ఘట్టం: టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్, వెలుతురు, సెప్టెంబర్ 16:

తెలంగాణ చరిత్రలో సెప్టెంబర్ 17 అత్యంత కీలకమైన, మరపురాని రోజని టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్‌లో విలీనం కావడంతో ప్రజాస్వామ్య పాలనకు మార్గం సుగమమైందని పేర్కొన్నారు..

మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'..

- పొంగులేటి ఘాటు వ్యాఖ్యలు
- అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌పై ప్రశ్నలు
- పల్లా రాజేశ్వర్‌రెడ్డిపై నకిలీ ఎన్‌ఓసీ ఆరోపణ
- గంగుల కమలాకర్ భూములపైనా మంత్రి వ్యాఖ్యలు
- 22ఏలో నాలుగు లక్షల ఎకరాలే పట్టా భూములని వెల్లడి
- 47,440 ఎకరాలు తగ్గించినట్లు ప్రభుత్వం వెల్లడి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:-

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రం

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీ నోవాటెల్ హోటల్‌లో సీఐఐ – ఎనర్జీ ఎఫిషియెన్సీ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన 25వ 'ఎనర్జీ ఎఫిషియెన్సీ సమ్మిట్–2026' కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంధన పొదుపు ప్రాముఖ్యతను, పారిశ్రామిక రంగంలో తెలంగాణ అభివృద్ధి ప్రణాళికలను వివరించారు.

దివ్యాంగుల హక్కుల సాధనకై అసెంబ్లీకి మహా ర్యాలీ

- ప్రభుత్వ నిర్లక్ష్యంపై నిప్పులు చెరిగిన బిజెఎల్పి ఉపనేత, ఎమ్మెల్యే పాయల్ శంకర్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమ ఏర్పాటుకు సింగపూర్ సుముఖత.. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
హైదరాబాద్‌ను కేవలం పర్యాటక ప్రాంతంగానే కాకుండా గ్లోబల్ నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నామని సీఎం తెలిపారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్ ఫర్డ్, ఎంఐటీ (MIT), లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ యూనివర్సిటీలు తమ ఆఫ్-షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు అంగీకరించినట్లు పేర్కొన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీని 'నెట్ జీరో సిటీ'గా అత్యుత్తమ ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించినట్లు వివరించారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు, అభివృద్ధికి ఆర్థిక పరమైన సహకారం అందించాలని సీఎం కోరారు. పెట్టుబడులకు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం ఉంటుందని భరోసా ఇవ్వగా, సింగపూర్ ప్రతినిధులు దీనిపై సానుకూలంగా స్పందించారు.డిసెంబరులో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు హాజరుకావాల్సిందిగా సింగపూర్ ప్రతినిధులను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారుసమావేశంలో ఈ భేటీలో ప్రభుత్వ సలహాదారు కె. రామకృష్ణారావు, దక్షిణాసియా సీనియర్ డైరెక్టర్ డాక్టర్ ఫ్రాన్సిస్ చోంగ్, కాన్సుల్-జనరల్ విలియం చిక్ తదితర సింగపూర్ ప్రతినిధులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో మరపురాని రోజు

నిజాం పాలనకు వ్యతిరేకంగా ప్రజల హక్కులు, స్వేచ్ఛ, ఆత్మగౌరవం కోసం పోరాడిన వీరులు, రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు, సామాన్య ప్రజల త్యాగాలను ఈ సందర్భంగా స్మరించుకోవాలని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ ప్రజల స్వేచ్ఛ కోసం సాగిన పోరాటం ఏ ఒక్క రాజకీయ పార్టీకి, వర్గానికి లేదా ప్రాంతానికి మాత్రమే పరిమితమైనది కాదని, ప్రజాస్వామ్యం, ప్రజల హక్కులు, ఆత్మగౌరవం కోసం వివిధ వర్గాలు భాగస్వామ్యమైన చారిత్రక పోరాటమని తెలిపారు.నాటి పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని ఆయన పేర్కొన్నారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడమే ఆ మహనీయులకు అందించే నిజమైన నివాళి అని అన్నారు.తెలంగాణ చరిత్రను రాజకీయ ప్రయోజనాల కోసం వక్రీకరించకుండా, నాటి పోరాటంలో భాగమైన అన్ని వర్గాల త్యాగాలను గౌరవించాలని మహేష్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు. చరిత్రను విభజనకు ఉపయోగించకుండా, భవిష్యత్ తరాలకు స్ఫూర్తినిచ్చేలా చారిత్రక వాస్తవాలను గౌరవించాలని సూచించారు.నాటి పోరాట స్ఫూర్తితో తెలంగాణను మరింత అభివృద్ధి చెందిన రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు, సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య విలువలకు ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, రాజ్యాంగ విలువల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల హక్కులు, ఆత్మగౌరవం, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తన పోరాటాన్ని కొనసాగిస్తుందని తెలిపారు.తెలంగాణ విలీన దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు.

మహేష్ కుమార్ గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ ఆర్. సురేందర్ రెడ్డి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
టీపీసీసీ అధ్యక్షులుగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ ఆర్. సురేందర్ రెడ్డి, ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ సురేందర్ రెడ్డి గారి నివాసానికి వెళ్లి కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ సురేందర్ రెడ్డి గారు శాలువా కప్పి సన్మానించారు. 1990 నుంచి మహేష్ కుమార్ గౌడ్ గారికి సురేందర్ రెడ్డి గారు అత్యంత సన్నిహితంగా ఉన్నారు.

మరి హరీశ్‌రావు ఎలా రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు?'..

మాజీ మంత్రి హరీశ్‌రావుపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. అసైన్డ్ భూముల రిజిస్ట్రేషన్‌కు ఏ ప్రభుత్వం అనుమతి ఇచ్చినా అది తప్పేనని, అలాంటప్పుడు తన మామ భూముల విషయంలో రిజిస్ట్రేషన్ ఎలా జరిగిందని హరీశ్‌రావును ప్రశ్నించారు. ''అప్పుడు నీ బుద్ధి ఎక్కడికి పోయింది?'' అని వ్యాఖ్యానించారు.అసెంబ్లీ లాబీలో మీడియాతో ఇష్టాగోష్ఠిలో మాట్లాడిన పొంగులేటి.. తన మామ భూములకు గత కాంగ్రెస్ ప్రభుత్వమే ఎన్‌ఓసీ ఇచ్చిందన్న హరీశ్‌రావు వ్యాఖ్యలపై స్పందించారు. అసైన్డ్ భూములకు అనుమతి ఇవ్వడం చట్టబద్ధం కాదని, ఏ ప్రభుత్వం అలా చేసినా తప్పేనని అన్నారు. ఆ విషయం హరీశ్‌రావుకు తెలియదా? అని ప్రశ్నించారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి భూదాన్ భూమిని నకిలీ ఎన్‌ఓసీతో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పొంగులేటి ఆరోపించారు. అది కూడా తప్పేనని అన్నారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ విషయంలోనూ నిషేధిత భూమి రిజిస్ట్రేషన్ జరిగిందని ఆరోపించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో స్టేటస్‌కో ఉత్తర్వులు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఏ సర్కార్ రిజిస్ట్రేషన్ చేసినా అది తప్పేనని స్పష్టం చేశారు.22ఏ నిషేధిత జాబితాపైనా పొంగులేటి కీలక వివరాలు వెల్లడించారు. ఈ జాబితాలో ఉన్న భూముల్లో సుమారు నాలుగు లక్షల ఎకరాలు మాత్రమే పట్టా భూములని, మిగిలిన భూమంతా ప్రభుత్వ భూమేనని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 22ఏ జాబితా నుంచి 47,440 ఎకరాలు తగ్గించినట్లు అసెంబ్లీలో ఇప్పటికే వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన భూ అక్రమాలపై త్వరలోనే పూర్తి వివరాలు బయటపెడతామని పొంగులేటి తెలిపారు. 22ఏ భూముల వ్యవహారంపై ప్రభుత్వం త్వరలో కీలక నిర్ణయాలు తీసుకోనుందని చెప్పారు.

ధరణి భూ అక్రమాలపై సర్కార్ తీరును ఎండగట్టిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి..

భూ దోపిడీదారులను కాపాడే ప్రయత్నం చేస్తోందని ఆయన ఆరోపించారు. సభలో మాట్లాడటానికి కనీసం సమయం ఇవ్వకుండా ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని మండిపడ్డారు.

ప్రధాన ముఖ్యాంశాలు:

ధరణిలో 23 లక్షల ఎకరాల అక్రమాలు జరిగాయని స్వయంగా మంత్రులు ఒప్పుకున్నా, ఆ భూములు ఎక్కడెక్కడ ఉన్నాయి, ఎవరి చేతుల్లో ఉన్నాయనే వివరాలను ప్రభుత్వం ఎందుకు బహిర్గతం చేయడం లేదని మహేశ్వర్ రెడ్డి నిలదీశారు. భూ అక్రమాలపై సిట్ వేస్తామంటే చివరికి 'సెట్' గా మారిందని, అది చివరికి 'సెట్టింగ్' గా తయారైందని ఎద్దేవా చేశారు. దీని వెనుక బీఆర్ఎస్ కాంగ్రెస్ మధ్య చీకటి ఒప్పందం ఉందని ఆరో పించారు. ఈ కుంభకోణంపై సిట్టింగ్ జడ్జితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. భూ అక్రమాలపై నిర్వహించిన ఫోరెన్సిక్ ఆడిట్ నివేదికను ప్రభుత్వం ఇప్పటివరకు ఎందుకు బయటపెట్టలేదని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో జరిగిన దోపిడీపై 3 ఏళ్లు గడుస్తున్నా ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హమన్నారు.కేవలం ఒక సాధారణ సబ్-రిజిస్ట్రార్ను సస్పెండ్ చేసి ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, అక్రమాలకు పాల్పడిన ఒక్క ఐఏఎస్ అధికారిపై కానీ, రెవెన్యూ అధికారులపై కానీ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని మండిపడ్డారు. రాజకీయ నాయకులు, మంత్రుల భూ ఆక్రమణలపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉందని ప్రశ్నించారు.పార్ట్-1 బి లో ఉన్న 20 లక్షల ఎకరాలలో 5 లక్షల ఎకరాలను ఏ నియమావళి ప్రకారం తొలగించారో తెలపాలని, మిగతా 15 లక్షల ఎకరాల భూమి ఇప్పటికీ అందులో ఎందుకు ఉందో ప్రభుత్వం స్పష్టం చేయాలని కోరారు.1970 చట్టం 1/70 ప్రకారం గిరిజన భూములు, దళిత భూములు, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్ మరియు సీలింగ్ భూములను కాపాడటంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. 22ఏ (22A) జాబితాలోని భూముల వివరాలను పబ్లిక్ డొమైన్‌లో ఎందుకు పెట్టడం లేదని ప్రశ్నించారు.బీజేపీ గత నెల రోజులుగా సుదీర్ఘ పోరాటం, ఉద్యమాలు చేయడం వల్లే నేడు మంత్రులు, సీఎం బయటికి రావాల్సి వచ్చిందని మహేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ భూముల అక్రమాలపై బీజేపీ ఎట్టిపరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గేది లేదని, ఈ విషయాన్ని వదిలిపెట్టకుండా భవిష్యత్తు కార్యాచరణను త్వరలోనే వెల్లడిస్తామని హెచ్చరించారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డి వెంట సమావేశంలో బిజెపి ఎమ్మెల్యేలు వెంకటరమణారెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

ఇంధన సామర్థ్యమే మరో విద్యుత్ కేంద్రం

ఇంధన సామర్థ్యమే మరో
మనం ఉత్పత్తి చేసే విద్యుత్ కంటే, అవసరం లేకుండా పొదుపు చేసే ప్రతి యూనిట్ విద్యుత్తే అత్యంత చౌకైనదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇంధన సామర్థ్యాన్ని కేవలం పర్యావరణ బాధ్యతగా చూడకుండా, ఆర్థిక పోటీతత్వాన్ని పెంచే కీలక వ్యూహంగా మలచుకోవాలన్నారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న తెలంగాణలో పరిశ్రమలు, తయారీ, డేటా సెంటర్లు, లైఫ్ సైన్సెస్, ఎలక్ట్రానిక్స్ రంగాలకు విద్యుత్ డిమాండ్ మరింత పెరుగుతోందని తెలిపారు. అయితే అభివృద్ధి వేగాన్ని తగ్గించడం పరిష్కారం కాదని, ప్రతి యూనిట్ విద్యుత్‌తో మరింత ఆర్థిక కార్యకలాపాలు సాధించాలని పిలుపునిచ్చారు. మెరుగైన మోటార్లు, శీతలీకరణ వ్యవస్థలు, స్మార్ట్ ఎనర్జీ మేనేజ్‌మెంట్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) సాంకేతికతను జోడించి విద్యుత్ వృథాను అరికట్టాలని సూచించారు.

పరిశ్రమలకు మూడు సూచనలు:

పరిశ్రమలు ఇంధన సామర్థ్యాన్ని ఏడాదికి ఒకసారి చేసే ఆడిట్‌గా కాకుండా, నిరంతర నిర్వహణ ప్రక్రియగా మార్చాలని డిప్యూటీ సీఎం సూచించారు. ఇందుకోసం పరిశ్రమలు పాటించాల్సిన మూడు సూత్రాలను ఆయన వెల్లడించారు.

- **కొలవాలి.. పంచుకోవాలి.. విస్తరించాలి**
- **ఒక పరిశ్రమలో విజయవంతమైన సాంకేతికతను వందలాది పరిశ్రమలకు విస్తరించాలి.**
- **ప్రభుత్వం, పరిశ్రమలు, టెక్నాలజీ, ఆర్థిక మరియు విద్యా సంస్థలు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆకాంక్షించారు.**

2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం:
తెలంగాణ చిన్న రాష్ట్రమైనప్పటికీ, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగాలన్న బృహత్తర లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో అంతర్జాతీయ స్థాయి విమానాశ్రయం, అద్భుతమైన రహదారులు, ఔటర్ రింగ్ రోడ్డు, పటిష్టమైన శాంతిభద్రతలు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామిక అనుకూల విధానాలతో ముందుకు వెళ్తోందని, పెట్టుబడిదారులను 'సంపద సృష్టికర్తలు'గా భావిస్తూ సాదరంగా ఆహ్వానిస్తున్నామని తెలిపారు.

డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్':

గత ఏడాది విజయవంతంగా గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వం, ఈ ఏడాది డిసెంబర్‌లో 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' నిర్వహణకు ప్రణాళికలు రూపొందిస్తోందని వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులు ఈ సమ్మిట్‌కు తరలివచ్చి, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఇంధన సామర్థ్యంతో ఆర్థికాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ రెండూ సాధ్యమని, తెలంగాణ తెలివిగా, సమర్థవంతంగా ఎదగాలని ఆకాంక్షించారు.

దివ్యాంగుల హక్కుల సాధనకై అసెంబ్లీకి మహా ర్యాలీ

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
దివ్యాంగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, బిజెఎల్పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, ఆదిలాబాద్ ఎమ్మెల్యే శ్రీ పాయల్ శంకర్ గారి ఆధ్వర్యంలో దివ్యాంగులతో కలిసి ఎమ్మెల్యే క్వార్టర్స్ నుండి అసెంబ్లీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే శ్రీ ధన్ పాల్ సూర్య నారాయణ గుప్తా, ముధోల్ ఎమ్మెల్యే శ్రీ రామారావు పవార్ పాటిల్ గార్లు పాల్గొని దివ్యాంగుల పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సమాజంలో అత్యంత ఆదరణకు, అండకు నోచుకోవాల్సిన దివ్యాంగుల పట్ల ప్రభుత్వం అవలంబిస్తున్న తీరు అత్యంత బాధాకరం. దివ్యాంగుల హక్కుల చట్టాన్ని అమలు చేయడంలో ఈ ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. కేవలం హామీలతో కాలయాపన చేయకుండా, దివ్యాంగులకు ఉచిత ఇంద్రమ్మ ఇళ్లు కేటాయించాలి, అలాగే పెన్షన్లు పెంచాలి. దివ్యాంగుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే వారి పక్షాన భారతీయ జనతా పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనలను ఉధృతం చేస్తుంది" అని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

మీడియా ముఖ్యాంశాలు (ప్రభుత్వం ముందు ఉంచిన ప్రధాన డిమాండ్లు):

2016 దివ్యాంగుల హక్కుల చట్టం పూర్తి అమలు:

- **రాష్ట్రంలో దివ్యాంగుల చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి. దీనికై ముఖ్యమంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (CS) అధ్యక్షతన ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయాలి.**
- **దివ్యాంగులందరికీ ఉచితంగా 'ఇంద్రమ్మ ఇళ్లు': సురక్షితమైన నివాసం మరియు ఆత్మగౌరవం కోసం ప్రతి దివ్యాంగుడికీ ఉచితంగా 'ఇంద్రమ్మ ఇల్లు' మంజూరు చేయాలి.**
- **పెన్షన్ల పెంపు: దివ్యాంగుల పెన్షన్‌ను ₹6,000కు, అలాగే తీవ్ర వైకల్యం కలిగిన వారికి ₹15,000కు తక్షణమే పెంచాలి.**
- **బ్యాక్‌లాగ్ ఉద్యోగాల భర్తీ: ప్రభుత్వ శాఖల్లో ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ ఖాళీలన్నింటినీ వెంటనే భర్తీ చేయాలి.**
- **ఉచిత ప్రయాణ సౌకర్యం: ఆర్టీసీ బస్సులతో పాటు హెచ్‌ఎంఆర్ (HMR) మెట్రో రైళ్లలో కూడా దివ్యాంగులందరికీ ఉచిత పాస్ సౌకర్యం కల్పించాలి.**
- **స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్లు: స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు ప్రత్యేక రాజకీయ రిజర్వేషన్లు కల్పించడంతో పాటు, నామినేటెడ్ పదవుల్లో తగిన అవకాశం ఇవ్వాలి.**
- **స్వతంత్ర కార్యాలయాల ఏర్పాటు: జీవో 34 ప్రకారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో దివ్యాంగుల వ్యవహారాల కోసం ప్రత్యేక స్వతంత్ర కార్యాలయాలను ఏర్పాటు చేయాలి.**
- **ప్రత్యేక ఉపాధ్యాయుల నియామకం: దివ్యాంగ విద్యార్థులకు సరైన విద్య అందించేందుకు ప్రత్యేక శిక్షణ పొందిన (Special Education) ఉపాధ్యాయులను నియమించాలి.**
- **సదరమ్ (SADAREM) సేవల మార్పు: రంగారెడ్డి జిల్లా పరిధిలోని ఆర్థోపెడిక్ సదరన్ క్యాంపులను హైదరాబాద్‌కు మార్చి, దివ్యాంగులకు సేవలను మరింత చేరువ చేయాలి.**

ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- **కార్మికుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యత**
- **ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి చర్యలు**
- **ఆర్టీసీలో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటాం**
- **నాగోల్‌లో ఆర్టీసీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి వివేక్ వెంకటస్వామి**

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 16:
ఆర్టీసీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శక్తి, గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికుల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాగోల్‌లో నిర్వహించిన ఆర్టీసీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హాజరై మాట్లాడారు.తాను మెడికల్ కాలేజీలో చదువుతున్న సమయంలో చిక్కడపల్లి బస్‌స్టాప్ నుంచి 137 నంబర్ ఆర్టీసీ బస్సులో ప్రయాణించేవాడినని మంత్రి వివేక్ వెంకటస్వామి గుర్తుచేసుకున్నారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్నప్పటి నుంచే డ్రైవర్లు, కండక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రత్యక్షంగా చూశానని తెలిపారు. అందువల్ల ఆర్టీసీ కార్మికుల సమస్యలపై తనకు మొదటి నుంచే అవగాహన ఉందన్నారు.2019లో ఆర్టీసీ కార్మికులు సమ్మె చేసిన సమయంలో ఇ. అశ్వత్థామ రెడ్డితో కలిసి తాను అనేక డిపోలను సందర్శించి కార్మికులకు అండగా నిలిచానని మంత్రి తెలిపారు. పలు డిపోలకు వెళ్లి కార్మికులను కలసి వారి సమస్యలను తెలుసుకున్నామని చెప్పారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కూడా సమ్మెలో ఉన్న కార్మికులను కలిసి వారికి మద్దతు తెలిపినట్లు గుర్తుచేశారు.ఆర్టీసీ కార్మికుల కోసం అశ్వత్థామ రెడ్డి చేసిన పోరాటాన్ని మంత్రి ఈ సందర్భంగా ప్రస్తావించారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడే నాయకత్వం అవసరమని, కార్మికుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేసే నాయకులకు అండగా నిలవాలని సూచించారు.కార్మికులకు న్యాయం జరిగితే ఉత్పాదకత పెరుగుతుందని, సంస్థలు కూడా మెరుగ్గా పనిచేస్తాయని మంత్రి అన్నారు. కార్మికుల సంక్షేమం, సంస్థల అభివృద్ధి రెండూ సమాంతరంగా సాగాల్సిన అవసరం ఉందన్నారు.తాను కార్మిక శాఖ మంత్రిగా ఉన్న సమయంలో కనీస వేతనాల పెంపుపై అనేక వర్గాల నుంచి విజ్ఞప్తులు వచ్చాయని మంత్రి తెలిపారు. పరిశ్రమలపై భారం పడుతుందని కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, కార్మికులు-పరిశ్రమల ప్రతినిధులతో చర్చించి సమతుల్యమైన విధానంతో వేతనాల పెంపునకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. కార్మికులకు న్యాయం చేయడంతో పాటు పరిశ్రమలు కూడా సజావుగా కొనసాగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీని బలోపేతం చేయడంతో పాటు కార్మికుల సంక్షేమానికి అనేక చర్యలు చేపట్టిందని మంత్రి తెలిపారు. 4,584 కొత్త ఉద్యోగాల భర్తీ జరిగిందని చెప్పారు. కారుణ్య నియామకాల ద్వారా కూడా 2వేల ఉద్యోగాల భర్తీకి చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు కావడంలో ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బంది పాత్ర ఎంతో కీలకమని మంత్రి అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలకు ఈ పథకం ప్రయోజనం అందుతోందని తెలిపారు. పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆర్టీసీ ఉద్యోగులకు సంబంధించిన పీఎఫ్ తదితర బకాయిలను తగ్గించుకుంటూ వస్తున్నామని మంత్రి తెలిపారు. ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ఇప్పటికే కార్మిక నాయకులు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారని మంత్రి తెలిపారు. చిన్నచిన్న సమస్యలపైనా అధికారులు స్పందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. కార్మికులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, వాటిని సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఆర్టీసీ యూనియన్ ఎన్నికల నిర్వహణ అంశాన్ని కూడా మంత్రి ప్రస్తావించారు. ఎన్నికలు నిర్వహిస్తామని గతంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యత ఎంతో ముఖ్యమని మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న అశ్వత్థామ రెడ్డి వంటి నాయకత్వానికి కార్మికులు అండగా నిలవాలని కోరారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, తాను కలిసి ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

హైదరాబాద్ విముక్తి పోరాట చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాలి



- మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ
- హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని కేంద్రం అధికారికంగా నిర్వహిస్తుండటం హర్షణీయం: శ్రీ బండారు దత్తాత్రేయ
- హైదరాబాద్ విమోచన దినోత్సవం సందర్భంగా సీబీసీ ఆధ్వర్యంలో ఫొటో ప్రదర్శన ప్రారంభం

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 16, 2026:

నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఎందరో మహనీయులు త్యాగాలు, బలిదానాలు చేశారని, వారి చరిత్రను పాఠ్య పుస్తకాల్లో చేర్చాల్సిన అవసరం ఉందని హర్యానా మాజీ గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనమై, ఇక్కడి ప్రజలు స్వేచ్ఛను పొందిన సెప్టెంబర్ 17వ తేదీ ప్రాధాన్యతను, చారిత్రక నేపథ్యాన్ని కేంద్ర ప్రభుత్వం గుర్తించి అధికారికంగా హైదరాబాద్ విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తుండటం హర్షణీయమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం ఈ వేడుకలను అధికారికంగా నిర్వహించాలని ఆయన కోరారు.హైదరాబాద్ విమోచన దినోత్సవ వేడుకల్లో భాగంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ (సీబీసీ) రెండు రోజుల ఫొటో ప్రదర్శనను ఏర్పాటు చేసింది. హైదరాబాద్ సంస్థానంలో ప్రజలపై జరిగిన దమనకాండ, నిజాం వ్యతిరేక పోరాటంలో సమరయోధుల పాత్ర, భారతదేశంలో హైదరాబాద్ సంస్థానం విలీనం వరకు జరిగిన ప్రధాన సంఘటనలను వివరిస్తూ ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శనను బుధవారం శ్రీ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. మల్కాజ్‌గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్, మాజీ ఎమ్మెల్సీ శ్రీ రాంచందర్‌రావుతో కలిసి ఆయన ఫొటో ప్రదర్శనను పరిశీలించారు. హైదరాబాద్ విముక్తి కోసం వీరోచితంగా పోరాడిన వారి చరిత్ర, త్యాగాలను వివరిస్తూ ప్రదర్శనను ఏర్పాటు చేసిన సీబీసీని ఆయన అభినందించారు. ఈ ప్రదర్శనను ప్రతి విద్యార్థి తప్పక చూడాలని శ్రీ బండారు దత్తాత్రేయ పేర్కొన్నారు. హైదరాబాద్ విముక్తి పోరాటాన్ని గుర్తుచేస్తూ, నిజాం అరాచక పాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా కులమతాలకు అతీతంగా పోరాడారని శ్రీ బండారు దత్తాత్రేయ అన్నారు. ప్రజల వేషభాషలు, సంస్కృతి, సంప్రదాయాలపై నిజాం సాగించిన అణచివేతకు వ్యతిరేకంగా పోరాడిన యోధుల చరిత్ర పట్ల మనమంతా గర్వపడాలని పేర్కొన్నారు.అంతకుముందు మల్కాజ్‌గిరి ఎంపీ శ్రీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ, వందేమాతరం నినాదం చేసినందుకు జైలులో పెట్టడం, త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసినందుకు కాల్చి చంపడం వంటి దారుణ ఘటనలు నిజాం పాలనలో చోటుచేసుకున్నాయని గుర్తుచేశారు. హైదరాబాద్ ప్రజలు ఇప్పుడు అనుభవిస్తున్న స్వేచ్ఛ, గౌరవం వెనుక ఎన్నో త్యాగాలు, బలిదానాలు ఉన్నాయని అన్నారు. త్యాగాలతో కూడిన ఈ పోరాట చరిత్ర తరతరాలకు అందాలని, రాంజీ గోండు, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ వంటి వీరుల త్యాగాలను నేటి తరం విద్యార్థులు, యువత గుర్తుంచుకోవాలని అన్నారు.మాజీ ఎమ్మెల్సీ శ్రీ రాంచందర్‌రావు మాట్లాడుతూ, హైదరాబాద్ విమోచన చరిత్ర, నిజాంకు వ్యతిరేకంగా జరిగిన పోరాటం, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ చొరవతో హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో విలీనం కావడం, నిజాం లొంగుబాటు వంటి చారిత్రక అంశాల గురించి నేటి తరానికి తెలియాల్సిన అవసరం ఉందని అన్నారు. మన భవిష్యత్తుకు మన చరిత్రే పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.సీబీసీ, పీఐబీ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీమతి శ్రుతి పాటిల్ ప్రారంభోపన్యాసం చేస్తూ, హైదరాబాద్ విమోచన దినోత్సవ చరిత్రను నేటి తరానికి తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన ప్రాధాన్యతను, విశేషాలను వివరించారు.ఈ కార్యక్రమంలో కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీ సమీర్ నందా, డైరెక్టర్ శ్రీ రాజీవ్ కుమార్, మాజీ ఎమ్మెల్యే శ్రీ చింతల రాంచంద్రారెడ్డి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సభ్యురాలు శ్రీమతి భానుక నర్మద, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ భూములపై బీజేపీ దండయాత్ర

- ఆ భూముల్లో కాషాయ జెండాలు ఎగరేసి పేదలకు పంచి పెడతాం
- ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకే బీఆర్ఎస్ భూముల చిట్టా విప్పారు
- అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ కు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నారా
- కేసీఆర్ ఫాంహౌజ్ లో సర్కార్ భూమి ఉందని తేల్చడానికి 33 నెలలు పట్టిందా?
- భూముల విచారణ పేరుతో బీఆర్ఎస్ తో కాంగ్రెస్ చీకటి ఒప్పందం ఖాయం
- యూపీ ఎన్నికల కోసం అవసరమైన డబ్బులను బీఆర్ఎస్ సర్దడం తథ్యం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ దోచుకున్న భూములపై బీజేపీ ఆధ్వర్యంలో దండయాత్ర చేస్తామని ప్రకటించారు. ఆ భూముల్లో కాషాయ జెండా ఎగరేసి పేదలకు పంచి పెడతామని చెప్పారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ భూదోపిడీని సీఎం ప్రస్తావించడం వెనుక పెద్ద మతలబు ఉందన్నారు. యూపీ ఎన్నికల నేపథ్యంలో ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకే అసెంబ్లీలో బీఆర్ఎస్ భూదోపిడీని ప్రస్తావించి ఆ పార్టీతో బేరసారాలకు సిద్ధమయ్యారని చెప్పారు. ఈరోజు కరీంనగర్ జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, నగర మేయర్, డిప్యూటీ మేయర్ లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మానకొండూరు, చింతకుంట, కొత్తపల్లి ప్రాంతాల్లో పర్యటఇంచి గణేశ్ నిమజ్జన ఏర్పాట్లను పరిశీలించారు. ప్రజలకు ఇబ్బందుల్లేకుండా ఉత్సాహంగా నిమజ్జనోత్సవాలు జరుపుకునేలా గణేష్ నిమజ్జన ఏర్పాట్లను చేయాలని అధికారులను కోరారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే...కరీంనగర్ లో గణేశ్ నిమజ్జన ఉత్సవాల కోసం రూ.1.5 కోట్లను కేటాయించాం. గతేడాదితో పోలిస్తే మూడింతలు ఎక్కువ నిధులు కేటాయించాం. కరీంనగర్ ను కాషాయ మయం చేస్తాం. నిమజ్జనానికి అవసరమైన క్రేన్లను అందుబాటులో ఉంచుతాం. మిరుమిట్లు గొలిపేలా లైటింగ్ ఏర్పాటు చేస్తాం. నిమజ్జనానికి ఇబ్బంది లేకుండా 3రోజుల ముందే నీళ్లను విడుదల చేయాలి. ప్రజల సెంటిమెంట్ తో ఆటాలాడితే సహించే ప్రసక్తే లేదు. గణేశ్ నిమజ్జన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ప్యాచ్ వర్క్ కూడా పూర్తయ్యింది. ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆనందోత్సవాలతో నిమజ్జన ఉత్సవాలు జరుపుకోవాలి. అసెంబ్లీలో సీఎం వ్యాఖ్యలు ఆశ్చర్యం కలిగిస్తోంది. బీఆర్ఎస్ కు సంబంధించి 8గురు ఎమ్మెల్యేల భూభాగోతం గురించి మాట్లాడటానికి గంట సమయం పట్టింది. మరి 90 మంది ఎమ్మెల్యేల భూభాగోతం గురించి మాట్లాడాలంటే ఎన్ని రోజులు అసెంబ్లీ నిర్వహించాలి. తెలంగాణలో 60 శాతం మంది ప్రజలకు భూముల్లేవు. 25 లక్షల కుటుంబాలకు ఇల్లు కట్టుకోవడాని గజం జాగా కూడా లేదు. కానీ బీఆర్ఎస్ నేతలు మాత్రం వేల ఎకరాల భూములను దోచుకున్నారు. పాదయాత్రలో నేను బీఆర్ఎస్ భూదోపిడీ గురించి మాట్లాడితే కేసీఆర్ నా తలను 6 ముక్కలు చేస్తానన్నారు. అయినా కేసీఆర్ మెడలు వంచి ఫాంహౌజ్ నుండి గుంజుకొచ్చి ప్రజల ముందుంచిన. బీఆర్ఎస్ నేతలు వేల ఎకరాల భూమిని కబ్జా చేశారని చెప్పడానికి వెయ్యి రోజులు పట్టిందా సీఎంగారు. బీఆర్ఎస్ నేతలతో డీల్ కుదరలేదా?. ఏఐసీసీకి కట్టాల్సిన ఈఎంఐ గడువు ముంచుకొస్తుండటంతో ఒత్తిడి పెరిగిందా. అసెంబ్లీ వేదికగా వివరాలు బయటపెట్టి బీఆర్ఎస్ నేతలకు ఓపెన్ ఆఫర్ ఇస్తున్నారా?. ఈ భూములపై కూడా విచారణ పేరుతో ఇంకెన్నాళ్లు లాగుతారు. జిల్లాల కలెక్టర్లకు పూర్తి అధికారాలిస్తే... 24 గంటల్లో పూర్తి నివేదిక ఇస్తారు. 30 రోజుల గడువు పేరుతో డీల్ కుదుర్చుకోవాలనుకుంటున్నారా.విద్యుత్ కొనుగోళ్లు, ఈ ఫార్ములా రేసు, కాళేశ్వరం, గొర్రెల స్కాంసహా కేసులన్నీ ఏమయ్యాయి?. ఫారెస్ట్ భూములను కబ్జా చేసిన వాళ్లపై చర్యలేవి. పేదలు ఫారెస్ట్ ల్యాండ్స్ లో సాగు చేస్తే నానా ఇబ్బందులు పెడతారు కదా. వందల ఎకరాల ఫారెస్ట్ భూమిని కబ్జా చేస్తే చర్యలేవి.తెలంగాణను అభివృద్ధి చేయాలని మోదీ తాపత్రయపడుతున్నారు. అందులో భాగంగా బుల్లెట్ ట్రైన్లను మంజూరు చేస్తే... వాటికి కేటాయించిన భూములను సైతం బీఆర్ఎస్ కబ్జా చేశారు. బీఆర్ఎస్ వేల ఎకరాల భూములను దోచుకుంటే... వాళ్లతో బేరాలాడటమే మీ పనా?. కేసీఆర్ ఫాంహౌజ్ లో ప్రభుత్వ భూమి ఉందని తెలియడానికి 33 నెలలు పట్టిందా. రూ.లక్షల కోట్ల విలువైన ఆ భూములను ఎందుకు స్వాధీనం చేసుకోవడం లేదు ఏఐసీసీకి ఈఎంఐ కట్టేందుకే బీఆర్ఎస్ భూముల చిట్టా విప్పారని ప్రజలకు అర్థమైంది. భూముల విచారణ పేరుతో బీఆర్ఎస్ తో చీకటి ఒప్పందం ఖాయం. యూపీ ఎన్నికల కోసం అవసరమైన డబ్బులను బీఆర్ఎస్ సర్ధడం తథ్యం. బీఆర్ఎస్ దోచుకున్న భూములపై బీజేపీ దండయాత్ర చేస్తాం. ఆ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంచి పెడతాం. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దొందూ దొందే.సీఎం మాట చెబితేనే అది శాసనం కావాలి. కానీ బీఆర్ఎస్ తో బేరసారాల కోసం భూదోపిడీని వాడుకోవడం సిగ్గు చేటు. తెలంగాణ ప్రజలు ఛీకొడుతున్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల చీకటి ఒప్పందాలపై జనం తిరగబడే రోజులు రాబోతున్నాయి. బీజేపీ ఆధ్వర్యంలో అతి త్వరలోనే బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూములపై దండయాత్ర చేస్తాం. ఆ భూములను పేదలకు పంచిపెడతాం.



ది మోదీ సిద్ధాంతం: అస్తవ్యస్తత యుగంలో స్థిరత్వం

శ్రీ హరీష్ సాల్వే

విక్టోరియన్ యుగం చివరి దశలను విన్‌స్టన్ చర్చిల్ ఒకప్పుడు “గొప్ప వ్యక్తులు, చిన్న సంఘటనల కాలం”గా అభివ ర్ణించారు. దీనికి విరుద్ధంగా, పండిట్ నెహ్రూ 1959–1960 కాలాన్ని “చిన్న వ్యక్తులు గొప్ప సంఘటనలు, గొప్ప నిర్ణయాలను ఎదుర్కొంటున్న కాలం”గా పేర్కొన్నారు. 21వ శతాబ్దంలో నాలుగో వంతు కాలం ఇప్పటికే గడిచిపోయింది. ఈ రెండు దశాబ్దాలకు పైబడిన కాలాన్ని అపారమైన సంఘటనలతో గుర్తించబడిన యుగంగా అభివర్ణించవచ్చు. అత్యంత సృజనాత్మకమైన ఊహాశక్తిని సైతం ఆశ్చర్య పరిచేలా విజ్ఞానం, సాంకేతికతలో దూసు కుపోతున్న పురోగతులు చోటుచేసుకుం టున్నప్పటికీ, ఇంతకుముందెన్నడూ చూడ ని స్థాయిలో పతనం, నైతిక అధఃపతనం కూడా దానితోపాటు కనిపిస్తున్నాయి. రెండో ప్రపంచ యుద్ధానంతర ప్రపంచం మానవ జీవన నాణ్యత, సంపద, సాధారణంగా రాజకీయ నైతికతలో అపూర్వమైన వృద్ధిని చూసింది. ప్రపంచ వ్యవస్థ క్రమంగా ఏకధ్రువత్వం వైపు సాగింది. అదే కొత్త వాస్తవంగా కనిపిస్తున్న సమయంలో, గత దశాబ్దంలోని సంఘటనలు మరోసారి ప్రపంచ వ్యవస్థను మార్చాయి. ఈ మార్పులు నిరంతరం సంభవిస్తున్న భూకంపాల్లా, గతంలో దృఢ మైనవిగా భావించిన పునాదులను సైతం కదిలిస్తూనే ఉన్నాయి. మహమ్మారి, ఉక్రెయిన్‌లో యుద్ధం, ఇప్పుడు అమెరికా–ఇరాన్ యుద్ధం——ఇవన్నీ అంతర్జాతీయ న్యాయపాలనపై ఆధారపడిన ప్రపంచ వ్యవస్థను దెబ్బతీశాయి. కొత్త తరహా శిక్షాత్మక సుంకాలు సరఫరా గొలుసులను విచ్ఛిన్నం చేశాయి. పశ్చిమ ఆసియాలో శక్తి సంక్షోభాన్ని సృష్టించాయి. మరోవైపు, యూరప్ కొత్త రాజకీయ–ఆర్థిక వాస్తవి కతను అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తోంది; అందులో అది తన సమస్యలను తానే ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రపంచం అంతమ వుతుంద ని హెచ్చరించిన వారి అంచనాలను ధిక్కరిస్తూ, ఈ కల్లోల కాలంలో భారత్ స్థిరత్వానికి ఒక ద్వీపంలా, వృద్ధికి ఒక ఇంజిన్‌లా నిలిచింది. దీనిని విశ్లేషిస్తే, స్పష్టమైన దిశాబోధతో కూడిన రాజకీయ కొనసాగింపు భారత్‌కు ఉండటమే దీనికి సాధ్యమైన కారణమని తెలుస్తుంది.

రాజకీయ స్థిరత్వం, స్పష్టమైన జాతీయ దిశ

ప్రధాని మోదీ దశాబ్దానికి పైబడిన నాయక త్వానికి మొదటి నిర్వచనాత్మక లక్షణం స్థిరత్వం, రాజకీయ కొనసాగింపు, స్పష్టమైన జాతీయ దిశ. పాశ్చాత్య ప్రజాస్వామ్యాల్లో ఈ లక్షణం స్పష్టంగా కని పించకపోవడం గమనార్హం. గత పన్నెండేళ్ల రాజకీయ పరిణామాలను పరిశీ లించండి. బ్రిటన్‌లో ఆరుగురు ప్రధాన మంత్రులు మారారు. ఫ్రాన్స్‌లో తొమ్మిది మంది ప్రధానమంత్రులు వచ్చారు; కేవలం రెండేళ్లలోనే అధ్యక్షుడు మాక్రాన్ తన ఆరో ప్రధానమంత్రిని వెతుకుతున్నారు. జపాన్, ఇటలీలలో చెరో ఐదుగురు ప్రధాన మంత్రులు మారారు. అమెరికా నాలుగు అధ్యక్ష పదవీకాలాలను, పరస్పరం ప్రాథమిక పాలనా వాస్తవాలపైనా ఏకీభ వించని పార్టీల మధ్య రెండు అధికార బదిలీలను చూసింది. ప్రధాని మోదీ నాయకత్వానికి మూలస్తంభం స్థిరత్వం. భారతదేశం తన పునాదులపై నిర్మాణాన్ని కొనసాగించాలనే అచంచలమైన నమ్మకంతో విధానాలను ముందుకు తీసుకెళ్లడం ఇందులో భాగం. దేశీయంగా బలమైన, స్థిరమైన భారత్ విదేశాల్లో మరింత ఆత్మవిశ్వాసంతో, స్వతంత్రంగా వ్యవహరించగల భారత్‌కు పునాది వేస్తుంది.భారతదేశం సంప్రదాయం, జ్ఞానానికి అపారమైన నిల్వ కలిగిన దేశం. స్వాతంత్ర్యం అనంతర దశాబ్దాల్లో ఈ సంపద వలసవాద అవశేషాల కింద మరు గునపడిపోయింది. సమకాలీన కాలానికి అనుగుణంగా రూపాంతరం చెందిన ప్రాచీన భారతీయ జ్ఞానం ఇప్పుడు ఒక కొత్త మంత్రంగా మరింత స్పష్టంగా కనిపిస్తోంది. నైతికత, ధర్మబద్ధత, పేదలు– అణగారిన వర్గాల పట్ల సానుభూతి సమకాలీన సంస్థల పునాదులుగా మారాయి. సాంకేతిక పురోగతిని ఉపయోగించి సంపద, శ్రేయస్సు సమాజంలోని అత్యంత పేదలకూ చేరేలా చేయడం, ఆసక్తి , సాహసంతో నిండిన ప్రతి యువ మనసుకు అవకాశాలు కల్పించడం——ఇవే దేశ నిర్మాణ నమూనాకు కేంద్రబిందువులుగా మారాయి. కొత్త భారతీ య గుర్తింపుకు కేంద్రంగా బలమైన భారతీయత ఉంది. అందులో అహంకారానికి తావులేకుండా గర్వభావం, ఈరోజు కలలు రేపటి వాస్తవాలుగా మారుతాయనే విశ్వాసం, బలమైన, స్థిరమైన, ఆత్మవిశ్వాసంతో కూడిన దేశం అనే భావన ఉన్నాయి. ఇదే మోదీ సిద్ధాంతానికి కేంద్రబిందువు. ప్రజాస్వామ్య ప్రపంచంలో ఒక కొత్త గుర్తింపును అన్వేషించడమే గత దశాబ్దపు ప్రధాన రాజకీ య లక్షణంగా మారిన సమయంలో, ప్రధాని మోదీ భారత్‌కు దాని భాగస్వాములు, ప్రత్యర్థులు ఇద్దరూ కోరుకునే ఒక అంశాన్ని అందించారు: స్థిరత్వం మరియు కొనసాగింపు. ఇతర దేశాల్లో ప్రభుత్వాలు తాము పరిష్కరించ డానికి ఎన్నికైన సంక్షోభాల కంటే వేగంగా కూలిపోయాయి. భారత్ మాత్రం తాను జయించేందుకు బయలుదేరిన భూభాగాన్ని చూసి వెనుకడుగు వేయని బలమైన యోధుడిలా ఆ సంక్షోభాలను అధిగమిస్తూ ముందుకు సాగింది.ఈ స్థిరత్వానికి పునాది 2014 నుంచి ప్రధానమంత్రి నిరంతరం వ్యక్తం చేస్తున్న ఒక సరళమైన సిద్ధాంతం: భారతదేశ నిర్ణయాలు బాహ్య ఒత్తిళ్ల ఆధారంగా కాకుండా జాతీయ ప్రయోజనాల ఆధా రంగా నిర్ణయించబడతాయి. అంతిమంగా, భారత ప్ర యోజనాలను భారతదేశాన్ని తెలిసిన, వైవిధ్యాలను, సంక్లిష్టతలను అర్థం చేసుకున్న భారతీయులే నిర్ణయిస్తారు.

స్వతంత్ర విదేశాంగ విధానం

దీనికి ఒక ప్రతిఫలంగా, విదేశాంగ విధానం ఏదైనా కూటమిలో సభ్యత్వం కంటే స్వేచ్ఛగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యంపై ఆధారపడి ఉంది.ప్రధాని మోదీ హయాంలో భారత్ అమెరికాతో తన భాగస్వామ్యాన్ని మరింత లోతుగా చేసుకుంది. అదే సమయంలో రష్యాతో తన చారిత్రక సంబంధాలను వదులుకోలేదు. క్వాడ్‌లో భాగస్వామిగా కొనసాగుతూనే BRICSలోనూ ప్రభావవంతమైన పాత్రను కొనసాగిస్తోంది.ఇజ్రాయెల్‌తో సన్నిహిత వ్యూహాత్మక సంబంధాలను ఏర్పరుచుకున్న ప్పటికీ, సౌదీ అరేబియా, యూఏఈ, విస్తృత అరబ్ ప్రపంచంతో సంబంధాలను కూడా బలోపేతం చేసింది. అదే సమయంలో టెహ్రాన్‌తో సంబంధాల మార్గాలను తెరిచి ఉంచింది.ఈ పరస్పర విరుద్ధంగా కనిపించే అంశాల మధ్య భారత్ సమతుల్యంగా ముందుకు సాగగల గడానికి కారణం-భారత విదేశాంగ విధానం తాత్కాలిక అదృష్టం లేదా ప్రతికూల పరిస్థితుల గాలులకు అనుగుణంగా దారి మళ్లదని, దాని మూలాలు లోతుగా పాతుకుపోయి ఉన్నాయని మిత్రదేశాలు, ప్రత్యర్థులు ఇద్దరూ గుర్తించడం. ఇది రాజకీయ స్థిరత్వం అందించే, తగినంతగా గుర్తించ బడని ప్రయోజనం. ప్రపంచ దేశాలకు న్యూఢిల్లీలో ఎవరితో చర్చించాలో తెలుసు. భారతదేశం నిర్దేశించిన రెడ్‌లైన్లు స్పష్టంగా ఉన్నాయి. అవి రాజకీయ సౌలభ్యానికి బందీలుగా మారలేదు; ఎన్నికల చక్రాలకు అనుగుణంగా మారలేదు. ప్రధాని మోదీ ఒక హామీ ఇస్తే, ఆ హామీ వార్తా చక్రం ముగిసిన తర్వాత కూడా కొనసాగుతుందని వారికి తెలుసు.ప్రధాని మోదీ భారతదేశ స్థిరత్వాన్ని గ్లోబల్ సౌత్‌కు ఒక వేదికగా కూడా ఉపయోగించారు. సంపన్న దేశాలు టీకాలను నిల్వ చేసుకుంటున్న సమయం లో వాక్సిన్ మైత్రి ద్వారా వందకు పైగా దేశాలకు టీకాలను అందించారు. వాయిస్ ఆఫ్ గ్లోబల్ సౌత్ సమ్మిట్ నిర్వహించి, ఇం తకుముందు పట్టించుకోని అంతర్జా తీయ వేదికలపై ఆ దేశాల ఆందోళనలను ముం దుకు తీసుకెళ్లారు. భారతదేశం G20 అధ్య క్షత వహించిన సమయంలో ఆఫ్రికన్ యూ నియ న్‌కు G20లో శాశ్వత స్థానా న్ని క ల్పించడంలోనూ కీలక పాత్ర పోషించారు.

మహమ్మారి ప్రభావాన్ని ఎదుర్కొంటూ

ఈ దృష్టికోణం ద్వారా వచ్చిన ప్రయోజ నాలకు ఒక విశేష ఉదాహరణ మహమ్మారి సమయంలో భారత ఆర్థిక వ్యవస్థను నడిపించిన విధానం.అభివృద్ధి చెందిన ప్రపంచంలోని అనేక దేశాలు ఆర్థిక వ్యవస్థల్లోకి పెద్ద మొత్తంలో నగదును ప్రవ హింపజేయడం ద్వారా స్పందించిన సమయంలో, ప్రధాని మోదీ సంక్షేమం, సామాజిక భద్రత ద్వారా పేదలను రక్షించడంపై దృష్టి పెట్టడంతో పాటు దీర్ఘకాలిక నిర్మాణాత్మక సంస్కరణలను కొనసాగించారు. మహమ్మారి సమయంలోనే PLI కార్యక్రమం ప్రారంభమైంది. ప్రపంచ సరఫరా గొలుసు ల్లో ఏర్పడిన బలహీనతను దేశీయ తయారీని విస్తరించడానికి ఒక అవకాశంగా మార్చింది.వ్యాపార రంగం కూడా తన కార్యకలాపాలను కొనసా గించింది. ముఖ్యం గా MSMEల కోసం, ఆర్థిక కార్యకలాపాలు అకస్మాత్తుగా దెబ్బతిన్న సమయంలో ద్రవ్య లభ్యతను అందించేందుకు మోదీ ప్రభుత్వం ₹3 లక్షల కోట్ల ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీమ్‌ను ప్రవేశపెట్టింది. భారత్ అసాధారణ స్థాయిలో టీకా కార్యక్రమాన్ని కూడా చేపట్టింది. టీకాలను అందించగల భారత సామర్థ్యాన్ని విమర్శించినవారూ ఉన్నారు; దేశీయ ప్రతిపక్ష పార్టీలు కూడా టీకాలు, వాటి పంపిణీపై నిరాశావాదాన్ని ప్రచారం చేశాయని వ్యాసం పేర్కొంటుంది. భారత్‌లో తయారైన టీకాను ప్రధాని మోదీ బహిరంగంగా మొదట తీసుకోవడం ద్వారా భారత ఔషధ పరిశ్రమ సామర్థ్యంపై విశ్వాసాన్ని వ్యక్తం చేసినట్లు, దేశంలో నమ్మకాన్ని పెంచే బలమైన సందేశాన్ని పంపినట్లు రచయిత పేర్కొన్నారు. దీని ఆధారంగా భారత్ కేవలం 18 నెలల్లో 200 కోట్ల డోసుల మైలురాయిని దాటింది. సంక్షోభ నిర్వహణగా ప్రారంభమైనది తరువాత పునరుద్ధరణ, సంస్కరణలకు ఒక వేదికగా మారింది. G20 దేశాల్లో భారత్ ఆర్థిక పునరుద్ధరణ అత్యంత బలమైన వాటిలో ఒకటిగా నిలిచింది. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో స్థిరత్వం అంటే శతాబ్దంలో ఒకసారి సంభవించే భారీ దెబ్బను కేవలం తట్టుకోవడం మాత్రమే కాదు; పునరుద్ధరణ, సంస్కరణలు, ముందుకు సాగేందుకు అవస రమైన సామర్థ్యాన్ని కాపాడుకోవడం అని రచయిత పేర్కొంటారు.

భారత స్థితిస్థాపకతపై ప్రపంచ విశ్వాసానికి ఓటు

స్థిరత్వం చివరకు విశ్వసనీయతను కల్పిస్తుంది. ఇతరులు దానిపై పెట్టుబడి పెట్టడానికి సిద్ధపడటమే దీనికి నిదర్శనం. 2026 సెప్టెంబరులో భారత విదేశీ మారక నిల్వలు రికార్డు స్థాయిలో 780 బిలియన్ డాలర్లను దాటడం కేవలం ఆర్థిక మైలురాయి మాత్రమే కాదని, భారత ఆర్థిక వ్యవస్థకు పెరుగుతున్న బలం, స్థితిస్థా పకతపై ప్రపంచ సమాజం వ్యక్తం చేస్తున్న స్పష్టమైన విశ్వాసానికి సంకేతమని రచ యిత అభివర్ణించారు. ఈ విశ్వాసం స్వతం త్ర అంచనాల్లోనూ కనిపిస్తోందని వ్యాసం పేర్కొంటుంది. 2026 సెప్టెంబరులో జపాన్ క్రెడిట్ రేటింగ్ ఏజెన్సీ భారత సార్వభౌమ రేటింగ్‌ను ‘A’ కేటగిరీకి పెంచింది-30 సంవత్సరాల తరువాత ఇదే మొదటిసారి. ప్రధాని మోదీ ప్రపంచ నాయకులతో సంబంధాల్లో ఆర్థిక దౌ త్యాన్ని ఒక కేంద్ర అంశంగా మార్చారు. భారత రాజకీయ సంబంధాలను ఉపయో గించి లోతైన వాణిజ్య భాగస్వామ్యాలకు మార్గాలను తెరిచారు.38 దేశాలను కలు పుతు న్న 9 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు (FTAs) భారత ఆర్థిక వ్యవస్థతో మరింత సన్నిహితంగా అనుసంధానమవ్వడానికి పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తున్నాయి. ఇవన్నీ కలిపి చూస్తే ఇవి కేవలం ఆర్థిక గణాం కాలు మాత్రమే కావు. కంపెనీలు, మార్కెట్లు, రేటింగ్ సంస్థలు, ప్రభుత్వాలు- అన్నీ భారతదేశ దిశపై దీర్ఘకా లిక విశ్వా సాన్ని పెంచుతున్నాయని రచయిత పేర్కొం టారు.



స్థిరత్వం యొక్క ఆర్థిక శాస్త్రం

ప్రధాని మోదీ దీర్ఘకాలిక రాజకీయ, విధాన స్థిరత్వం భారత్‌కు అరుదైన సామర్థ్యాన్ని అందించింది. ఫలితాలు రావడానికి సంవత్సరాలు, కొన్ని సందర్భాల్లో దశాబ్దాలు పట్టే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ప్రారంభించి, వాటిని కొనసాగించే సామర్థ్యం దీనివల్ల ఏర్పడింది.నాయకత్వ మార్పులు లేదా స్వల్పకాలిక రాజకీయ ఒత్తిళ్లతో పరిమితమయ్యే ప్రభుత్వాలు ఇటువంటి దీర్ఘకాలిక పెట్టుబడులను కొన సాగించడం తరచుగా కష్టంగా భావిస్తాయి. ఆ స్థిరత్వం భారత్‌ను భవిష్యత్తు పరిశ్రమల వైపు నిర్ణయాత్మకంగా తీసుకెళ్లేందుకు ప్రధాని మోదీకి అవకాశం కల్పించిందని రచయిత పేర్కొంటారు. ప్రభుత్వ పాలనలో ని స్థిరత్వమే దశాబ్దకాలం కొనసాగే మిషన్లను అమలు చేయడానికి వీలు కల్పిస్తోందని వ్యాసం చెబుతుంది.సెమికాన్ ఇండియా కింద 12 ప్రాజెక్టులకు ఆమోదం లభించగా, వాటిలో 3 ఉత్పత్తి దశలో ఉన్నాయి.గ్రీన్ హైడ్రోజన్ మిషన్‌కు ₹19,000 కోట్ల కేటాయింపుతో 2030 నాటికి సంవత్సరానికి 5 మిలియన్ టన్నుల ఉత్పత్తి లక్ష్యంగా పెట్టుకున్నట్లు వ్యాసం పేర్కొంటుంది. అలాగే భారత్ ఇప్పటికే ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన హైడ్రోజన్ రైలును నడుపుతోందని పేర్కొంటుంది. న్యూక్లియర్ ఎనర్జీ మిషన్ 2047 నాటికి 100 GW లక్ష్యంగా పెట్టుకుంది. చిన్న మాడ్యులర్ రియాక్టర్ల కోసం ₹20,000 కోట్లు కేటా యించడంతో పాటు, ప్రైవేటు సంస్థలకు ఈ రంగాన్ని తెరవడానికి SHANTI Act మార్గం సుగమం చేస్తోందని వ్యాసం పేర్కొంటుంది. వార్తా రంగంలో “చెడు వార్తే మంచి వార్త” అనే సామెత తరచుగా వర్తిస్తుంది——కనీసం వార్తలను పంపిణీ చేసే వారికి సంబంధించిన ఆర్థిక కోణంలోనైనా.ఇవి సవాళ్లతో కూడిన కాలాలు. అస్థిర రాజకీయ పొత్తులు, యుద్ధాలు, అంతర్జాతీయ వ్యవస్థ విచ్ఛిన్నం, అనూహ్యమైన ఆర్థిక చర్యల కారణంగా ప్రపంచంలోని ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా అనేక ప్రతికూల పరిస్థి తులను ఎదుర్కోవాల్సి వస్తోంది.ఇలాంటి సమయంలో మన బలాలు, ప్రయోజ నాలను అంచనా వేసుకోవడం కొంత ఊర టనూ, సమతుల్యమైన ఆశావాదాన్నీ కలి గించవచ్చు.నేడు భారతదేశానికి ఉన్న గొ ప్ప బలాలు దాని రాజకీయ స్థిరత్వం, మో దీ సిద్ధాంతం ద్వారా ఏర్పడిన వృద్ధి అభి వృద్ధి పథం అని రచయిత పేర్కొంటారు. అయితే 1.4 బిలి యన్ మంది భారతీయు లకు రాజ్యాంగం నిర్దేశించిన సామా జిక, ఆర్థిక, రాజకీయ న్యాయ లక్ష్యాలను సా ధించేందుకు మనం ప్రయాణించాల్సిన మా ర్గాన్ని నిర్వచించే మోదీ సిద్ధాంతం మనకు ఉంది” అంటూ వ్యాసం ముగుస్తుంది.

(రచయిత భారత సుప్రీంకోర్టు సీనియర్ అడ్వొకేట్, భారత మాజీ సొలిసిటర్ జనరల్)

మంచాలలో ప్రజాసంఘాల నాయకుల ఆధ్వర్యంలో అమర ప్రసాద్ పై చర్యలు తీసుకోవాలి

- పోలీస్ స్టేషన్ లో తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేత
- హమారా ప్రసాద్ రాసిన బుక్కులు విడుదల చేయకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి
- ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్

మంచాల వెలుతురు సెప్టెంబర్ 16:
మంచాల మండలం కేంద్రంలో ఇబ్రహీంపట్నం నియోజ కవర్గం ప్రజాసంఘాల నాయకుడు కంబా ల పల్లి భాస్కర్ ఆధ్వర్యంలో హమర ప్రసాద్ వ్రాసిన బుక్కులు విడుదల చేయకుండాప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల నాయకులతో కలిసి మంచాల పోలీస్ స్టే షన్ లో తహసిల్దార్ కార్యాలయంలో అధికారులకు వినతి పత్రాలు అందజేశారు ఈసందర్భంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ జాపాలసర్పంచ్ మంచాల రవి సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ గ్రామ మంచాల బండలేమూర్ సర్పంచ్ పాతు లోత్ శ్రీనివాస్ నాయక్ కలిసి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశం రా జ్యాంగ నిర్మాత కొంతమంది మనువాదులు బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం రాయలేదని కల్పిత నాయకుడని హమార ప్రసాద్ ని మతవాదులకు అనుగుణంగా అంబేద్కర్ పై కల్పిత నాయకుడని వ్రాసిన బుక్కులు నిషేధించి హమారా ప్రసాద్ పైన చట్టపరమైన చర్యతీసుకోవాలి మన రాష్ట్రము ఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు స్పందించి హమారా ప్రసాద్ ను బుక్ విడుదల కా కుండా చూడాలని డిమాండ్ చేస్తున్నాం ఈదేశం కోసం అంబేద్కర్ రక్త మాంసాలను పణంగా పె ట్టి దేశ రాజ్యాంగాన్ని నిర్మించి ప్రతి ఒక్కరికి సమాజంలో చదువు ఉండాలని హక్కులు ఉండాల ని రాజ్యాంగం నిర్మించి ఈ దేశానికి మేలుకొల్పిన ఒక గొప్ప నాయకుడు బాబాసాహెబ్ అంబేద్క ర్ మూతికి ముంత ముడ్డికి కంప దళితులను ఊర్లలో రానీయకుండా ఆరోజులలో చదువుకు దూరం చేసి చదువుకునే వాళ్లను చెవులలో సీసం బోసి నాలుకలు కోసి దూరం చేసినదళితులు ఈరోజు చదువుకొని తలెత్తుకొని నిలబడుతున్నారంటే ఉన్నారంటే దానికి కారణం భారత రా జ్యాంగం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని కొంతమంది మనువాదులు రా జ్యాంగాన్ని ప్రమాదంలో నెట్టేయాలని చూస్తున్నారు అభ్యుదయ వాదులారా మేధావులారా విప్ల వకారులారా ఈరాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సినటువంటి బాధ్యత మన అందరి పైన ఉందిఅ మర ప్రసాద్ లాంటోడు రాజ్యాంగం బాబాసాహెబ్ అంబేద్కర్ రాయలేదని కల్పిత నాయకుడ ని చెప్తుంటే మనమందరం కూడా ఖండించవలసిన అవసరము ఎంతైనా ఉంది కనుక స్త్రీలకు పురుషులకు ఊటకుండాలని సమాజం లో ఎస్సీఎస్టీ బీసీ మైనార్టీ ఓసి అన్నివర్గాలను అన్ని ఫ లాలు అందరికీ ఉండాలని భారత రాజ్యాంగం చెపుతుంది ఈరోజు వేరే దేశాలలో సంక్షోభతో కొ ట్టుమిట్టాలాడుతుంది మన భారతదేశం సంక్షోభంలో లేదంటే దానికి ప్రధాన కారణం రాజ్యాంగం ఈ మనవాదుల నుండి మన రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ఈదేశ ప్రజల పైనఉం ది జై భారత రాజ్యాంగం జైఅంబేద్కర్ ఈ కార్యక్రమంలో నాయ కులు పల్లాటి యాదయ్యఊదరి నరసింహ కాల జంగయ్య ఏర్పుల శీను గ్యార జంగయ్య ఆకారం కృష్ణ బక్కతట్ల ఐలయ్య.యా ట నరసింహ యాట కుమార్ పాల్గొన్నారు.

కమిటీ హాల్ నిర్మాణానికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీకి వినతి..

కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 వెలుతురు:
శేరిలింగంపల్లి నియోజకవర్గం కూకట్‌పల్లి జోన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ సర్కిల్, వెంకటేశ్వర నగర్ డివిజన్ పాపిరెడ్డి నగర్‌లోని శ్రీశ్రీశ్రీ వీరాంజనేయ శివాలయం ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణానికి సహక రించాలని కోరుతూ బస్తీ కమిటీ, ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పాపిరెడ్డి నగర్‌లో ప్రజలకు, బస్తీ వాసులకు వివిధ సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకునేందుకు కమిటీ హాల్ ఎంతో అవసరమని వారు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఆలయ ఆవరణలో కమిటీ హాల్ నిర్మాణానికి అవస రమైన సహకారం అందించాలని కోరారు. వినతిని స్వీకరించిన ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సమస్యను పరిశీలించి, కమిటీ హాల్ నిర్మాణానికి తనవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి భగవంత రెడ్డి, కోశాధికారి నర్సింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, కె.వి. రాజు, అధ్యక్షుడు ఆడెపు ప్రభాకర్‌తో పాటు అనంతరాములు, జీవి కన్నారావు, తిరుపతి రెడ్డి, పి. శంకర్ రెడ్డి, డి. రామ్ రెడ్డి, వనం ఆంజనేయులు, ఏ. చంద్రశేఖర్ రెడ్డి, చంద్రయ్య, ముత్యం వెంకట్ రెడ్డి, కనకా రెడ్డి, పందు గౌడ్, శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి, శ్రీకాంత్, భాస్కర్ గుప్తా, శ్రీలత, లక్ష్మీ సులోచన తదితరులు పాల్గొన్నారు.

పుచ్చకాయపై మోదీ చిత్రం

- వినూత్నంగా జన్మదిన శుభాకాంక్షలు

వెలుతురు నారాయణఖేడ్ సెప్టెంబర్ 16 :
సంగారెడ్డి జిల్లా :– నారాయణఖేడ్ పట్టణంలో భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరిం చుకుని నారాయణఖేడ్‌కు చెందిన లీఫ్ ఆర్టిస్ట్ గుండు శివకుమార్ వినూత్నంగా శుభాకాంక్షలు తెలిపారు. మోదీ చిత్రాన్ని పుచ్చకాయపై సూక్ష్మంగా చెక్కి ప్రత్యేక కళాకృతిని రూపొందించారు. తన కళ ద్వారా ప్రధాని నరేంద్ర మోదీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజే యాలనే ఆలోచనతో ఈ ప్రత్యేక చిత్రాన్ని రూపొందించినట్లు శివకుమార్ తెలిపారు. పుచ్చకాయపై మోదీ చిత్రాన్ని చెక్కడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

వినాయకుని ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలి: జిల్లా గణేష్ నేత

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 16 వెలుతురు:
శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో కొలువుదీరిన వినాయక మండ పాలను కాంగ్రెస్ నాయకులు సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడు జిల్లా గణేష్ నేత ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గణేష్ నేత మాట్లాడుతూ.. ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయక మండపాలను అంగరంగ వైభవంగా ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. వినాయక చవితి ఉత్సవాలు ప్రజల్లో భక్తిభావాన్ని పెంపొందిం చడంతో పాటు కాలనీల్లో ఐక్యతను చాటుతున్నాయని అన్నారు. విఘ్నాలను తొలగించే ఆదిదేవుడు శ్రీ వినాయకు ని దివ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ కోరుకున్న కోరికలు నెరవేరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వినాయక మండప నిర్వాహకులు, కాలనీ వాసులు, యువకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి గ్రామంలో వీరతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు

- దున్నే వాడికి భూమి వెట్టిచాకిరి విముక్తి కై సాయుధ రైతాంగ పోరాటం
- సిపిఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ

యాచారం వెలుతురు సెప్టెంబర్ 16:
యాచారం మండలం మేడిపల్లి గ్రామంలో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటవారోత్సవా లు ఘనంగానిర్వహించారుఅనంతరం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులకు స్థూపాలకి పూలమా లవేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపి ఎం పార్టీ యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ హాజరై మాట్లాడుతూ భూమికో సం భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా గ్రామాల్లోదోపి డీకి వ్యతిరేకంగా జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిందని అని అన్నారుతెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో మేడిపల్లి గ్రామంలో కూడా ఉన్నదొరల భూస్వాముల దోపిడీ దౌర్జన్యానికి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా గ్రా మంలో ఉన్న భూములు దున్నేవానికే భూములు దక్కాలని కామ్రేడ్ కృష్ణమూర్తి నాయకత్వాన జరిగిన పోరాటంలో కామ్రేడ్ వద్దేమోని సత్తయ్య బూరె మల్లయ్య ఆలంపల్లి ఎల్లయ్య గడ్డంమ ల్లయ్య గడ్డం చెన్నయ్య ఎర్రజెండా రాములు బోడ మల్లయ్య పివిష్ణుమూ ర్తికర్నాటి రంగారెడ్డి కీ లక పాత్ర పోషించారు.తెలంగాణ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టు పార్టీకి సంబంధించిన4500 మంది తమ ప్రాణాలు అర్పించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని అన్నా రు3000 గ్రామాల్లో గ్రామ స్వరాజ్యాలు ఏర్పడిందని అన్నారు అదేవిధంగా 10 లక్షల ఎకరాలు పంపిణీ చేసిన ఘనత కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. ఏ సంబంధం లేని బిజెపి పార్టీచరిత్రను వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. వక్రీకరించే విధంగా ప్రయత్నం చేస్తే ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు గ్రామంలో యువత వీరతెలంగాణ రైతాంగ సాయుధపోరా ట ఉద్యమ స్పూర్తితో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య ఎస్ చందు నాయక్ మండల కమిటీ సభ్యులు ముచ్చర్ల లాజర్ ప్రజానాట్యమండలి మండల కార్యదర్శి వి భూషణ్ శాఖ కార్యదర్శులుఆలంప ల్లి యాదయ్య గడ్డం కుమార్ ఆలంపల్లి పెంటయ్య9వ వార్డు సభ్యులు అల్లంపల్లి మహేష్ సిపి ఎం నాయకులు మల్లయ్య.వేణు దేవయ్య యాదయ్య నరసింహ ఎండి బాషీద్ గఫూర్ శ్రీకాంత్ రాజు మహేష్ పాల్గొన్నారు.

విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- సెప్టెంబర్ 17 చారిత్రక ఘట్టాన్ని ప్రభుత్వం గుర్తించాలి...
- RDOకు బీజేపీ నాయకుల వినతి...

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
తెలంగాణ విమోచన దినోత్సవమైన సెప్టెంబర్ 17ను రాష్ట్ర ప్రభుత్వం అధికా రికంగా నిర్వహించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ జహీరాబాద్ అసెంబ్లీ నియోజ కవర్గం ఆధ్వర్యంలో బుధవారం జహీరాబాద్ RDOకు వినతిపత్రం అందజే శారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నౌబాద్ జగన్నాథ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడు తూ.. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రాంతం నిజాం పాలన నుంచి విముక్తి పొందిందని తెలిపారు. ఈ చారిత్రక ఘట్టాన్ని ప్రజలకు తెలియజేసేలా సెప్టెంబర్ 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా నిర్వహించాలని కోరారు.కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో సెప్టెంబర్ 17ను అధికారికంగా నిర్వహి స్తున్నారని పేర్కొన్న ఆయన, తెలంగా ణలోనూ ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చారిత్రక ఘట్టాలను భవిష్యత్ తరాలకు తెలియజేయడం అవసరమని అన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పూల సంతోష్, రమేష్ రెడ్డి, మండల అధ్యక్షులు దుర్గయ్య, వైద్యనాథ్, మల్లేష్, విశ్వనాథ్, రాష్ట్ర నాయకులు అరుణా కౌలాస్, సుదీర్ బండారి, 36వ వార్డు కౌన్సిలర్ అప్పం శ్రావణ్, అరుణ్, సోమా అనిల్, జిల్లా నాయకులు జగన్నాథ్ హిందూస్, జగన్, రాజ్‌కుమార్, పందు, సురేష్ పూరి, కడిగే వేణు, శ్రీకాంత్, బస్వరాజ్ పాల్గొన్నారు.

మంచాల రైతు వేదికలో మామిడిలో సమగ్ర సస్యరక్షణపై రైతులకు శిక్షణ

- మామిడి రైతులు సరేనా యజమాన్య పద్ధతులను పాటించాలి: కెవికె శాస్త్రవేత్త శ్రీ కృష్ణ

మంచాల వెలుతురు సెప్టెంబర్ 16:
మంచాల మండలం కేంద్రంలోని రైతు వేదికలో ఉద్యానశాఖ ఆధ్వర్యంలో బుధవారం రోజున మంచాల మామిడిలో సమగ్ర సస్యరక్షణ అంశంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు ఈకార్యక్ర మానికి ముఖ్యఅతి థులుగా కెవికె శాస్త్రవేత్త శ్రీకృష్ణ ఏడిహెచ్ అరుణ హెచ్ఓ నవీనా హెచ్ఈఓ. నగేష్ సీతారామతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు ఈసందర్భంగా కెవికె శాస్త్రవేత్త శ్రీ కృ ష్ణ మాట్లాడుతూ మామిడి రైతులు సరైన యాజమాన్య పద్ధతులను పాటించినట్లయితే నా ణ్య మైన పంటతో పాటు అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు మామిడిలో పూత కాత దశలో 13–0–45ను 10 గ్రాములుబోరాన్‌ను1గ్రాము కాన్పిడ లేదా ఇమిడాక్లోప్రిడ్ ను 0.5 మిలీ చొప్పున ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసు కోవాలని సూచించారు అదేవిధం గా నిమ్మ కాయ సైజుదశలో యూరియా వినియోగిం చాలని బత్తా యి కాయసైజు దశలో లింగాక ర్షక బుట్టలు ఏర్పాటు చేయాలని సూచించారు అలాగే ఏజిటిసి కంపెనీకి చెందిన ఆకర్షకాన్ని వి నియోగించవచ్చని తెలిపారుమామిడి తోట ల్లో జూన్ జూలై నెలల్లో అవసరమైన కొమ్మల కత్తి రింపులు చేపట్టి తోటలో గాలి మరియు వెలుతురు ప్రసరణ మెరుగుపడేలా చూడాలని సూచిం చారు ఏడిహెచ్ అరుణ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతుల్లో వ్యవసాయం చేయడంద్వారా సుస్థి ర వ్యవసాయానికి అవకాశం ఉంటుందని తెలిపారు సేంద్రీయ పద్ధతుల్లో ఉత్పత్తి కొంత తక్కు వ గా ఉన్నప్పటికీ నాణ్యత పెరగడంవల్ల ఉత్పత్తులకు మెరుగైన ధర లభించే అవకాశం ఉం టుందని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో రైతులకు మామిడి పంటలో సమగ్ర సస్యరక్షణ పోషక యాజమాన్యం పురుగు ల నివారణ లింగాకర్షక బుట్టల వినియోగం కొమ్మల కత్తిరింపు తదితర అంశాలపై శాస్త్రీయ అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నా రు.

మాస్టర్ ప్లాన్ ప్రకారం రోడ్ల విస్తరణకు చర్యలు

- జహీరాబాద్‌లో రోడ్ల విస్తరణ పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
సంగారెడీ జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఆమోదిత మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా చేపట్టనున్న రోడ్ల విస్తరణ పనులపై అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించారు. బుధవారం మున్సిపల్ కమిషనర్‌తో పాటు టౌన్ ప్లానింగ్ అధికారి సంబంధిత ప్రాంతాలను సందర్శించి రోడ్ల విస్తరణకు సంబంధించిన అంశాలను పరిశీలించారు.మాస్టర్ ప్లాన్‌లో నిర్దేశించిన మేరకు రోడ్ల వెడల్పు, అందుబాటులో ఉన్న స్థలం, విస్తరణకు సంబంధించిన ఇతర అంశాలను అధికారులు పరిశీలించారు. రోడ్ల విస్తరణతో భవిష్యత్‌లో పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గడంతో పాటు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని అధికారులు తెలిపారు. ఆమోదిత మున్సిపల్ ప్రణాళిక ప్రకారం రోడ్ల అభివృద్ధి, విస్తరణ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు చర్యలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ సీతారామరాజు

- ప్రజలకు మెరుగైన వైద్య సేవలే లక్ష్యం
- ఆరోగ్య కేంద్రాలపై నిరంతర పర్యవేక్షణ

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓగా డాక్టర్ జె. సీతారామరాజు నియ మితులయ్యారు. ఈ మేరకు జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నియామకం అనంతరం జిల్లా డీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ లలితాదేవి వద్ద ఆయన రిపోర్ట్ చేశారు.డాక్టర్ సీతారామరాజు గతంలో మొగుడంపల్లి మండల కేంద్రంతో పాటు నారాయణఖేడ్‌లో వైద్యాధికారిగా విధులు నిర్వహిం చారు. అనంతరం పదోన్నతిపై మంచిర్యాల జిల్లాకు బదిలీ అయ్యారు. ప్రస్తుతం అక్కడి నుంచి బదిలీపై జహీరాబాద్ డివిజన్ డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓగా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా డాక్టర్ సీతారామరాజు మాట్లాడుతూ.. తన పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాల్లో వైద్య సిబ్బంది హాజరుపై ప్రత్యేక దృష్టి సారిస్తానన్నారు. ప్రజలకు అవసరమైన మందుల కొరత లేకుండా తగిన చర్యలు తీసు కుంటామని తెలిపారు. వైద్య సేవల నిర్వహణ, సిబ్బంది పనితీరును క్రమం తప్పకుండా పర్యవేక్షి స్తామని పేర్కొన్నారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని, ప్రజలకు అందుబాటులో ఉంటూ ఆరోగ్య సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తానని డాక్టర్ సీతారామరాజు తెలిపారు. జహీరాబాద్ డివిజన్‌లోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో వైద్య సేవలు మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. డాక్టర్ సీతారామరాజు డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓగా నియమితులైన సందర్భంగా వైద్యారోగ్య శాఖ అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది.. జాతి నిర్మాణంలో కీలక పాత్ర: విద్యాధికారులు

- మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సత్కారం..

కూకట్ పల్లి, సెప్టెంబర్ 16 వెలుతురు:
కూకట్ పల్లి మండలంలో మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుల పురస్కారాల కార్యక్రమాన్ని బుధవారం మండలంలోని పీఎన్ఎం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. విద్యారంగంలో విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఈ సందర్భంగా పురస్కారాలతో సత్కరించి అభినం దించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి సీహెచ్. రవీందర్ రాజు, జిల్లా అకాడమిక్ మానిట రింగ్ అధికారి డి. వేణు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు పురస్కారాలు అందు కున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు శుభాకాంక్ష లు, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమై నదని పేర్కొన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు వారిలో మంచి విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతలను పెంపొందిం చడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. ఉపాధ్యాయులు తమ వృత్తిని అత్యంత బాధ్యతతో నిర్వహిస్తూ భావితరాల భవిష్యత్తును తీర్చి దిద్దడంతో పాటు జాతి నిర్మాణంలో భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని గేజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల ప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓజోన్ పొర పరిరక్షణే.. భవిష్యత్ తరాలకు రక్షణ: తహసీల్దార్ నేలపట్ల నరేష్

మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 16:

ఓజోన్ పొరను పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని మునుగోడు తాసిల్దార్ నేలపట్ల నరేష్, జీడిమెట్ల రవీందర్ పర్యావరణ ఉద్యమ నాయకులు ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు పేర్కొన్నారు. అంతర్జాతీయ ఓజోన్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 16న మునుగోడులోని సత్య ఫంక్షన్ హాల్‌లో ఓజోన్ పరిరక్షణపై అవగాహన సదస్సు ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా తాసిల్దార్ నేలపట్ల నరేష్ మాట్లాడుతూ సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన అతినీలలోహిత కిరణాల నుంచి భూమిపై జీవరాశులను ఓజోన్ పొర రక్షిస్తుందని తెలిపారు. ఓజోన్ పొరను దెబ్బతీసే కాలుష్య కారకాలను నియంత్రించడంతో పాటు పర్యావరణహిత జీవన విధానాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని సూచించారు.వాతావరణ మార్పులు, కాలుష్యం వంటి పర్యావరణ సమస్యలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మొక్కలు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, కాలుష్యాన్ని నియంత్రించడం వంటి చర్యలకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు.ఓజోన్ పొరను కాపాడుకుందాం భూమిని రక్షించుకుందాం భవిష్యత్ తరాలకు సురక్షితమైన పర్యావరణాన్ని అందిద్దాం అని సదస్సులో సందేశం ఇచ్చారు.సదస్సులో మండల విద్యాశాఖ అధికారి టి మల్లేశం, ఫారెస్ట్ రేంజ్ అధికారి కె సుచరిత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్

బాల ప్రసాద్, ఇండియన్ ఎన్విరాన్ మెంట్ సోషల్ ఫోరం ప్రధాన కార్యదర్శి డాక్టర్ తోట నరసింహాచారి, మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు కోణం రమేష్ ,మండల అధ్యక్షులు బొల్లం శ్రీశైలం, విద్యుత్ ఉద్యోగ సంఘం నాయకులు జె రమేష్,బీ సీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జి వెంకటాచారి, తీరం దాస్ సత్తయ్య, రావుల శీను ప్రతినిధులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుల సేవలు వెలకట్టలేనివి

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర

గుండాల, సెప్టెంబర్ 16 (వెలుతురు):

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం లోని తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల్లో భాగంగా గుండాల మండలంలోని పలు గ్రామాల్లో సాయుధ పోరాట యోధుల స్తూపాల వద్ద నివాళుల ర్పించారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరీ విముక్తి కోసం సాగిన పోరాటంలో యోధుల త్యాగాలు మరువలేనివని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కే. హరిచంద్ర అన్నారు. సుద్దాల, అనంతారం, మరిపడిగా, తదితర గ్రామాల్లో యోధుల పోరాట చరిత్రను ప్రజలకు వివరించారు.సీపీఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య మాట్లాడుతూ ఎన్నికల హామీలను ప్రభుత్వాలు అమలు చేయాలని, 24 గంటల నాణ్యమైన విద్యుత్, గుండాల మండలానికి సాగు, తాగునీరు అందించాలని, అన్ని రోడ్లను బీటీ రోడ్లుగా మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తిని భావితరాలకు అందించేలా పాఠ్యాంశాల్లో చేర్చాలని

కోరారు.కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడు బీ. శ్రీను, మండల కార్యవర్గ సభ్యులు కొమురయ్య, ఎస్. స్వామి, పుల్లయ్య, బిక్షం, పృధ్వి, చంద్రయ్య, జి. వెంకటయ్య, బి. యాదయ్య, బక్కయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో తల్లులకు అవగాహన

- చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం

గుండాల, సెప్టెంబర్ 16 (వెలుతురు):

యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సుద్దాల గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాల్లో భాగంగా తల్లులు, గర్భిణీలు, బాలింతలకు పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ యాకూబ్ పాషా బేగం మాట్లాడుతూ చిన్నారులకు వయస్సుకు అనుగుణంగా సమతుల ఆహారం అందించాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని తెలిపారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో

అంగన్వాడీ టీచర్ మౌనిక, హెల్త్ విజిటర్ కరుణ, ఏఎన్ఎం రజియా, ఆశా వర్కర్లు శోభారాణి, రమాదేవి పాల్గొన్నారు.

ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడి చికిత్స కు 2 లక్షల తక్షణ ఆర్థిక సాయం

మునుగోడు వెలుతురు సెప్టెంబర్ 16:

మునుగోడు నియోజకవర్గం నారాయణపురం మండలం డాకుతండా గ్రామపంచాయతీ పరిధిలోని కోపుల తండా కు చెందిన మెగావత్ రాకేష్ తండ్రి జయ సింగ్, బైక్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడడంతో రాకేష్ గాయపడ్డ విషయాన్ని స్థానిక శాసన సభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చిన స్థానిక నాయకులు... మెరుగైన చికిత్స అందించి బతికించాలంటూ తక్షణమే రెండు లక్షల ఆర్థిక సహాయం చేసిన గౌరవ మునుగోడు శాసన సభలు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు... రెండు లక్షల రూపాయల చెక్కును హైదరాబాదులోని ఆసుపత్రికి వెళ్లి రాకేష్ తల్లిదండ్రులకు అందించిన నారాయణపురం మండల నాయకులు...

అపార్ట్‌మెంట్ సమస్యల పరిష్కారానికి అధికారులతో సమన్వయం

కుత్బుల్లాపూర్ (వెలుతురు ప్రతినిధి) సెప్టెంబర్ 16:

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్(కుత్బుల్లాపూర్ డివిజన్)పరిధి గాయత్రి నగర్ ఫేస్-3 లో బాలాజీ డివైన్ అపార్ట్‌మెంట్ నివాసులు పలు సమస్యలతో ఇబ్బంది పడుతున్నామని తెలియజేయండంతో అక్కడికి వెళ్లి సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి అపార్ట్‌మెంట్ ఎదురుగా పారిశుద్ధ్య సమస్య, వెనుక భాగంలో పిల్లల ఆట స్థలానికి స్థలం, అపార్ట్‌మెంట్ పక్కన భద్రత కోసం హైమాస్ట్ లైట్, అపార్ట్‌మెంట్ ముందు వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయాలని నివాసులు కోరడంతో సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.ఈ కార్యక్రమంలో పుల్లూరి శ్రీనివాస్ రావు,బోయినపల్లి సాయి కృష్ణ, నవీన్, శ్రవణ్,శ్రీనివాస్,దయానంద్ రావు,అభిరామ్,రాజశేఖర్ రెడ్డి,కృష్ణా రెడ్డి,ఏశ్వంత్,శివ ప్రసాద్ పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి "దివిస్" సహకారం

సంస్థాన్ నారాయణపురం వెలుతురు సెప్టెంబర్ 16:

సంస్థాన్ నారాయణపురం: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభివృద్ధికి దివిస్ లేబరేటరీస్ అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సంస్థాన్ నారాయణపురం మండల విద్యాధికారి గోలి శ్రీనివాసులు సూచించారు. మండల పరిధిలోని కోతులాపురంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దివిస్ లేబరేటరీస్ సమకూర్చిన రూ. 57,250 విలువైన 1554 నోటు పుస్తకాలను ఆ గ్రామ సర్పంచి కురుమిద్ద వినోద చేతుల మీదుగా విద్యార్థులకు బుధవారం పంపిణీ చేశారు. కోతులాపురం, అల్లం దేవి చెరువు గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు దివిస్ లేబరేటరీ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు. డాక్టర్ జయంత్ కుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన ఔషధాలను, బలవర్ధక టానిక్కులను సర్పంచి వినోద, మండల విద్యాధికారి శ్రీనివాస్ చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఉప సర్పంచి పి. నరసింహ, వార్డు సభ్యులు జి. యాదగిరి, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, కనక సేన, దివిస్ ప్రతినిధులు గోపి చౌదరి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు అమ్మకానికి కాదు_ _ _ ప్రజల సేవ కోసమే!

- ఆర్‌టీఓ రిజిస్ట్రేషన్, వరుసగా ఐదు రోజుల సెలవుల కారణంగానే స్వల్ప ఆలస్యం
- ₹2 లక్షల అడ్వాన్స్ విధానం గతం నుంచే అమల్లో ఉంది
- అసత్య ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించొద్దు: నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

నగరపాలక సంస్థకు కొత్తగా సమకూరిన ఫాగింగ్, చెత్త సేకరణ వాహనాలను విక్రయించే ప్రయత్నం జరుగుతోందంటూ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ చేసిన ఆరోపణలను నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. వాస్తవాలు తెలుసుకోకుండా, సాధారణ పరిపాలనా ప్రక్రియను సైతం అక్రమంగా చిత్రీకరిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించడం బాధ్యతారాహిత్యమని అన్నారు.కొత్త వాహనాలకు సంబంధించి ఆర్‌టీఓ రిజిస్ట్రేషన్, నంబర్ కేటాయింపు, బీమా తదితర తప్పనిసరి అధికారిక ప్రక్రియలు కొనసాగుతున్నాయని తెలిపారు. వరుసగా ఐదు రోజుల సెలవులు రావడంతో ఈ ప్రక్రియలో స్వల్ప జాప్యం ఏర్పడిందని, అన్ని ప్రక్రియలు పూర్తయిన వెంటనే వాహనాలను ప్రజల సేవలోకి తీసుకొస్తామని స్పష్టం చేశారు.

రిజిస్ట్రేషన్ లేకుండా వాహనాలను రోడ్డుపై నడపాలా?

ప్రజల పన్నుల సొమ్ముతో కొనుగోలు చేసిన ప్రతి వాహనం ప్రజారోగ్యం, పారిశుధ్య పరిరక్షణ కోసమే వినియోగిస్తామని మేయర్ తెలిపారు.“ఆర్‌టీఓ రిజిస్ట్రేషన్, బీమా, నంబర్ ప్లేట్లు వంటి తప్పనిసరి ప్రక్రియలు పూర్తికాకుండా వాహనాలను రోడ్డుపై నడపడం చట్టపరంగా సాధ్యం కాదు. గతంలో మేయర్‌గా పనిచేసిన వ్యక్తికి కనీస పరిపాలనా ప్రక్రియలు కూడా తెలియకపోవడం ఆశ్చర్యకరం. కొన్ని రోజుల అధికారిక జాప్యాన్ని చూపిస్తూ వాహనాలను విక్రయిస్తున్నారంటూ ప్రచారం చేయడం చవకబారు రాజకీయాలకు నిదర్శనం” అని కొలగాని శ్రీనివాస్ అన్నారు. ప్రజల ఆరోగ్యం, పారిశుధ్యం వంటి అంశాలను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకోవడం తగదని హితవు పలికారు.

₹2 లక్షల అడ్వాన్స్ విధానం ఇప్పటిది కాదు

స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా సమకూర్చిన ఆటోలకు సంబంధించి ₹2 లక్షల అడ్వాన్స్ తీసుకునే విధానం ఇప్పుడే కొత్తగా తీసుకొచ్చింది కాదని, గతం నుంచే అమల్లో ఉన్న అధికారిక విధానమని మేయర్ స్పష్టం చేశారు.“గతంలోనే అమల్లో ఉన్న విధానాన్ని ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చినట్లుగా ప్రచారం చేయడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే. సంబంధిత లావాదేవీలు నగర పాలక సంస్థలో అమల్లో ఉన్న నిబంధనల ప్రకారమే జరుగుతున్నాయి. దీనిని ఏదో రహస్య లేదా అక్రమ లావాదేవీగా చిత్రీకరించడం సరికాదు” అని అన్నారు.ఈ అడ్వాన్స్ ఎవరి వ్యక్తిగత ప్రయోజనం కోసం కాదని, నగరపాలక సంస్థలో అమల్లో ఉన్న అధికారిక విధానం ప్రకారమే వ్యవహారం కొనసాగుతోందని, నగరపాలక సంస్థ అకౌంట్లోనే జమ చేయడం జరుగుతుందని తెలిపారు.

ఆధారాలుంటే బయటపెట్టాలి

వాహనాల విక్రయం లేదా ఆర్థిక అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్న వారు అందుకు సంబంధించిన ఆధారాలను ప్రజల ముందుంచాలని మేయర్ సవాల్ చేశారు.“ఏ వాహనాన్ని విక్రయించేందుకు ప్రయత్నించారు? ఎవరు విక్రయిస్తున్నారు? ఎవరితో ఒప్పందం జరిగింది? ఎక్కడ ఆర్థిక అవకతవక జరిగింది? సంబంధిత పత్రాలు, రసీదులు లేదా ఇతర ఆధారాలు ఉంటే బయటపెట్టాలి. ఆధారాలు లేకుండా కేవలం అనుమానాల పేరుతో ఆరోపణలు చేస్తూ నగరపాలక సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడం సరికాదు” అని పేర్కొన్నారు.నిజమైన ఆధారాలు ఉంటే సంబంధిత అధికారులకు అందించి విచారణ కోరాలని, లేనిపక్షంలో నిరాధార ఆరోపణలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రిజిస్ట్రేషన్ పూర్తికాగానే డివిజన్ల వారీగా సేవలు

ఆర్‌టీఓ రిజిస్ట్రేషన్‌తో పాటు మిగిలిన అధికారిక ప్రక్రియలు పూర్తయిన వెంటనే ఫాగింగ్, చెత్త సేకరణ వాహనాలను డివిజన్ల వారీగా ప్రజల సేవలోకి తీసుకొస్తామని మేయర్ వెల్లడించారు.దోమల నివారణ, ఫాగింగ్, ఇంటింటి చెత్త సేకరణ, పారిశుధ్య నిర్వహణను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని తెలిపారు.వాహనాల కొనుగోలు, రిజిస్ట్రేషన్, అడ్వాన్స్ విధానం, వినియోగానికి సంబంధించిన వివరాలన్నీ అధికారిక రికార్డుల్లో ఉన్నాయని, అవసరమైతే వాటిని ప్రజల ముందుంచేందుకు నగరపాలక సంస్థ సిద్ధంగా ఉందన్నారు.

అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే సహకరించాలి

“ఎన్నికలు ముగిశాయి. ఇప్పుడు అందరూ కలిసి కరీంనగర్ నగర అభివృద్ధికి సహకరించాల్సిన సమయం. ప్రజల కోసం కొత్త వాహనాలు తీసుకొస్తే ఆరోపణలు చేయడం, అధికారిక ప్రక్రియ పూర్తవుతుంటే వాటిని అమ్ముతున్నారంటూ దుష్ప్రచారం చేయడం ఏ విధమైన ప్రజాసేవ?” అని మేయర్ ప్రశ్నించారు.నిర్మాణాత్మక సూచనలు చేస్తే తప్పకుండా స్వీకరిస్తామని, అయితే రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేస్తే వాస్తవాలతో సమాధానం చెబుతామని అన్నారు.“కరీంనగర్ ప్రజలు విజ్ఞులు. వాస్తవమేమిటో, దుష్ప్రచారం ఏమిటో వారికి స్పష్టంగా తెలుసు. నగరాభివృద్ధి, ప్రజారోగ్యం, పారిశుధ్య నిర్వహణ విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. వాహనాలు అమ్మకానికి కాదు—ప్రజల సేవలో వినియోగించడానికే సమకూర్చాం” అని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ స్పష్టం చేశారు.

సంగారెడ్డి జిల్లా పెద్దకంజర్ల గ్రామంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఆరుగురు విద్యార్థుల మృతి ఘటనపై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి

పటాన్‌చెరు వెలుతురు సెప్టెంబర్ 16:

సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు మండలం పెద్దకంజర్ల గ్రామ శివారులో గణేష్ నిమజ్జనం సందర్భంగా శిరీష చారిటబుల్ ట్రస్టుకు చెందిన ఆరుగురు విద్యార్థులు మృతి చెందిన ఘటన పై రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విద్యార్థుల మృతి తనను తీవ్రంగా కలిచివేసిందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషాద ఘటనలో చిన్నారులను కోల్పోయిన కుటుంబాలకు మంత్రి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటనకు సంబంధించిన వివరాలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. సహాయక చర్యలు, ఘటనకు సంబంధం చిన పరిస్థితులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా గణేష్ నిమజ్జనాలు జరుగుతున్న నేపథ్యంలో అధికారులు, పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాలని మంత్రి సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని, ముఖ్యంగా పిల్లలు, విద్యార్థులు నీటిలోకి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు.నిమజ్జన ప్రాంతాల్లో ప్రమాదకరమైన లోతైన ప్రాంతాలను గుర్తించి ప్రజలు అక్కడికి వెళ్లకుండా అవసరమైన భద్రతా చర్యలు చేపట్టాలని మంత్రి సూచించారు. గజ ఈతగాళ్లు, రక్షణ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.తల్లిదండ్రులు కూడా గణేష్ నిమజ్జనాల సమయంలో తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పిల్లలు చెరువులు, కాలువలు, ఇతర నీటి వనరుల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

పద్మనగర్ ఫేజ్-1 తాగునీటి సమస్య పరిష్కరించాలి

- జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్‌కు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ వినతి

కుత్బుల్లాపూర్ వెలుతురు ప్రతినిధి సెప్టెంబర్ 16:

పద్మనగర్ ఫేజ్-1 కాలనీ వాసులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ సోమవారం జలమండలి జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ మయాంక్ (ఐఏఎస్)ను ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. కాలనీలో మంచినీటి సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడటంతో స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకో



వాలని, నూతనంగా ఏర్పాటు చేయాల్సిన పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని జలమండలి అధికారిని కోరారు.ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంబంధిత అధికారులు సమస్యను అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పద్మనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో విషాదం.. ఆరుగురు విద్యార్థుల దుర్మరణం

సంగారెడ్డి వెలుతురు సెప్టెంబర్ 16:



జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. వినాయక నిమజ్జనం సందర్భం గా చెరువులోకి దిగిన ఆరుగురు విద్యార్థులు ప్రమాదవశాత్తు నీట మునిగి చనిపోయారు. పటానుచెరు మండలం పెద్ద కంజర్ల గ్రామంలోని నేరెడ్ చెరువులో ఈ ఘటన చోటు చేసుకుంది.బుధవారం శిరీష చారిటబుల్ ట్రస్టుకు చెందిన విద్యార్థులు సాయంత్రం వినాయకుడిని విసర్జించటానికి సమీపంలోని నేరెడ్ చెరువుకు ఊరేగింపుగా వెళ్లారు. విగ్రహాన్ని చెరువులో నిమజ్జనం చేస్తుండగా ఆరుగురు నీటమునిగి చనిపోయారు. సమాచారం అందుకున్న మృతుల కుటుంబాలు చెరువు ప్రాంతానికి చేరుకుని పోలీసులకు, అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వెంటనే చెరువులో గాలింపు చర్యలు మొదలు పెట్టారు. మృతుల కుటుంబాల్లో విషాదఛాయలు నెలకొన్నాయి.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న కేంద్రం

- **పీఎం ఆవాస్ యోజనతో తెలంగాణలో అర్హులైన కుటుంబాలకు గృహ భరోసా....**
- **న్యాల్కల్ మండల బీజేపీ అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ మోడీ...**

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి, అర్హులైన కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఎంతో మంది కుటుంబాలకు గృహ భరోసా కల్పిస్తోందని బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ మోడీ అన్నారు.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో "అందరికీ ఇల్లు" లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. సొంత ఇల్లు అనేది ప్రతి కుటుంబం కల అని, ఆ కలను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహాయం అభినందనీయమన్నారు.తెలంగాణలో గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు PMAY-U 2.0 కింద జరుగుతున్న గృహాల ఆమోదాలు, నిధుల విడుదల వంటి చర్యలు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని పేర్కొన్నారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు ఎలాంటి వివక్షకు తావులేకుండా పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తెలంగాణలో గృహ నిర్మాణ కార్యక్రమాలను మరింత వేగవంతం

చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని మల్లేష్ గంగ్వార్ మోడీ విజ్ఞప్తి చేశారు.తెలంగాణ ప్రజలకు గృహాల విషయంలో అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

చొప్పదండి మండలంలో కరెంటు సక్రమంగా సరఫరా చేయాలి

- **బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

చొప్పదండి మండలంలో ప్రభుత్వ అసమర్థతతో కరెంట్ సరఫరా అస్తవ్యస్తంగా మారిందని కరెంట్ కోతలకు స్థానిక శాసన సభ్యులు మేడిపల్లి సత్యం భాధ్యత వహించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎంపిటిసి సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. బీజేపీ చొప్పదండి రూరల్ శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి లోని ఒక ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కరెంటు కోతలు మండలంలోని అన్ని సబ్ స్టేషన్ల పరిధిలో నిత్యకృత్యంగా మారాయని రైతులు పలుమార్లు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకునే నాథుడు లేడని నియోజకవర్గ కేంద్రంలోనీ సబ్ స్టేషన్ లో సబ్ ఇంజనీర్ పోస్ట్ ఖాళీగా ఉందని ఆరుగురు లైన్మెన్ లకు గాను ముగ్గురు లైన్మెన్లు మాత్రమే ఉండడంతో చొప్పదండి సెక్షన్ పరిధిలో విద్యుత్తు సరఫరా అస్తవ్యస్తంగా మారిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సొంత పార్టీ అనుచరులకు పదవులు కట్టబెట్టడంలో ఉన్న శ్రద్ధ అత్యవసర సేవలు అయినటువంటి విద్యుత్ విభాగంలో లైన్మెన్ లో నియమించడంలో ఎమ్మెల్యేకు లేకపోవడం శోచనీయమని కృష్ణారెడ్డి ఆరోపించారు. మున్సిపాలిటీ పరిధిలో అనేక వాడల్లో లోవోల్టేజి సమస్య ఉందని మున్సిపల్ ఎన్నికలలో హైవోల్టేజ్ ఉపన్యాసాలు ఇచ్చిన అధికార పార్టీ నాయకులు ఇప్పుడు లోవోల్టేజీ సమస్యను పరిష్కరించకపోవడం శోచనీయమని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్ధ

పని తీరు వలన కాలేశ్వరం నీళ్లు కాలువల్లో రాకపోవడంతో రైతులు నీటికి ఇబ్బంది పడుతున్నారని కనీసం బావులలో ఉన్న నీటితో పంటలు కాపాడుకుందాం అంటే కరెంటు కోతలతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, బ్రేక్ డౌన్ వస్తే బాగుచేసే సిబ్బంది లేరని, అనేకచోట్ల ట్రాన్స్ఫార్మర్ల కెపాసిటీ పెంచాలని పవర్ సమస్యలు పరిష్కరించకపోతే రాబోవు ఎన్నికల్లో రైతులు అధికార పార్టీ , పవర్ కట్ చేస్తారని ఫ్యూజులు తొలగిస్తారని తక్షణం విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయన డిమాండ్ చేశారు..ఈ కార్యక్రమంలో బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు గుమ్లాపూర్ మాజీ ఎంపీటీసీ బత్తుల లక్ష్మీనారాయణ, భూపాలపట్నం మాజీ ఉపసర్పంచ్ బైరాగోని కిట్టు గౌడ్ , గుమ్లాపూర్ మాజీ ఉపసర్పంచ్ విలాసాగరం అంజయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్ ,ఎడ్ల సురేష్, గన్ను నరసింహారెడ్డి, కాయిత సాయి కృష్ణ, ఐద మారుతి ,యువ మోర్చ మండల అధ్యక్షులు పెద్ది వీరేశం, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు మడిపల్లి రాజు, ముద్దం చందు, గొల్లపల్లి ముని, మ్యాకల రాములు తదితరులు పాల్గొన్నారు

రంజోల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రెమిడియల్ టీచింగ్ తరగతులు ప్రారంభం

- **విద్యార్థుల విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ప్రత్యేక బోధన...**

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పరిధిలోని రంజోల్‌లోగల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో CEDM తెలంగాణ ఆధ్వర్యంలో రెమిడియల్ టీచింగ్ తరగతులను ప్రారంభించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, పాఠ్యాంశాల్లో వెనుకబడిన విద్యార్థులకు అదనపు బోధన అందించేందుకు ఈ తరగతులను నిర్వహిస్తున్నారు.గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నాను సింగ్ రాథోడ్ పర్యవేక్షణలో ఈ కార్యక్రమం కొనసాగింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని గుర్తించి, వారికి అవసరమైన అంశాలపై ప్రత్యేకంగా దృష్టి సారించేలా రెమిడియల్ టీచింగ్ తరగతులను రూపొందించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వై. రవి ప్రకాశ్, మహమ్మద్ షబ్బీర్ అలీ, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రత్యేక తరగతులను సద్వినియోగం చేసుకుని తమ విద్యా సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు.కార్యక్రమానికి సంబంధించిన

సెషన్‌ను ఖాజా నిజాముద్దీన్ సమన్వయం చేశారు. విద్యార్థుల విద్యా పురోగతికి ఇటువంటి ప్రత్యేక బోధనా కార్యక్రమాలు దోహదపడతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

సెప్టెంబర్ 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలి

- **అమరవీరుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలి...**
- **న్యాల్కల్ బీజేపీ మండల అధ్యక్షుడు మల్లేష్ గంగ్వార్ మోడీ...**

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

తెలంగాణ ప్రజల చారిత్రక పోరాటానికి, అమరవీరుల త్యాగాలకు గుర్తుగా నిలిచిన సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని బీజేపీ న్యాల్కల్ మండల అధ్యక్షులు మల్లేష్ గంగ్వార్ మోడీ డిమాండ్ చేశారు. బుధవారం ఉదయం న్యాల్కల్ మండలం గంగ్వార్ చౌరస్తా వద్ద ఉన్న బీజేపీ మండల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు సాగించిన పోరాటంలో ఎందరో తమ ప్రాణాలను త్యాగం చేశారని తెలిపారు. వారి త్యాగాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.సెప్టెంబర్ 17 తెలంగాణ చరిత్రలో ఒక ముఖ్యమైన రోజని, దీనిని కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, విమోచన పోరాట యోధులను స్మరించుకోవాలని కోరారు. ప్రతి జిల్లా కేంద్రం, నియోజకవర్గం, మండల కేంద్రంలో అధికారిక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు జాతీయ జెండాను ఆవిష్కరించాలని డిమాండ్ చేశారు.విమోచన పోరాటంలో పాల్గొన్న యోధులను సన్మానించాలని, పాఠశాలలు, కళాశాలల్లో తెలంగాణ విమోచన పోరాట చరిత్రపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతకు చరిత్రను

తెలియజేయాలని సూచించారు.తెలంగాణ విమోచన కోసం పోరాడిన అమరవీరుల త్యాగాలను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మల్లేష్ గంగ్వార్ మోడీ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా అధికారికంగా ఘనంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.

ఈపీఎఫ్ వేతన పరిమితి పెంపుపై బీఎంఎస్ హర్షం

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) తప్పనిసరి వేతన పరిమితిని నెలకు రూ.15,000 నుంచి రూ.25,000కు పెంచుతూ కేంద్ర మంత్రివర్గం తీసుకున్న నిర్ణయం పట్ల భారతీయ మజ్దూర్ సంఘ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్ హర్షం వ్యక్తం చేశారు. ఇది బీఎంఎస్ పోరాటాల ఫలితమేనని సురేష్ పేర్కొని బుధవారం రోజున పత్రిక ప్రకటన విడుదల చేశారు.ఈ నిర్ణయం ద్వారా దేశవ్యాప్తంగా 51 లక్షలకు పైగా అదనపు ఉద్యోగులు తప్పనిసరి ఈపీఎఫ్ఓ పరిధిలోకి వస్తారని, ఉద్యోగులకు భవిష్య నిధి , పెన్షన్ , బీమా రక్షణ మరింత విస్తృతంగా లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం 'వికసిత్ భారత్ @2047' లక్ష్యాన్ని సాధించే దిశలో పెరుగుతున్న వేతనాలకు అనుగుణంగా కార్మికులకు దీర్ఘకాలిక పదవీ విరమణ భద్రత కల్పించే దిశగా ఇది కీలక అడుగు పడిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పసుల శ్రవణ్,

జిల్లా కార్యదర్శి తొర్తి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

- **పాల్గొన్న ఎంపీడీవో, తహసిల్దార్, ఎంఈఓ**

కౌడిపల్లి వెలుతురు సెప్టెంబర్ 16:

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలలోని 20 మంది ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసి వారికి శాలువాలు కప్పి మెమెంటోలను అందజేశారు. ఎంపీడీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైనదని విద్యార్థుల భవిష్యత్తు ఉపాధ్యాయుల చేతిలో ఉంటుందని అన్నారు. తాసిల్దార్ కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని వారిని గౌరవించుకోవడం మనకు ఎంతో అదృష్టమని అన్నారు. ఎంఈఓ బాలరాజు మాట్లాడుతూ మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు అందరూ ఉత్తమమైన వారే అని అందరిని సన్మానించలేము కావున కొంతమందిని సన్మానించడం జరుగుతుందని అన్నారు. సన్మానం పొందిన వారిలో,MA ఫహీం, శేషాద్రి కుమార్, ఉమా జ్యోతి, స్నేహలత, అనిల్ కుమార్ రెడ్డి, మౌనిక, అనిత, రమేష్, శకుంతల, విజయకృష్ణ, చంద్రశేఖర్, ప్రభాకర్, కిషోర్ కుమార్, సునీత, శ్రీనివాస్, హేమలత, మహిపాల్, కొండల్ రెడ్డి, ప్రియా

కుమారి, స్రవంతి లు ఉన్నారు. ఇట్టి కార్యక్రమంలో P రమేష్, ఎసెన్దర్ రెడ్డి, మహేష్, వివిధ సంఘాల నాయకులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఎం ఆర్ సి సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రధాని మోదీ

- **తెలంగాణలో గృహ నిర్మాణానికి కేంద్రం అండ.. ప్రధానికి హృదయ పూర్వక కృతజ్ఞతలు**
- **బీజేపీ జహీరాబాద్-2 టౌన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంతాపూర్....**

జహీరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి, అర్హులైన కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించా లనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో కుటుంబాలకు గృహ సదుపాయం అందుతోందని బీజేపీ జహీరాబాద్-2 టౌన్ అధ్యక్షులు రమేష్ రెడ్డి బసంతాపూర్ తెలిపారు.ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలనే సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపడుతున్న "అందరికీ ఇల్లు" కార్యక్రమం ఎంతో మంది కుటుంబాలకు భరోసా కల్పిస్తోందన్నారు. సొంత ఇల్లు అనేది ప్రతి కుటుంబం యొక్క కల అని, ఆ కలను సాకారం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని పేర్కొన్నారు.తెలంగాణలో గృహ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయంతో పాటు PMAY-U 2.0 కింద జరుగుతున్న గృహాల ఆమోదాలు, నిధుల విడుదల వంటి చర్యలకు తెలంగాణ ప్రజల తరఫున ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రమేష్ రెడ్డి తెలిపారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. తెలంగాణలో గృహ నిర్మాణ కార్యక్రమాలను మరింత వేగవంతం చేసి, అర్హులైన ప్రతి కుటుంబానికి సొంతింటి కలను నెరవేర్చేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు."ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు — ఇదే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంకల్పం" అని

రమేష్ రెడ్డి పేర్కొన్నారు.తెలంగాణ ప్రజలకు గృహాల విషయంలో అండగా నిలుస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరోసారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు రమేష్ రెడ్డి బసంతాపూర్ తెలిపారు.

ప్రధాని మోదీ పుట్టినరోజున
ప్రతి ఇంట దీపం వెలిగించాలి

- **సంగారెడ్డి బిజెపి ఓబీసీ జిల్లా అధ్యక్షుడు కోణం విఠల్**

నారాయణఖేడ్ సెప్టెంబర్ 16 వెలుతురు :

నారాయణఖేడ్ నియోజకవర్గం పెద్ద శంకరంపేట్... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు పురస్కరించుకొని ప్రతి ఇంటిలో దీపం వెలిగించాలని సంగారెడ్డి జిల్లా బిజెపి ఓబీసీ అధ్యక్షులు కోణం పిలుపునిచ్చారు.. బుధవారం పెద్ద శంకరంపేట లోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.. ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని బిజెపి ఆధ్వర్యంలో నెలరోజుల పాటు సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. జన్మదిన వేడుకల్లో భాగంగా సెప్టెంబర్ 17వ తేదీన సాయంత్రం 6 గంటల నుండి 7 గంటల వరకు ప్రజలు తమ ఇళ్లలో దీపాలు వెలిగించి ప్రధానికి

ఆశీస్సులు మద్దతు తెలియజేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రిగా ప్రధానమంత్రిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న నరేంద్ర మోడీ భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన వ్యక్తి అని పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు పత్రి రామకృష్ణ. నారాయణఖేడ్ బిజెపి పట్టణ అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్ మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్. బి జె వై ఎం అధ్యక్షులు బుగుడాల కృష్ణ.. టేంకటి వార్డు సభ్యులు వెంకయ్య పాల్గొన్నారు.

మూడు డివిజన్లలో రూ.1.85 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

- **కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ చేతుల మీదుగా పనులకు శ్రీకారం**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

నగరంలోని మౌలిక వసతుల అభివృద్ధికి కరీంనగర్ నగరపాలక సంస్థ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. ఇందులో భాగంగా 13, 42, 49వ డివిజన్లలో యూఐడీఎఫ్, ఎంజీఎఫ్ నిధులతో చేపట్టనున్న మొత్తం రూ.1.85 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా 13వ డివిజన్ శివనగర్‌లో బైపాస్ రోడ్డులో లారెల్ స్కూల్ సమీపంలో యూఐడీఎఫ్ నిధులతో రూ.75 లక్షల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 42వ డివిజన్ భాగ్యనగర్‌లో మమత థియేటర్ సమీపంలో యూఐడీఎఫ్ నిధులతో రూ.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు.అలాగే 49వ డివిజన్ భాగ్యనగర్‌లో బాలాజీ సూపర్ మార్కెట్ సమీపంలో యూఐడీఎఫ్

నిధులతో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్, పైప్‌లైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పోచమ్మ కమాన్ సమీపంలో ఎంజీఎఫ్ నిధులతో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రెయిన్, పైప్‌లైన్ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపన చేశారు.నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రహదారులు, డ్రెయినేజీ, తాగునీటి పైప్‌లైన్ల వంటి ప్రాథమిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో నగర అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వై. సునీల్ రావు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, కార్పొరేటర్లు ఎన్నం లక్ష్మీ ప్రకాష్, బోయినపల్లి ప్రవీణ్ రావ్, గాజా రమ శివరాం,తెల్ల లక్ష్మీ రమేష్, పొన్నం లక్ష్మీ మొండయ్య, వాసాల రమేష్, వేముల కవిత చంద్రశేఖర్, బండారి వేణు, వంగల పవన్, నాంపల్లి రేణుక శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడిగా రెండేళ్లు పూర్తి చేసుకున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారికి హృదయపూర్వక శుభాకాంక్షలు

- **డాక్టర్ రేఖా బోయలపల్లి, వైస్ ప్రెసిడెంట్, తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్**

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
రాజకీయ నాయకత్వం తరచుగా వారసత్వాలకు, అగ్ర కుటుంబాలకు పరిమితమయ్యే నేటి కాలంలో బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ రాజకీయ ప్రస్థానం ఒక ప్రత్యేకమైన ఉదాహరణగా నిలుస్తుంది. ఎలాంటి రాజకీయ నేపథ్యం లేకుండా నిజామాబాద్ జిల్లా రాహత్‌నగర్ గ్రామం నుంచి ఎదిగిన ఆయన, శాసనమండలి సభ్యునిగా (ఎమ్మెల్సీ), తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) అధ్యక్షునిగా బాధ్యతలు చేపట్టడం క్షేత్రస్థాయి కష్టానికి లభించిన గుర్తింపు.గాంధీ భవన్ నాయకుడిగా సంస్థను విజయ వంతంగా నడిపిస్తున్న ఆయన పాలన, కేవలం రాజకీయ సమర్థతకే కాక సంస్థాగత బలోపేతానికి, సమన్వయానికి మరియు సామాజిక సమతుల్యతకు ప్రతీకగా నిలుస్తోంది.

విద్యార్థి నాయకుడి నుంచి సంస్థాగత నిర్మాణ కర్తగా..

1980లు మరియు 90ల చివరలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (NSUI) ద్వారా మహేష్ గౌడ్ గారి రాజకీయ ప్రయాణం ప్రారంభమైంది. NSUI రాష్ట్ర అధ్యక్షుడిగా, యూత్ కాంగ్రెస్ నాయకుడిగా, పిసిసి ప్రధాన కార్యదర్శిగా మరియు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్గా వివిధ స్థాయిలో బాధ్యతలు నిర్వర్తిస్తూ జిల్లా స్థాయి రాజకీయాలు, మండల స్థాయి సమీకరణాలు మరియు బూత్ స్థాయి కార్యక లాపాలపై ఆయన పూర్తి పట్టు సాధించారు.ఈ అనుభవమే ఆయన నాయకత్వ శైలిని తీర్చిదిద్దింది—ఎల్లప్పుడూ కార్యక ర్తలకు అందుబాటులో ఉండటం, క్రమశిక్షణ పాటించడం మరియు అంతర్గత సిఫార్సుల కంటే పార్టీ పట్ల నిబద్ధతకే ప్రాధాన్యత ఇవ్వడం ఆయన ప్రత్యేకత.

సంస్థాగత సంస్కరణలు & సామాజిక ప్రాతినిధ్యం
మహేష్ గౌడ్ గారి నాయకత్వంలో టిపిసిసి అనుబంధ విభాగాలకు కొత్త ఊపిరి ఊదడంతో పాటు అన్ని వర్గాలకు తగిన ప్రాతినిధ్యం కల్పించింది,

అనుబంధ విభాగాల బలోపేతం:

NSUI, యూత్ కాంగ్రెస్, సేవాదళ్ మరియు BC/SC/ST/మైనారిటీ సెల్స్‌ను బలోపేతం చేసి, నూతన రాజ య నాయకత్వాన్ని తయారు చేసే వేదికలుగా తీర్చిదిద్దారు.

మహిళా కాంగ్రెస్‌కు ప్రాధాన్యత:

కేవలం మాటలకే పరిమితం కాకుండా, కష్టపడి పనిచేసే మహిళా నిర్వాహకులను కీలకమైన పార్టీ ఎగ్జిక్యూటివ్ కమిటీల్లోకి మరియు ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లోకి తీసుకువచ్చి నిర్ణయాధికారాల్లో మహిళలకు సరైన ప్రాతినిధ్యం లభించేలా చూశారు.

పదవుల్లో ప్రజాస్వామ్య విధానం:

క్షేత్రస్థాయి కార్యకర్తలకు, వెనుకబడిన తరగతులకు (బీసీలు) మరియు సాధారణ కుటుంబాల నుంచి వచ్చిన నాయకులకు పార్టీ పదవులు మరియు ప్రభుత్వ నామినేటెడ్ హోదాలలో ప్రాధాన్యత కల్పించారు.ఎన్నికల గెలుపు & ప్రభుత్వంతో సమన్వయంపాలనకు, పార్టీ వ్యవస్థకు మధ్య వారధిగా మహేష్ గౌడ్ గారి నాయకత్వం నిలిచింది,

వరుస ఎన్నికల విజయాలు:

ఆయన వ్యూహాత్మక మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో తన పట్టును నిలుపుకుంది.

పార్టీ-ప్రభుత్వ సమన్వయం:

ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని రాష్ట్ర మంత్రివర్గంతో సంపూర్ణ సమన్వయంతో పనిచేస్తూ, సంక్షేమ పథకాలు మరియు సామాజిక కార్యక్రమాలు గ్రామీణ స్థాయి బూత్ కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి చేరేలా ఆయన చొరవ తీసుకున్నారు.

ముగింపు

మారుతున్న రాజకీయ పరిణామాల మధ్య, నిజమైన సంస్థాగత బలం క్షేత్రస్థాయి నుంచే వస్తుందని మహేష్ గౌడ్ గారి పాలన నిరూపించింది. నాయకత్వ పటిమను, క్రమశి క్షణను కలగలిపి గాంధీ భవన్‌ను బలమైన రాజకీయ శక్తిగా మార్చడమే కాక, తెలంగాణ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీని ఒక సమర్థవంతమైన ఇంజిన్‌గా ఆయన తీర్చిదిద్దారు.ఇలాంటి విజయాలను మహేష్ కుమార్ గౌడ్ గారు భవిష్యత్లో మరిన్నీ సాదించి కాంగ్రెస్ పార్టీ లో ఎప్పటికీ బలమైన నాయకుడిగా మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరో హించాలి అని కోరుకుంటున్నాను.

సైబరాబాద్ పోలీసు, మున్సిపల్ శాఖల సమన్వయంతో నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

- **క్షేత్రస్థాయిలో నిమజ్జన ప్రాంతాలను పరిశీలించిన సీపీ డా. యం. రమేష్, సీ ఎం సి కమిషనర్ సృజన, ఇతర అధికారులు**
- **అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి: సీపీ రమేష్**

హైదరాబాద్, సెప్టెంబరు 16:
వినాయక నిమజ్జనాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీసు, మున్సిపల్ శాఖలు సమన్వయంతో పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ అధికారులను ఆదేశించారు. నిమజ్జన ఏర్పాట్లపై బుధవారం సైబరాబాద్ పోలీసులు, సైబరాబాద్ మునిసిపల్ అధి కారులతో సంయుక్తంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన.. అనంతరం కమిషనరేట్ పరిధిలోని పలు నిమజ్జన ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఐడీపీఎల్, సూరారం తదితర చెరువుల వద్ద నిమజ్జనం కోసం చేపట్టిన ఏర్పాట్లను సీపీ పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సైబరాబాద్ పోలీసులు, మున్సిపల్ సిబ్బంది సంయుక్తంగా పనిచే యాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్లు, విద్యుత్తు దీపాలు, గజ ఈతగాళ్ల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు.నిమజ్జన సమయంలో భారీగా తరలివచ్చే భక్తులు, వాహనాల రాకపోకలకు అనుగుణంగా ముందస్తు ప్రణాళిక రూపొందించాలని సీపీ సూచించారు. ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా

ప్రత్యామ్నాయ మార్గాలు, అవసరమైన చోట అదనపు పోలీసు సిబ్బంది, బారికేడ్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతా ప్రమాణా లను పర్యవేక్షిస్తూ, అన్ని శాఖలు సమన్వయంతో విధు లు నిర్వహించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ కమిషనర్ జి. సృజన, మున్సిపల్ జోనల్ కమిషనర్లు, జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, డీసీపీ కోటి రెడ్డి, డీసీపీ రీతిరాజ్, ట్రాఫిక్ డీసీపీ శేషాద్రిణి రెడ్డి, ఎస్బీ డీసీపీ సువేంద్ర, అదనపు డీసీపీలు, ఏసీపీలు, ఇతర పోలీసు సిబ్బందితో పాటు విద్యుత్తు, మున్సిపల్, రెవెన్యూ, దేవాదాయ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విధులకు రాకున్నా అటెండెన్స్ వేసుకుంటాము

- **మమ్మల్ని అడిగే వాడు ఎవ్వడు లేడు....?**
- **ఇష్టా రీతిగా వ్యవహరిస్తున్న సూపర్ వైజర్లు**
- **పట్టించుకొని మెడికల్ ఆఫీసర్**

ఉప్పల్ సెప్టెంబర్ 16 (వెలుతురు):
ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అంటే ఒకప్పుడు జిల్లాలోనే ప్రత్యేక గుర్తింపు ప్రస్తుతం పరిస్థితి వేరుగా మారింది ఇప్పుడు నిత్యం ఏదో ఒక వార్తల్లో నిలుస్తుంది . ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోజు రోజు రోజుకు అవినీతి తాండవం చేస్తుందనీ గతంలో పలు పత్రికల్లో కథనాలు వెలువడ్డ సిబ్బంది మాత్రం మాకేంటి సంబంధం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. హాస్పిటల్ సిబ్బంది విధులకు గైర్హాజరు అయినా వారు వచ్చి అటెండెన్స్ ను వేసుకుంటున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పుడు అదే నిజమయ్యింది .ఈ ఆరోపణలు గతంలో కూడా ఉన్నా సదరు మెడికల్ ఆఫీసర్ చూసి చూడనట్లు వదిలేయడం దేనికి సంకేతం అని పలువురూ ఆస్పత్రి సిబ్బంది బయటికి చెప్పలేక సతమతమవుతున్నారు. అసలు సూపర్ వైసర్ లను ప్రతీ విషయంలో వెనకేసుకు రావడంలో అంతర్యం ఏమిటి . విధుల పట్ల నిర్లక్ష్యమా లేకా అడిగే వాడు ఎవ్వరూ లేరనే ధీమానా.

ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో

గతంలో డబ్బులు వసూళ్ల ఆరోపణలు

మెడికల్ ఆఫీసర్ సంతకం దేని మీద కావాలన్నా డబ్బులు ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడిందనీ, ఎవరైనా డెలివరీకి వచ్చినా సిబ్బంది చేతి తడపనిదే పని కాదని గతంలో కూడా అనేక ఆరోపణలు. చివరకు ఆశ కార్యకర్తలు లేదా ఆరోగ్య కార్యకర్తలు కూడా ఎవరికన్నా మెడికల్ ఆఫీసర్ సంతకం కావాలన్న డబ్బులు అడుగుతు న్నారనీ. గతంలో ఆశల వద్దా డబ్బులు ముక్కు పిండి వసులు చేసినట్లు పలుసార్లు ఆరోపణలు ఉన్నాయి.మరి మెడికల్ ఆఫీసర్ కి సూపర్ వైజర్లకు ఇందులో ఎవరి వాట ఎంత ..? సూపర్ వైజర్లకు ఆశలు అన్న, ఎ ఎన్ ఎంలు అన్నా చాలా చిన్న చూపు అనీ కనీస గౌరవం లేకుండా మాట్లాడడం వెనక అంతర్యం ఏమిటో..?ముందు నుయ్యి వెనక గొయ్యి అన్న చందంగా మెడికల్ ఆఫీసర్ ను వెళ్ళి అడగాలంటే విధుల్లో ఎక్కడ ఇబ్బంది పెడతారో అని సిబ్బంది భయపడుతున్నారు అని సమాచారం హాస్పిటల్ కి మందుల కోసం వచ్చిన పేషెంట్ల దగ్గర దురుసుగా ప్రవ ర్తించడంవ్యక్తి గతంగా ఆశలను వేదించడం, ఏ ఎన్ ఎం లను విధులలొ టార్గెట్ కాలేదని, చెప్పిన మాట వినలేదని కక్షపూరితంగా వేధించడం వారు చెప్పిన మాట వినని వారికి అవసరం లేకున్న డ్యూటీ వేయడం వంటి మానసిక ఇబ్బందులకు గురిచేయడం జరిగిందని గతంలో అనేక ఆరోపణలు మెడికల్ ఆఫీసర్ సూపర్ వైజర్ల ల పైన ఉన్నా యి. ప్రభుత్వ ఆసుపత్రిలో అందిన కాడికి దండుకోవడం

ఎంటి అని వచ్చిన రోగులు తమ బాధలను అనేకసార్లు మీడియా మిత్రులు తెలియజేశారు. అసలు సూపర్ వైసరే మెడికల్ ఆఫీసర్ గా చెలామణి అవుతు న్నారా అనే సందిగ్ధం కూడా ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నెలకొంది. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అసలు మెడికల్ ఆఫీసర్ ఉన్నారా లేక సూపర్ వైజర్ల ఇష్ట రాజ్యం నడుస్తుందా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వచ్చిన రోగుల ముందే ఇష్టారీతిగా అసభ్య పదజాలంతో మాట్లాడడం ఏంటో అర్థం కాని పరిస్థితి, ఆసుపత్రిలో సూపర్ వైజర్లకు, మెడికల్ ఆఫీసర్ వర్క్ చేయండనీ చెప్పాలి. అలాగే విధులు నిర్వహించే సిబ్బందిని ఎక్కడైన ఒకే రకంగా చూడాలీ కానీ ఉప్పల్ హాస్పిటల్ లో మాత్రం పూర్తిగా విరుద్ధమని చెప్పాలి సదరు సూపర్ వైజర్లు అటెండెన్స్ వేసుకుంటే మెడికల్ ఆఫీసర్ ఎం చేస్తున్నట్లు. కింది స్థాయి సిబ్బంది విధులు ఎలా నిర్వర్తిస్తున్నారో ఆ మాత్రం చేసుకోలేదా. అసలు ఒక్క రోజు విధులకు హాజరు కాకపోతే మధ్యానం లోపే చూసి రానివారికి ఆబ్సెంట్, లేదా సీ ఎల్ వెయ్యాలి, సిబ్బంది విధులకు హాజరు కాకున్నా ఎందుకు అవకాశం ఇచ్చినట్లో సదరు మెడికల్ ఆఫీసర్ కే తెలియాలి ఇదంతా చూస్తే ఇందులో మెడికల్ ఆఫీసర్ పాత్ర కూడా కీలకంగానే కనిపించడం గమనిం చదగ్గ విషయం.ప్రభుత్వ ఉద్యోగి విధులకు రాకుండా జీతం తీసుకోవడం ఎంత వరకు సమంజసం దీని వల్ల ప్రభుత్వానికి భారీగా గండి పడే అవకాశం ఉంది .ఇలా తెలిసింది కొంతవరకే తెలియ కుండా విధులకు హాజరు కాకుండా ఎంత మంది తమ విధులను దుర్వినియోగం చేశారో. విధులకు హాజరు కాకుండా వచ్చినట్లు అటెండె న్స్ వేసుకొని ఎంత మంది తిన్నారో ....?ఇప్పుడు తెలిసింది కొంత మంది మాత్రమే. విధులకు హాజరు కాకున్నా కొన్ని నెలలుగా ఎంత మంది జీతం తీసుకున్నారో అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.గత కొన్ని నెలలుగా ఇదే తతంగం జరుగుతున్న నాకేమి సంబంధం లేదన్నట్లు గా చూసి చూడనట్లు వదిలేయడం వెనుక అంతర్యం ఏమిటి.అసలు వారి వద్ద నుండి ఎంత డబ్బులు కలెక్ట్ చేస్తున్నారు అనే అనుమానాలు, ఆరోపణలు సైతం వస్తున్నాయి వడ్డించే వాడు మనవాడైతే మనం ఎక్కడున్నా మనకు ఇబ్బంది లేదు అన్నట్లుగా ఉంది వ్యవహారం ఆశ కార్యకర్త, ఏ ఎన్ ఎం డ్యూటీకి సరైన టైం లో రాకపోతే ఆబ్సెంట్ వేసే మెడికల్ ఆఫీసర్ మరి సూపర్ వైజర్లు విషయంలో ఎందుకు మరిచారో వారిని వెనకేసుకోవ డానికి గల అంతర్యం ఏమిటో వారికే తెలియాలి.సదరు హాస్పిటల్ సిబ్బంది ఏ టైమ్ కి విధులకు వస్తారో కూడా తెలియదు ఉదయం 9 గంటలకు వచ్చి సాయంత్రం 4 గంటల దాకా విధులు నిర్వహించ వలసిన సిబ్బంది మధ్యాహం లోపే విధులు పూర్తి చేసుకుని ఇండ్లకు వెళ్తున్నారనే ఆరోపణలు చాలా ఉన్నాయి, కొందరైతే 11 గంటలకు డ్యూటీ కి వచ్చి అటెండెన్స్ వేసుకున్నారని కొందరి సిబ్బంది ఆరోపణ.దీనిపై వివరణ అడగాలని ప్రయత్నించగా మమ్మల్ని ఎవ్వరు ఏమి చేయలేరు.రి పోర్టర్లు మమ్మల్ని ఏం చేస్తారు అనే ధోరణితో మాట్లాడ తారని అక్కడి సిబ్బంది చెప్పడం చూస్తేఎంత ధైర్యంగా సిబ్బంది తప్పులకు పాల్పడుతున్నారో అర్థం అవుతుంది.అడిగిన వారినీ భయభ్రాంతులకు గురి చేస్తూ మీరు ఉద్యోగం చేయాలని ఉందా లేక ఇంటికి వెళ్లాలని ఉందా అని బెదిరింపులకు పాల్పడుతున్నారని సదరు కింది స్థాయి సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పై విషయాలను అన్నింటినీ గమనించి ఉన్నతాధికారులు మెడికల్ ఆఫీసర్, నదరు సూపర్ వైజర్ పై సమగ్రమైన విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, సిబ్బందికి ప్రజలకు న్యాయం చేయాలని ఆస్పత్రి సిబ్బంది తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించకపోవడం సిగ్గుచేటు

- **బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర మాజీ ప్రధాన కార్యద ర్శిఎండి ముజీబ్**

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:
తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించకపోవడం వెనుక రాజకీయ భయాలున్నాయని బీజేపీ మైనార్టీ మోర్చా మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి ముజీబ్ విమర్శించారు. రజాకార్ల వారసుల పార్టీకి భయపడే కాంగ్రెస్ పార్టీ ఈ చారిత్రాత్మక దినాన్ని విస్మరిస్తోందని

ఆయన మండిపడ్డారు.సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించకపోవడంపై ఆయన ఫైర్ అయ్యారు., దేశానికి ఆగస్ట్ 15న స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, నిజాం నిరంకుశ పాలన మరియు రజాకార్ల రాక్షస కాండ నుండి తెలంగాణ ప్రజలకు పూర్తి విముక్తి లభించింది మాత్రం సెప్టెంబర్ 17నే అని, అదే తెలంగాణకు నిజమైన స్వాతంత్ర్య దినమని స్పష్టం చేశారు.కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం, రజాకార్ల వారసుల కనుసన్నల్లో నడుస్తున్న పార్టీలకు భయపడే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చడానికి వెనుకాడుతోందని ఆరోపించారు.వీరోచిత పోరాటాల స్మృతికి చిహ్నమైన ఈ చారిత్రాత్మక దినం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ఎండి ముజీబ్ ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

చరిత్ర ఎప్పుడూ క్షమించదు.. ప్రతిపక్షాల కుట్ర వల్లే సభలో గందరగోళం

సీఎం రేవంత్ రెడ్డి...

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:
తెలంగాణ శాసనసభలో రాష్ట్ర రాజకీయాలు, ప్రతిపక్షాల తీరుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. గతంలో జరిగిన తప్పులపై చర్చ జరగకుండా ప్రధాన ప్రతిపక్షం పెద్ద కుట్ర పన్నిం దని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ భూముల కబ్జా లు, ఫీజు రీయింబర్స్ మెంట్, కరువు పరిస్థితులు , గతంలో కొందరు చేసిన క్షుద్ర పూజల అంశాలు చర్చకు రాకూడదనే ఉద్దేశంతోనే ప్రతిపక్షాలు సభ మొదటి రోజే కుట్రపూరితంగా వ్యవహరించాయని సీఎం మండిపడ్డారు. "కొంతమందిని చరిత్ర ఎప్పుడూ క్షమించదు" అని ఆయన స్పష్టం చేశారు.

మహిళా సాధికారతే ధ్యేయం:

తమ ప్రభుత్వానికి ప్రతి ఆడబిడ్డ సమానమేనని, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని తెలిపారు. రాబోయే కాలంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. సభను నడిపించేందుకు అవసరమైన నిబంధనలను గత ప్రభుత్వమే రూపొందించిందని, ఆ నిబంధనల మేరకే సభాపతి ఆదేశాలు జారీ చేశారని, గేట్-3 వద్ద పోలీసులు వాటిని అమలు చేశారని వివరించారు. పార్లమెంట్‌లో రాహుల్ గాంధీ నల్ల టీషర్టు వేసుకుని వెళ్లారంటూ ప్రతిపక్షాలు మాట్లాడుతున్నాయని, లోక్‌సభలో అలాంటి నిబంధనలు లేవని, కానీ రాష్ట్ర శాసనసభలో ఎలాంటి నిబంధనలు ఉండాలో గత ప్రభుత్వమే రూపొందించిందని గుర్తుచేశారు.పోలీసులు, సభాపతిని దూషించి, అర్ధనగ్న ప్రదర్శనలు చేయడం వల్లనే ప్రతిపక్ష సభ్యులపై చర్యలు తీసుకో వాల్సి వచ్చిందన్నారు. సభాపతికి క్షమాపణ చెప్పి సమస్యలపై చర్చిస్తారని భావించినా, వారు విచక్షణ కోల్పోయి వ్యవహరించడం వల్లే సస్పెండ్ చేయాల్సి వచ్చిందని పేర్కొన్నారు. ప్రతిపక్షాలు సభకు రాలేదన్నంత మాత్రాన ప్రజా సమస్యలపై చర్చించే బాధ్యతను తమ ప్రభుత్వం విస్మరించలేదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు ధరణిపై తీవ్ర విమర్శలు - 'భూ భారతి'పై కీలక ప్రకటనలు అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధరణి పోర్టల్, భూ కుంభకోణాలు మరియు భవిష్యత్ భూ సంస్కరణలపై సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు.ధరణి పోర్టల్ పుణ్యమా అని లక్షల కోట్ల ఆస్తులు కొద్దిమంది వ్యక్తుల చేతుల్లోకి వెళ్ళాయని సీఎం రేవంత్ రెడ్డి మండిపడ్డారు. ధరణి నిర్వహణకు ఐదేళ్లకు కేవలం రూ. 58 కోట్లు అయితే, అది ఏకంగా రూ. 1,300 కోట్లకు ఎలా పెరిగిందని ప్రశ్నించారు. దీనికి బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ల్యాండ్ రికార్డ్ అప్డేట్ పేరుతో పార్ట్-ఎ, పార్ట్-బిలుగా విభజించి.. పార్ట్-బి అంతా నిషేధిత జాబితాలో (22A) పెట్టారని, దీనివల్ల 21 లక్షల 93 వేల ఎకరాలు నిషేధిత జాబితాలో చేరి రైతులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. దళారులు, దోపిడీదారులు అంతా బీఆర్ఎస్ వాళ్లేనని విమర్శించారు. అసెంబ్లీకి రావడానికి కేసీఆర్‌కు గుండెలు లేవని, ధరణి చిట్టా అంతా బయటపెడతామంటే ఆయన సభకు రావడం లేదని ఎద్దేవా చేశారు.

కాంగ్రెస్ హయాంలో భూ సంస్కరణలు - చారిత్రక నేపథ్యం ఇందిరమ్మ పాలన:

భూముల కోసం ఎర్రజెండా పోరాడితే, పేదలకు భూములు పంచిన ఘనత కాంగ్రెస్‌కే దక్కుతుం దన్నారు. సీలింగ్ యాక్ట్ తెచ్చి, పేదలకు భూ హక్కులు కల్పించింది మాజీ ప్రధాని ఇందిరాగాంధీ అని, ఆమెపై వెకిలి మాటలు మాట్లాడటం సరికాదన్నారు. కాళేశ్వరంలో ప్రాజెక్టులు విఫలమై మజ్జిగ పలచనై నప్పుడే దొర కన్ను భూమిపై పడిందని, ఆ అస్త్రమే ధరణి అని వ్యాఖ్యానించారు. రజాకర్ల సమయం తప్పిస్తే మిగిలిన నిజాం పాలనలో కాస్రా పహాని సమయంలో ఎక్కువ పేదలు ఉండేవాళ్లని, కానీ ధరణిలో ఆ కాలమే తీసేశారని ఎస్సీ, ఎస్టీ, బీసీల హక్కులను కాలరాశారని ఆరోపించారు.

'భూ భారతి', నూతన విధానాలు (2025 - 2026)

భూ భారతి: రికార్డులను సెట్ చేసి సమస్యలు పరిష్కరించడానికి 2025లో ప్రభుత్వం 'భూ భారతి'ని తెచ్చింది.

22A చట్టంపై క్లారిటీ: 22A అనేది తాము తెచ్చింది కాదని, ఉమ్మడి ఏపీలో 1999లోనే వచ్చింద ని స్పష్టం చేశారు. హైకోర్టు ఆదేశాలతో 2025లో కలెక్టర్ల నుండి జాబితా తెప్పించి పెట్టామన్నారు.

ధరణిలో 7 లక్షల చిలుకు ఎకరాలుగా ఉన్న నిషేధిత జాబితా భూములు, 2026 నాటికి 3 లక్షల పైచిలుకు తగ్గాయని వెల్లడించారు. అటవీ, అసైన్డ్, దేవాలయ భూములు మాత్రం నిషేధిత జాబితాలోనే ఉండాలని, అందులో ఒక్క ఇంచ్ కూడా లేదని స్పష్టం చేశారు.

ప్రజలకు కీలక హామీలు & నిర్ణయాలు

అర్బన్ ల్యాండ్ రెగ్యులరైజేషన్‌పై త్వరలోనే కొత్త పాలసీ తెస్తామని, రిజిస్ట్రేషన్ మరియు క్రమబద్ధీకరణ ఏకకాలంలో చేస్తామని ప్రకటించారు. వారం రోజుల్లో కొత్త గైడ్‌లైన్స్ వస్తాయి. సింగరేణి ప్రాంత సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయి ఉన్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జీవో 118 పెండింగ్ దరఖాస్తులను నిర్ణీత సమయంలో పరిష్కరి స్తామని, ఎల్బీ నగర్ పరిసర ప్రాంతాల ప్రజలకు త్వరలోనే శుభవార్త వస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ భూమిలో ఇందిరమ్మ లబ్ధిదారులకు 5 ఏళ్లు లాకింగ్ పీరియడ్ ఉంటుందని, ఆ తర్వాత అమ్ముకునే వెసులుబాటు కల్పిస్తామని చెప్పారు. రిజిస్ట్రేషన్‌తో పాటు నాలా ఫీజు కడితే వెంటనే రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామన్నారు. ప్రజలందరి సమస్యల పరిష్కారానికి ఉన్నత స్థాయి కమిటీ పనిచేస్తుందని వెల్లడించారు.

దేశం కోసం... ధర్మం కోసం...” అంటూ ప్రజలను మభ్యపెట్టడమే మోదీ ప్రభుత్వ విధానమా?

- UPIపై ఛార్జీలు ఉండవని చెప్పిన హామీలు ఏమయ్యాయి? : పి. ప్రసన్న కుమార్ శర్మ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

“దేశం కోసం... ధర్మం కోసం...” అంటూ ప్రజల ముందు గొప్ప మాటలు చెప్పే కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, ఆచరణలో మాత్రం సామాన్య ప్రజలపై, వ్యాపారులపై కొత్త కొత్త ఆర్థిక భారాలకు మార్గం సుగమం చేస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పి. ప్రసన్నకుమార్ శర్మ విమర్శించారు.UPI లావాదేవీలపై ఎలాంటి ఛార్జీలు ఉండవని కేంద్ర ప్రభుత్వం గతంలో స్పష్టం చేసిందని, పార్లమెంట్‌లో కూడా UPI వినియోగదారులపై ఎలాంటి లావాదేవీ ఛార్జీలు విధించబోమని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇచ్చారని ఆయన గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ 2026 ఆగస్టు 8న కూడా “వినియోగ దారులపై ఎలాంటి ఛార్జీలు ఉండవు” అని అధికారికంగా ప్రకటించింది. (Press Information Bureau)అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త UPI ఫ్రేమ్‌వర్క్‌లో ₹2,000కు పైబడిన నిర్దిష్ట Person-to-Merchant (P2M) లావాదే వీలపై 0.4 శాతం Merchant Discount Rate (MDR) వర్తిస్తుందని ప్రకటించింది. ₹75,000 లేదా అంతకంటే ఎక్కువ లావా దేవీలకు ఒక్కో లావాదేవీపై గరిష్ఠంగా ₹300 MDRగా నిర్ణయించారు. (Press Information Bureau)“UPIపై ఛార్జీ లేదు” అని చెప్పిన ప్రభుత్వం, ఇప్పుడు MDR పేరుతో కొత్త చార్జింగ్ వ్యవస్థను తీసుకురావడం ప్రజలకు సహజంగానే అనేక ప్రశ్నలను లేవనెత్తుతోందని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు.ప్రభుత్వం మాత్రం ఈ MDR వినియోగదారులపై నేరుగా విధించే ఛార్జీ కాదని, అది బ్యాంకులు, పేమెంట్ సర్వీస్ ప్రొవైడర్లు, UPI యాప్ ప్రొవైడర్ల మధ్య పంచుకునే వ్యవస్థాగత రుసుము అని వివరి స్తోందని ఆయన పేర్కొన్నారు. అలాగే

₹2,000 వరకు P2M లావాదేవీలు, P2P లావాదేవీలు ఉచితంగానే కొనసాగు తాయని కేంద్రం చెబుతోంది. (Press Information Bureau) అయితే “వినియోగ దారుడిపై నేరుగా ఛార్జీ లేదు” అనేది వేరే విషయం; MDR వల్ల వ్యాపారులపై ఏర్పడే అదనపు ఖర్చు చివరికి వస్తువులు, సేవల ధరలపై ప్రభావం చూపుతుందా? అనే ప్రశ్నకు ప్రభుత్వం స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉందని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు.UPIను దేశంలో డిజిటల్ చెల్లింపుల విప్లవానికి ప్రతీకగా ప్రచారం చేసిన కేంద్ర ప్రభుత్వం, అదే వ్యవస్థలో ఛార్జీలకు మార్గం ఎందుకు కల్పించాల్సి వచ్చిందో ప్రజలకు పారదర్శకంగా వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.“ప్రజలకు ఉచిత డిజిటల్ చెల్లింపుల భరోసా ఇచ్చి, ఇప్పుడు MDR వ్యవస్థను తీసుకురావడం ఎందుకు? ప్రభుత్వం ఇచ్చిన హామీలకు, ప్రస్తుతం తీసుకుంటున్న నిర్ణయాలకు మధ్య ఉన్న తేడాను ప్రజలు గమనించాలి” అని ప్రసన్నకుమార్ శర్మ అన్నారు.UPIకి సంబంధించిన ఛార్జీల విషయంలో కేంద్ర ప్రభుత్వం పూర్తి పారదర్శకతతో వ్యవహరించాలని, భవిష్యత్తులో ఈ MDR వ్యవస్థ సామాన్య ప్రజలు, చిన్న వ్యాపారులు, మధ్య తరగతి కుటుంబాలపై ఎలాంటి పరోక్ష ప్రభావం చూపుతుందో స్పష్టంగా వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజల ప్రయోజనాల విషయంలో మాటలు కాదు... పారదర్శకమైన విధానాలు, స్పష్టమైన హామీలు, బాధ్యతాయుతమైన నిర్ణయాలే అవసరం అని ప్రసన్నకుమార్ శర్మ పేర్కొన్నారు.

- “దేశం కోసం... ధర్మం కోసం...” అంటూ సామాన్యుడి జేబుపై మరో ప్రయోగం!
- ₹2,000 దాటిన కొన్ని UPI మర్చంట్ పేమెంట్లపై 0.4% MDR... “ప్రజలపై ఛార్జీ కాదు” అంటారు
- మరి చివరికి ఆ ఖర్చు ఎవరు భరిస్తారు?
- మొన్న UPI ఉచితం... నేడు MDR... రేపు ఇంకేమిటి? విశ్వగురు పాలనలో డిజిటల్ పేమెంట్‌కూ దక్షిణా తప్పదేమో!
- పి. ప్రసన్న కుమార్ శర్మ ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ

నాయి బ్రాహ్మణులకు క్షవరవృత్తుల పేటెంట్ హక్కు కల్పించాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కొమురవెల్లి రవీందర్

వెలుతురు పాల్వంచ సెప్టెంబర్ 16:

బుధవారం ఉదయం తొమ్మిది గంటలకు స్థానిక కేటీపీఎస్ బీసీ అసోసియేషన్ హాల్ నందు పాల్వంచ పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ ముప్పర్ల పుల్లారావు ఆధ్వర్యంలో వరల్డ్ బార్బర్స్ డే ఘనంగా జరిపారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ గారు విచ్చేసినారు ఈ కార్యక్రమంలో ముందుగా నాయి బ్రాహ్మణుల మూల పురుషుడు శ్రీ ధన్వంతరి వైద్య నాయి ఫోటోకు పూలమాలలు వేసి నాయకులు అందరూ కొబ్బరికాయలు కొట్టి ఘనంగా పూజలు చేసి నాయి బ్రాహ్మణ జెండాను జిల్లా గౌరవ అధ్యక్షులు కొమరవెల్లి రవీందర్ గారు ఎగురవేశారు ఈ కార్యక్రమంలో సుమారు వంద మంది నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు నాయి బ్రాహ్మణ సభ్యులను ఉద్దేశించి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గౌరవ అధ్యక్షులు కొమురవెల్లి రవీందర్ గారు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా వెనుకబడి ఉన్నారని ఇటువంటి నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం రుణాలు మరియు సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న నాయి బ్రాహ్మణుల పొట్టలు కొట్టడానికి కార్పోరేషన్ సెలూన్లు బ్యూటీ పార్లర్ షాపులు వస్తున్నాయని వీటిని అరికట్టడానికి ఎల్లప్పుడూ ప్రజలకు పుట్టుక నుండి చావు వరకు సేవ చేసే నాయి బ్రాహ్మణులకు

చౌరవృత్తిపై పేటెంట్ హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు పట్టణ అధ్యక్షులు పుల్లారావు మాట్లాడుతూ నాయి బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవాలని కోరారు ఐక్యమత్యంతో ఉండి అభివృద్ధి చెందాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారులు దేవరకొండ శ్రీనివాస్ ఉపాధ్యక్షులు జంపాల వెంకన్న మరియు కోశాధికారి సోములపల్లి బాలకృష్ణ శ్రీరాముల ఉదయ్ శ్రీరాముల ఉపేందర్ చందర్లపాటి సైదులు మురళి నేలపట్ల శ్రీను కంది శ్రీను అవదుర్తి ప్రసాద్ సిహెచ్ వెంకటేశ్వర్లు సిహెచ్ చైతన్య సింగారపు శ్రీను రాజు డి రామకృష్ణ ఉపేందర్ వీరభద్రం మణికంఠ సిహెచ్ మోహన్ ఉప్పెర్ల రాంప్రసాద్ సురేష్ విజయ్ పందు నరసింహారావు సాయి మహేష్ కృష్ణ గోపి విజయ్ రాజు అశోక్ నాగేందర్ కిరణ్ లక్ష్మణ్ జంపాల జంపన్న సాయి వంశీ ఎస్ శ్రీను సిహెచ్ రామారావు డి రామారావు వెంకన్న సైదులు పి వినయ్ సాయి బొమ్మ కంటి వెంకన్న శ్రీపతి కృష్ణ శ్రీను శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు పథకం

- నాలుగు నియోజకవర్గాలకు పాత దరఖాస్తుల బదిలీకి అవకాశం

- హౌసింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ విపి గౌతమ్

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 16,:

తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలోఅల్పదాయ వర్గాల కోసం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ సొంతింటి పథకానికి సంబంధించి 20-07-2026 తేదీన జారీ చేసిన డిమాండ్ నోటిఫికేషన్ ద్వారా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో గతంలో దరఖాస్తు చేసుకున్న వారికి మరో అవకాశం కల్పించినట్లు తెలంగాణ హౌసింగ్ బోర్డు వైస్ చైర్మన్ , హౌసింగ్ కమిషనర్ శ్రీ వి.పి. గౌతమ్, ఐఏఎస్ తెలిపారు.గతంలో 16 నియోజకవర్గాల్లో ఏదైనా ఒక నియోజకవర్గం కింద దరఖాస్తు చేసుకొని, ప్రస్తుతం కింది నాలుగు అసెంబ్లీ నియోజకవర్గాల్లో నివసిస్తున్న అభ్యర్థులు తమ పాత దరఖాస్తును ప్రస్తుతం నివసిస్తున్న నియోజకవర్గానికి బదిలీ చేసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు:

1. ఎల్‌బీ నగర్,

2. గోషామహల్

3. ముషీరాబాద్

4. చాంద్రాయణగుట్ట

అర్హులైన అభ్యర్థులు తమ పాత దరఖాస్తు వివరాలతో తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లోని కింది లింక్ ద్వారా 20-09-2026లోగా దరఖాస్తు బదిలీ కోసం అభ్యర్థించాలని శ్రీ వి.పి. గౌతమ్ సూచించారు:

దరఖాస్తు బదిలీ/స్థితి పరిశీలన లింక్:

https://tghb.telangana.gov.in/cure-status

అభ్యర్థి ప్రస్తుతం నివసిస్తున్న అసెంబ్లీ నియోజకవర్గానికి మాత్రమే దరఖాస్తు బదిలీ చేయబడుతుందని, ఈ బదిలీ నివాస ధ్రువీకరణతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పథకానికి సంబంధించిన అన్ని అర్హతలు, నిబంధనల పరిశీలనకు లోబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.ఇందుకోసం అభ్యర్థులు కొత్తగా లేదా ఒకటి కంటే ఎక్కువ దరఖాస్తులు సమర్పించరాదన్నారు. దరఖాస్తు బదిలీ చేయడం వల్ల ఇంటి

కేటాయింపుపై ఎలాంటి హక్కు ఏర్పడదని, దరఖాస్తుల పరిశీలన, అర్హత నిర్ధారణ మరియు నిర్దేశించిన కేటాయింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత మాత్రమే అర్హులైన వారికి ఇళ్ల కేటాయింపు జరుగుతుందని తెలిపారు.అభ్యర్థులు మధ్యవర్తులను ఆశ్రయించవద్దని, ఎవరికీ ఎలాంటి నగదు చెల్లించవద్దని శ్రీ వి.పి. గౌతమ్ కోరారు. అధికారిక సమాచారం తెలంగాణ హౌసింగ్ బోర్డు అధీకృత మార్గాల ద్వారా మాత్రమే తెలియజేయబడుతుందని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు https://tghb.telangana.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా తెలంగాణ హౌసింగ్ బోర్డు కాల్ సెంటర్ నంబర్ 040-24603572ను సంప్రదించవచ్చు.

ఉచిత పథకాలతో సంస్థలను దెబ్బతీయవద్దు

- ఉచిత పథకాల నిర్వహణ పేరుతో ఆర్టీసీ వంటి ప్రభుత్వ రంగ సంస్థలను ఆర్థికంగా చిన్నాభిన్నం చేయవద్దని ప్రభుత్వాన్ని హెచ్చరించిన పాయల్ శంకర్.

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

ఆర్టీసీకి బకాయిలు తక్షణమే చెల్లించాలి:

మహిళల ఉచిత ప్రయాణానికి సంబంధించి ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించాల్సిన అద్దె బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్.

రిటైర్డ్ ఉద్యోగుల పెండింగ్

బకాయిలు ₹1,000 కోట్లు:

గత 7-8 ఏళ్లుగా రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగులకు రావాల్సిన వెయ్యి కోట్ల రూపాయల బకాయిలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలి.విద్యార్థులకు అదనపు బస్సు సర్వీసులు: మహిళలకు ఉచిత రవాణా వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు, వారి కోసం అదనపు బస్సులను కేటాయించాలి.వికలాంగులకు ఉచిత ప్రయాణం అమలు చేయాలి: ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు (దివ్యాంగులకు) ఆర్టీసీలో ఉచిత

ప్రయాణ సదుపాయం వెంటనే కల్పించాలి.

సిబ్బంది ప్రవర్తనపై సోషల్ మీడియాలో అసంతృప్తి:

ఆధార్ కార్డు చూపిస్తే కండక్టర్లు సరిగ్గా స్పందించడం లేదని ప్రయాణికులు వాపోతున్నారన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తెచ్చిన ఎమ్మెల్యే.

విద్యార్థులకు అదిరిపోయే గుడ్‌న్యూస్..
ఏకంగా 13 రోజులపాటు సెలవులు.. పూర్తి షెడ్యూల్ ఇదిగో..!

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 16,:

విద్యార్థులకు గుడ్ న్యూస్ వచ్చింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న దసర సెలవుల ప్రకటన వచ్చేసింది. వచ్చే నెల ఏకంగా 13 రోజులపాటు హాలీడేస్ రానున్నాయి. ఈమేరకు తెలంగాణ విద్యాశాఖ కీలక సమాచారం అందించింది. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు స్కూల్స్ లో చదువుతోన్న విద్యార్థులకు సమ్మేటివ్ అసెస్మెంట్-1 పరీక్షల తేదీలతోపాటు సెలవుల షెడ్యూల్ వివరాలు వెల్లడించింది. అక్టోబర్ 1 నుంచి అక్టోబర్ 9 వరకు ఈ పరీక్షలను నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖ విడుదల చేసిన తాజా షెడ్యూల్ ప్రకారం వేర్వేరు తరగతులకు ప్రత్యేక సమయాలను కేటాయించారు. ఒకటి నుంచి 5వ తరగతి వారికి ఉదయం 9.30 గంటల మొదలు మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. అప్పర్ ప్రైమరీ స్కూల్ విద్యార్థుల విషయానికి వస్తే తరగతుల వారీగా షెడ్యూల్ మార్పులు ఉన్నాయి. 6 నుంచి 8వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. ఇక 7వ తరగతి (Class 7) చదువుతున్న వారికి మధ్యాహ్నం వేళ పరీక్షలు జరగనున్నాయి. వీళ్లకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. తొమ్మిదో తరగతి (Class 9) విద్యార్థులకు మధ్యాహ్నం 1.15 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక 10వ తరగతి విద్యార్థులకు ఉదయం 9.15 గంటల నుంచి మధ్యాహ్నం 12.15

గంటల వరకు ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు.

బతుకమ్మ, దసరా సెలవులు..

పరీక్షలు పూర్తికాగానే విద్యార్థులకు దసరా పండుగ సెలవులు ప్రారంభం కానున్నాయి. అక్టోబర్ 10 నుంచి అక్టోబర్ 22 వరకు దసరా సెలవులు (Dasara Holidays) ఉండనున్నాయి. బతుకమ్మతోపాటు దసరా కలిసి రావడంతో మొత్తంగా 12 రోజుల పాటు సెలవులు కేటాయిం చారు. పండుగ సెలవులు ముగిసిన వెంటనే పాఠశాలలు 23 నుంచి యథావిధిగా పునఃప్రారంభమవుతాయి.

ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేలా ప్రోత్సహించండి...

ప్రోత్సహించాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆ దేశ ప్రతినిధుల బృందాన్ని కోరారు. సెమీకండక్టర్ రంగంలో సింగపూర్‌కు ఉన్న సాంకేతిక, పారిశ్రామిక అనుభవాన్ని తెలంగాణతో అనుసంధానించి.. రాష్ట్రంలో ఫ్యాబ్ పరిశ్రమలతో పాటు అనుబంధ పరిశ్రమలు, సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేసేలా సింగపూర్ కంపెనీల భాగస్వామ్యాన్ని మరింత పెంచేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖకు చెందిన ఎనర్జీ అండ్ ట్రేడ్ శాశ్వత కార్యదర్శి ఆగస్టిన్ లీ నేతృత్వంలోని ఆ దేశ ఉన్నతస్థాయి ప్రతినిధుల బృందం బుధవారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో మంత్రి శ్రీధర్‌బాబుతో సమావేశమైంది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు... అంతర్జాతీయ భాగస్వామ్యాల ద్వారా తెలంగాణను ‘గ్లోబల్ ఇన్వెస్ట్ మెంట్ హబ్’గా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున తీసుకుంటున్న చర్యలను వివరించారు. హై వాల్యూ ఇండస్ట్రీస్, ఆర్ అండ్ డీ, టెక్నాలజీ ఆధారిత పరిశ్రమలకు అవసరమైన ఎకోసిస్టమ్‌ను రాష్ట్రంలో అభివృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామన్నారు. ఐటీ/ఐటీఈఎస్, ఎమర్జింగ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు, ఎలక్ట్రానిక్స్, అడ్వాన్స్‌డ్ మ్యానుఫ్యాక్చరింగ్, లైఫ్‌సైన్సెస్, బయోటెక్నాలజీ, ఏరోస్పేస్, గ్రీన్ టెక్నాలజీ, రెన్యూవబుల్ ఎనర్జీ, లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్, అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఆర్ అండ్ డీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఇన్నోవేషన్ తదితర రంగాల్లో తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్ కంపెనీలకు విస్తృత అవకాశాలున్నాయన్నాయని పేర్కొన్నారు. ఆ మేరకు తెలంగాణలో ఉన్న అనుకూలతలు, అవకాశాలపై అవగాహన కల్పించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో నిర్వహించనున్న ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2026’లో సింగపూర్ ప్రభుత్వం, ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొనేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టీజీఐఐసీ ఎండీ శశాంక, సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ సీనియర్ డైరెక్టర్ డా.ఫ్రాన్సిస్ చోంగ్, ఇండియా డైరెక్టరేట్ డైరెక్టర్ జీన్ యీ, సౌత్ ఏషియా ఎంటర్ ప్రైజ్ డైరెక్టర్ ఆట్రీ టూన్ తదితరులు పాల్గొన్నారు.

22-A భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

- పేదల భూములకు తాళం వేస్తారా?: టీడీపీ నేతలు

సూర్యాపేట వెలుతురు సెప్టెంబర్ 16,:

తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు 22-A నిషేధిత భూములు, భూదాన్ భూములు, సీలింగ్ భూములు, మిగులు భూముల సమస్యలకు పరిష్కారం కోరుతూ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఉదయం 11 గంటలకు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ ఎదుట సూర్యాపేట హుజూర్నగర్ కోదాడ తుంగతుర్తి నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్‌కు అందజేశారు.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ ,తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జిలు నాతాల రామ్‌రెడ్డి, మండవ వెంకటేశ్వర్లు గౌడ్, ఓరుగంటి ప్రభాకర్ ఆకారపు రమేష్ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ముత్తినేని సైదేశ్వర రావు లు మాట్లాడుతూ “22-A పేరుతో పేదల భూములకు తాళం వేస్తారా?” అని ప్రశ్నించారు.తెలంగాణలో గత ప్రభుత్వం, ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వం సైతం 22-A నిబంధన పేరుతో సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యాయని వారు విమర్శించారు.

నిరుపేద కుటుంబాలు జీవితకాలం కష్టపడి సంపాదించిన కొద్దిపాటి భూమే వారి భవిష్యత్తుకు ఆధారమని పేర్కొన్నారు..అదేవిధంగా భూదాన్ భూములు, సీలింగ్ భూములు, మిగులు భూములకు సంబంధిం చిన పూర్తి వివరాలను బహిరంగంగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు.

భూ సమస్యల పరిష్కారానికి పారదర్శకమైన విధానాన్ని రూపొందించి, అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాజీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ముత్తినేని శైదేశ్వరరావు, తుంగతుర్తి నియోజకవర్గ నాయకులు ఆకారపు రమేష్, నల్గొండ పార్లమెంటు ప్రధాన కార్యదర్శి ధరావత్ వెంకన్న నాయక్, శెట్టిపల్లి సైదులు, కారింగుల సైదమ్మ, వీరాచారి, కోదాడ నియోజకవర్గ నాయకులు కట్ట సతీష్, కోదాటి గురవయ్య, సాతులూరి గురవయ్య, సంపేట బాలకృష్ణ అన్ని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కరీంనగర్ ప్రజలకు శుభవార్త

- మరో వారం రోజుల్లో డంపింగ్ యార్డ్ పనులకు టెండర్ షురూ...
- యూసీఎఫ్ నుండి మరో రూ.80 కోట్లను వెచ్చిస్తాం
- మొత్తం రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులతో కరీంనగర్ ను అభివృద్ధి చేస్తాం
- గల్లీగల్లీలో రోడ్లు, డ్రెయిన్లు నిర్మిస్తాం
- అభివృద్ధిలో కరీంనగర్ కార్పొరేషన్ ను అగ్రగామిగా తీర్చిదిద్దుతాం
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి
- కరీంనగర్ లోని 13, 42, 49 డివిజన్లలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన కేంద్ర మంత్రి

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

కరీంనగర్ ప్రజలకు శుభవార్త. డంపింగ్ యార్డ్ పనులకు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ శ్రీకారం చుట్టింది. స్వచ్ఛ భారత్ స్కీం నిధుల్లో భాగంగా రూ.16 కోట్లతో చేపట్టిన డంపింగ్ యార్డు పనులకు మరో వారం రోజుల్లో టెండర్ ప్రక్రియను ప్రారంభించనున్నారు. కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావులతో కలిసి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఈ విషయాన్ని ప్రకటించారు. డంపింగ్ యార్డ్ కు సంబంధించి పనులను వేగవంతం చేస్తామన్నారు. అర్బన్ ఛాలెంజ్ ఫండ్ (యూసీఎఫ్) కింద రూ.840 కోట్లు మంజూరయ్యాయని, అందులో భాగంగా మరో రూ.80 కోట్లను డంపింగ్ యార్డ్ పనులకు వెచ్చించనున్నట్లు తెలిపారు.బుధవారం రోజున మధ్యాహ్నం కరీంనగర్ 42వ డివిజన్ లోని భగత్ నగర్ మమత థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను ప్రారంభించారు. అనంతరం సమీపంలోని పొలాడి ఆనందరావు అపార్ట్ మెంట్ గల్లీలో 50 లక్షల రూపాయల Uidf నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కరీంనగర్ 49వ డివిజన్ లోని భాగ్యనగర్ బాలాజీ సూపర్ మార్కెట్ సమీపంలో రూ.50 లక్షల యూఐడిఎఫ్ నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. డివిజన్ లోని పోచమ్మ కమాన్ సమీపంలో రూ.10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేశారు. స్థానిక శ్రీ గాయత్రి అసోయేషన్ ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని దర్శించుకున్నారు.అక్కడి నుండి కరీంనగర్ 13వ డివిజన్ లోని శివనగర్ బైపాస్ రోడ్ సమీపంలోని లారెల్ (Lau-real) స్కూల్ వద్ద కు వెళ్లారు. రూ.75 లక్షల యూఐడీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, డ్రెయిన్ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు భగత్ నగర్ లో కేంద్ర మంత్రి మీడియాతో మాట్లాడారు. ఏమన్నారంటే... యూఐడీఎఫ్ స్కీంలో భాగంగా రూ.50 కోట్ల నిధులతో కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో రోడ్లు, డ్రెయిన్ అభివృద్ధి పనులను ప్రారంభించుకుంటున్నాం. అందులో భాగంగా ఈరోజు 13, 42, 49 డివిజన్లలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉంది. పనిచేయని కాంట్రాక్టర్లకు నోటీసులిస్తున్నాం. ఈ విషయంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ తగిన చర్యలు తీసుకుంటుంది. కరీంనగర్ లోని ప్రతి డివిజన్ లో ఓపెన్ జిమ్ లను ఏర్పాటు చేస్తున్నాం. గల్లీగల్లీలో సీసీ రోడ్లు, డ్రెయిన్ పనులను పూర్తి చేస్తాం. ఇవేగాకుండా రాష్ట్ర ప్రతిపాదనల మేరకు కేంద్రం రూ.840 కోట్ల యూసీఎఫ్ నిధులు మంజూరయ్యాయి. త్వరలో ఆ పనులు కూడా ప్రారంభం కాబోతున్నాయి.మరో శుభవార్త ఏమిటంటే....వారం రోజుల్లో డంపింగ్ యార్డ్ పనులకు సంబంధించి రూ.16 కోట్ల స్వచ్ఛ భారత్ నిధులతో టెండర్ ప్రక్రియ ప్రారంభం కాబోతోంది. యూసీఎఫ్ నిధుల నుండి మరో రూ.80 కోట్లను సైతం డంపింగ్ యార్డ్ పనుల కోసం వెచ్చించబోతున్నాం.

బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులను సస్పెండ్ చేయాలి

- అసెంబ్లీ స్పీకర్‌కు ఇందిరాశోభన్ ఫిర్యాదు

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

తెలంగాణ అసెంబ్లీ ప్రాంగణంలో మహిళా పోలీసుల పట్ల అసభ్యంగా ప్రవర్తించడమే కాకుండా, శాసనసభాపతిగా ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్‌ను, ఆయన మాతృమూర్తిని దూషించిన బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులపై కఠిన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు ఇందిరాశోభన్ డిమాండ్ చేశారు. అవసరమైతే వారిని అసెంబ్లీ నుంచి సస్పెండ్ చేయాలని కోరుతూ బుధవారం స్పీకర్‌కు ఆమె ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.ఈనెల 7న శాసనసభ సమావేశాల సందర్భంగా కొందరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అసెంబ్లీ ప్రాంగణంలో నిరసన తెలుపు తూ సభ్యసమాజం తలదించుకునేలా ప్రవర్తించారని ఇందిరాశోభన్ మండిపడ్డారు. విధి నిర్వహ ణలో ఉన్న మహిళా పోలీసుల ముందే తమ షర్టులు విప్పేసి, అర్ధనగ్నంగా ప్రదర్శనకు దిగారని, అలాగే ఇతర పోలీసు అధికారుల కాలర్లు పట్టుకుని దాడికి యత్నించారని ఆమె తీవ్రంగా ఆరోపిం చారు. చట్టాలు చేసే చట్టసభల సభ్యులే ఇలా బరితె గించి ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని, ఇది పని ప్రదేశంలో మహిళలకు కల్పించాల్సిన భద్రతను, ఆర్టికల్ 14, 15, 21 హక్కులను కాలరాయడమేనని ఆమె విమర్శించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను సైతం అకారణంగా దూషించడంపై ఆమె విచారం వ్యక్తం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో జరిగిన ఈ హేయమైన ఘటనపై సీసీటీవీ ఫుటేజీల ఆధారంగా వెంటనే సమగ్ర విచారణ జరిపించాలని స్పీకర్ ను ఇందిరాశోభన్ కోరారు. చట్టసభల గౌరవాన్ని మంటగలిపిన సదరు ఎమ్మెల్యేలపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని, వారిని తక్షణమే శాసనసభ నుంచి సస్పెండ్ చేయాలన్నారు. స్పీకర్‌ను, ఆయన మాతృమూర్తిని దూషించిన ఎమ్మెల్సీలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వారిని శాసన మండలి నుంచి బర్తరఫ్ చేసేలా మండలి చైర్మన్‌కు సిఫార్సు చేయాలని ఇందిరాశోభన్ కోరారు. అలాగే, బాధిత మహిళా పోలీసులకు, విధి నిర్వహణలో ఉన్న అధికారులకు, అలాగే స్పీకర్ కుటుంబానికి సదరు బీఆర్ఎస్ నేతలు బేషరతుగా బహిరంగ క్షమాపణలు చెప్పేలా ఆదేశాలు జారీ చేయాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ పార్టీలకు, పోలీసు విభాగానికి స్పష్టమైన మార్గదర్శకాలను జారీ చేయాలన్నారు. మహిళలను పూజించే సంస్కృతి మనదని, ఇలాంటి ఘటనలు ఆ సంస్కృతికి మాయని మచ్చగా మిగులుతాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల గౌరవాన్ని, చట్టసభల పవిత్రతను కాపాడేందుకు స్పీకర్ తక్షణమే జోక్యం చేసుకోవాలని ఇందిరాశోభన్ కోరారు. స్పీకర్ ను కలిసిన వాళ్లలో కాంగ్రెస్ నాయకులు జోత్స్న, రజిని తదితరులు ఉన్నారు.

సిర్పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘాలతో మంత్రి వివేక్ వెంకటస్వామి భేటీ

- కార్మిక సంఘాల ఎన్నికల ప్రక్రియ ప్రారంభిస్తామని హామీ

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 16:

సిర్పూర్ పేపర్ మిల్లు కార్మిక సంఘాల ప్రతినిధులతో సచివాలయంలో శక్తి, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సమావేశమయ్యారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ దండే విఠల్, బీజేపీ ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబుతో పాటు 10 కార్మిక సంఘాల నాయకులు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్మిక సంఘాల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన ప్రక్రియను ప్రారంభిస్తామని మంత్రి హామీ ఇచ్చారు. పేపర్ మిల్లు కార్మికులకు సంబంధించిన న్యాయపరమైన అంశాలపై అడ్వకేట్ జనరల్ ద్వారా కేసును సమర్థవంతంగా వాదించి, పెండింగ్ లో ఉన్న అంశాల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.క్యాంటీన్ ఏర్పాటు నిబంధనలను ఉల్లంఘిస్తున్న అంశంపై ఫ్యాక్టరీస్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు ఫ్యాక్టరీస్ డైరెక్టర్ నోటీసు జారీ చేయాలని మంత్రి ఆదేశిం చారు. సిర్పూర్‌లో ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు అంశంపై కార్మిక సంఘాలు ఇచ్చిన వినతిపత్రాన్ని పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే సిర్పూర్‌లో ఏటీసీ ఏర్పాటు అంశాన్ని పరిశీలిస్తామని చెప్పారు. లేబర్ వెల్ఫేర్ సెంటర్‌కు సంబంధించిన స్థలాల్లో ఉన్న ఆక్రమణలను తొలగించి, భవిష్యత్తులో ఆక్రమణలు జరగకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. కార్మికుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని

మంత్రి వివేక్ వెంకటస్వామి హామీ ఇచ్చారు.

పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్యే

- ప్రభుత్వ పాఠశాలల బలోపేతమే లక్ష్యం
- విద్యార్థుల ఆకలిని తరిమి.. అక్షరానికి అండగా నిలవడమే ధ్యేయం
- రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.
- కరీంనగర్‌లో రూ.8 కోట్లతో భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభం
- 49,025 మంది విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. విద్యార్థులు ఉదయం ఆకలితో తరగతి గదులకు రాకుండా.. వారికి నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించి ఆకలిని తరిమి అక్షరానికి అండగా నిలవడమే స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమం ఉద్దేశమని పేర్కొన్నారు.కరీంనగర్ మార్కెట్‌యార్డులో తెలంగాణ ప్రభుత్వం, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా కలిసి సుమారు రూ.8 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన భారీ సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌ను బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రాతో కలిసి ప్రారంభించారు. అనంతరం కిచెన్‌లో ఏర్పాటు చేసిన అధునాతన సాంకేతిక పరికరాలను పరిశీలించారు.

విద్యే.. పిల్లలకు గొప్ప ఆస్తి

ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. గతంలో విద్యార్థుల ఎదుగుదలకు భూములు, నిధులు వంటి ఆస్తులు ఉండేవని, ఇప్పుడు పిల్లలకు ప్రభుత్వం ఇవ్వగలిగే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు. ఇటీవల జరిగిన సిప్ సర్వేలో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలను పరిశీలించినప్పుడు ఉన్నత చదువులు చదివిన కుటుంబాలే మెరుగైన స్థాయిలో ఉన్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రస్తావించారు. అందుకే ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అనేక మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులను అందుబాటులో ఉంచుతున్నామని, ఇప్పుడు విద్యార్థులకు ఉదయమే నాణ్యమైన అల్పాహారం అందించే కార్యక్రమాన్ని కూడా చేపట్టామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తల్లిదండ్రులు మద్దతు ఇవ్వాలని కోరారు.

ఆకలితో చదువుకు ఆటంకం ఉండొద్దు

ఆకలితో ఉన్న పిల్లవాడు చదువుపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టలేడని మంత్రి అన్నారు. విద్యార్థులకు ఉదయమే పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఏకాగ్రత, జ్ఞానాత్మక సామర్థ్యం, తరగతి గది భాగస్వామ్యం మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విద్యార్థుల హాజరు, సమయపాలన, విద్యా పనితీరు మెరుగుపడేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని తెలిపారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు, ముఖ్యంగా ఉదయమే ఉపాధి కోసం వెళ్లే తల్లిదండ్రులకు ఈ కార్యక్రమం ఆర్థికంగా, సమయ పరంగా ఉపశమనం కల్పిస్తుందని అన్నారు. ఉపాధ్యాయులు వంట, ఆహార నిర్వహణ బాధ్యతల నుంచి విముక్తి పొంది బోధనపై పూర్తిస్థాయిలో దృష్టి పెట్టేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు.

కరీంనగర్‌లో 49,025 మందికి అల్పాహారం

కరీంనగర్‌లో సుమారు రూ.8 కోట్లతో ఏర్పాటు చేసిన ఈ సెంట్రలైజ్డ్ కిచెన్‌కు రోజుకు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించే సామర్థ్యం ఉందని మంత్రి తెలిపారు. 17 మండలాల్లోని 669 ప్రభుత్వ పాఠశాలలు, 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు ఈ బ్రేక్‌ఫాస్ట్ సేవలు అందుతాయని చెప్పారు. మొత్తం

49,025 మంది విద్యార్థులు ప్రతిరోజూ ప్రయోజనం పొందుతారని వివరించారు. కరీంనగర్, హుస్నాబాద్, చొప్పదండి, మానకొండూర్ నియోజకవర్గాల విద్యార్థులకు ఈ కిచెన్ ద్వారా అల్పాహారం అందుతుందని తెలిపారు. నియోజకవర్గాల వారీగా హుస్నాబాద్‌లో 16,544 మంది, మానకొండూర్‌లో 8,645 మంది, చొప్పదండిలో 7,481 మంది, కరీంనగర్‌లో 16,355 మంది విద్యార్థులు లబ్ధి పొందుతారని చెప్పారు. రాష్ట్రంలో ఇది ఆరవ కమ్యూనిటీ కిచెన్ అని మంత్రి తెలిపారు. ఇక్కడి నుంచి 17 మండలాల్లో దాదాపు 50 వేల మంది విద్యార్థులకు అల్పాహారం పంపిణీ జరుగుతుందని చెప్పారు.

అధునాతన యంత్రాలతో ఆహార తయారీ

కిచెన్‌లో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఇడ్లీ, దోశ, పూరీ, బోండా, సాంబార్ తయారు చేసే మిషన్లు ఏర్పాటు చేశారని మంత్రి తెలిపారు. పాత్రలు శుభ్రం చేసే మిషన్లు, పాల కేంద్రం, ఆహార పదార్థాల టెస్టింగ్ ల్యాబ్, కూరగాయలు కట్ చేసే మిషన్లు, కూరగాయలు కడిగే మిషన్లు, చట్నీ పౌడర్ తయారీ మిషన్లు కూడా ఏర్పాటు చేశారని చెప్పారు. వాటి పనితీరును స్వయంగా పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులకు ఒకే విధమైన నాణ్యతతో, పరిశుభ్రంగా అల్పాహారం అందించడమే కేంద్రీకృత వంటశాలల ఉద్దేశమని మంత్రి తెలిపారు. ఆహార భద్రత, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ISO స్థాయి ప్రమాణాలను పాటించేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. థర్మల్ ఇన్సులేటెడ్ వాహనాల ద్వారా పాఠశాలలకు సకాలంలో అల్పాహారం తరలిస్తామని తెలిపారు. విద్యార్థులకు ఇష్టమైన, సాధారణంగా ఇళ్లలో తినే ఆహార పదార్థాలతో మెనూ రూపొందించామని, మెనూ రూపకల్పనలో NIN సహకారం తీసుకున్నామని చెప్పారు.

వారంలో ఆరు రకాల అల్పాహారం

సోమవారం ఇడ్లీ–సాంబార్, మంగళవారం పూరీ–ఆలూ కుర్మా, బుధవారం దోశ–చట్నీ, గురువారం ఉప్మా–చట్నీ, శుక్రవారం మిల్లెట్ ఇడ్లీ–సాంబార్, శనివారం బోండా–చట్నీ అందిస్తామని మంత్రి వివరించారు. రోజు విడిచి రోజు విద్యార్థులకు పాలు కూడా అందిస్తామని తెలిపారు.

కోడంగల్‌లో పైలట్ ప్రాజెక్ట్..

2024 డిసెంబర్‌లో కోడంగల్‌లో స్కూల్ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించామని మంత్రి తెలిపారు. అక్కడ విద్యార్థుల హాజరు 75 శాతం నుంచి 90 శాతానికి పెరిగినట్లు గుర్తించామని చెప్పారు. విద్యార్థుల్లో ఏకాగ్రత, తరగతి గది భాగస్వామ్యం, సమయపాలన మెరుగుపడినట్లు, ఆలస్యంగా పాఠశాలకు వచ్చే విద్యార్థుల సంఖ్య తగ్గినట్లు తెలిపారు. కోడంగల్‌లో అత్యుత్తమ ఫలితాలతో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాన్ని విస్తరిస్తున్నామని చెప్పారు.

రాష్ట్రవ్యాప్తంగా 17.72 లక్షల మంది విద్యార్థులకు

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 17,72,291 మంది విద్యార్థులకు ప్రయోజనం కల్పించేలా స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని విస్తరించే ప్రతిపాదనలు ఉన్నాయని మంత్రి తెలిపారు. 23,106 ప్రభుత్వ పాఠశాలలను కార్యక్రమం పరిధిలోకి తీసుకురానున్నామని చెప్పారు. 31 జిల్లాల్లో 31 కేంద్రీకృత మెగా/కమ్యూనిటీ కిచెన్లు ఏర్పాటు చేసే ప్రణాళిక ఉందని, వీటి కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు రూ.245 కోట్ల వ్యయం అంచనా వేసినట్లు తెలిపారు. అల్పాహారం పంపిణీకి సుమారు 1,400 వాహనాలు, 5,000 మంది సిబ్బంది అవసరమవుతారని చెప్పారు. కేంద్రీకృత వంటశాలల ద్వారా సుమారు 15,000 ప్రత్యక్ష, 10,000 పరోక్ష ఉద్యోగ అవకాశాలు కల్పించే అవకాశం ఉందన్నారు.

హరే కృష్ణ మూవ్‌మెంట్‌కు ధన్యవాదాలు

స్కూల్ బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమంలో ఇంప్లిమెంటేషన్ పార్ట్‌నర్‌గా వ్యవహరిస్తున్న హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ప్రపంచవ్యాప్తంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం CSR నిధుల కింద సంస్థకు సహకరిస్తోందన్నారు. విద్యార్థులకు నాణ్యమైన అల్పాహారం అందించే కార్యక్రమంలో భాగస్వామిగా నిలిచినందుకు తెలంగాణ ప్రభుత్వం తరఫున ఫౌండేషన్‌కు ధన్యవాదాలు తెలిపారు.గతంలో తాను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలో ఇదే ఫౌండేషన్ ద్వారా కరీంనగర్‌లో ఆలయం నిర్మించాలని అనుకున్నామని, ఆ అంశం ప్రస్తుతం పెండింగ్‌లో ఉందని చెప్పారు. మళ్లీ ఫౌండేషన్‌తో కలిసి ఆ దిశగా ముందుకు వెళ్లే ప్రయత్నం చేస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఇందిరమ్మ క్యాంటీ న్లను కూడా హరే కృష్ణ మూవ్‌మెంట్ నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి విజిలెన్స్ విచారణ పూర్తయిందని, కళాశాలలకు రావాల్సిన బకాయిలను విడుదల చేస్తున్నామని మంత్రి తెలిపారు.

విద్యార్థులతో కలిసి అల్పాహారం

సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విద్యార్థులకు స్వయంగా అల్పాహారం వడ్డించి వారితో కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. అనంతరం కిచెన్‌లోని వివిధ విభాగాలను పరిశీలించి వాటి పనితీరు, ఆహార తయారీ, పరిశుభ్రత, నాణ్యత ప్రమాణాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ అశ్వినీ తానాజీ వాకడే, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, హరే కృష్ణ మూవ్‌మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కౌంటియా దాస స్వామీజీ, కరీంనగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నరసన్న, ఆర్టీఏ మెంబర్ పడాల రాహుల్, కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

దివ్యాంగుల డిమాండ్లు న్యాయమైనవే

- న్యాయమైన డిమాండ్ల సాధనకు ఆందోళన చేస్తే అడ్డుకుంటారా?
- దివ్యాంగులను పిలిచి మాట్లాడాలనే సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా?
- దివ్యాంగుల పెన్షన్ ను రూ.6 వేలకు పెంచుతామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టింది కాంగ్రెస్సే కదా
- అధికారంలోకి వచ్చి 33 నెలలైనా ఎందుకు అమలు చేయడం లేదు
- దివ్యాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను భర్తీ చేస్తామని ఇచ్చిన ఎన్నికల హామీ ఏమైంది?
- దివ్యాంగులకు ష్యూరిటీ లేకుండా రూ.5 లక్షల రుణం ఇస్తామని ఇచ్చిన హామీని గాలికొదిలేస్తారా?
- 2016 దివ్యాంగుల చట్టాన్ని రాష్ట్రంలో పూర్తిస్థాయిలో ఎందుకు అమలు చేయడం లేదు
- కాంగ్రెస్ అన్ని వర్గాలను దారుణంగా మోసం చేసింది
- దివ్యాంగులను సైతం కాంగ్రెస్ మోసం చేయడం సిగ్గు చేటు
- తక్షణమే దివ్యాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయండి
- శాసనసభలోనైనా దివ్యాంగుల తోపాటు ఎన్నికల మేనిఫెస్టో హామీలపై చర్చించాలి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

ఉక్కుమనిషి సర్దార్ పటేల్ సంకల్పమే లేకుంటే నేడు భారత దేశంలో తెలంగాణ ఉండేదా?

- నిజాం నవాబు మెడలు వంచి సరెండర్ చేయించిన ఘనత సర్దార్ పటేల్ దే!
- చరిత్ర పునాదులపైనే ఉజ్వల భవిష్యత్తు - భావితరాలకు పోరాట వీరుల త్యాగాలు తెలియాలి.
- సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో హైదరాబాద్ విమోచన దినోత్సవం ఫొటో ఎగ్జిబిషన్ లో విద్యార్థులతో ముచ్చటించిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు.

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

భగత్ సింగ్, ఝాన్సీ లక్ష్మీబాయి పేర్లు వింటే యువతరం నరనరాల్లో దేశభక్తి ఉప్పొంగుతుంది.. అదే స్థాయిలో ఉక్కుమనిషి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ త్యాగాన్ని, ధైర్యాన్ని కూడా భావితరాలు స్మరించుకోవాలి. నాడు పటేల్ చూపిన తెగువే లేకపోతే నేడు తెలంగాణ భారత యూనియన్‌లో ఉండేది కాదని బీజేపీ తెలంగాణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు స్పష్టం చేశారు. తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన చారిత్రక ఫొటో ఎగ్జిబిషన్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన విద్యార్థులతో కలిసి ప్రదర్శనను వీక్షించిన ఆయన, నిజాం నిరంకుశ పాలనపై సాగిన వీరోచిత పోరాట ఘట్టాలను స్వయంగా పిల్లలకు వివరించారు.ఈ సందర్భంగా.. రాంచందర్ రావు మాట్లాడుతూ.. దేశమంతటికీ 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వస్తే, హైదరాబాద్ సంస్థానానికి మాత్రం దాదాపు పదమూడు నెలల తర్వాత 1948 సెప్టెంబరు 17న స్వేచ్ఛ లభించిందని గుర్తుచేశారు. భారతదేశంలో కలవబోనంటూ మొండికేసిన నిజాం నవాబు దురహంకారాన్ని సర్దార్ పటేల్ చేపట్టిన 'ఆపరేషన్ పోలో'తో తుత్తునియలు చేసి, నిజాంను పటేల్ ముందు మోకరిల్లేలా చేశారని అన్నారు. ఆ చారిత్రక లొంగుబాటు దృశ్యాలను ఈ ఎగ్జిబిషన్ కళ్లకు కడుతోందని పేర్కొన్నారు.నిజాం అణచివేతకు వ్యతిరేకంగా కొమురం భీం, రాంజీ గోండు, వందేమాతరం రామచంద్రరావు, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు వంటి ఎందరో యోధులు పోరాటం కొనసాగించారని కొనియాడారు. నాడు పోరాట యోధులను కదనరంగంలో నడిపించిన మహత్తర మంత్రం 'వందేమాతరం' అని, ఆ గీతాన్ని నేటి బాలలంతా సంపూర్ణంగా నేర్చుకుని, గర్వంగా ఆలపించాలని పిలుపునిచ్చారు. మన భవిష్యత్తు చరిత్ర పునాదులపైనే నిలబడుతుందని, అందుకే తెలంగాణలో ఆగస్టు 15, సెప్టెంబరు 17 తేదీల్లో రెండుసార్లు గర్వంగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పిస్తున్నామని తెలిపారు.అలాగే, రేపు (సెప్టెంబరు 17న) ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రజలంతా తమ ఇళ్ల ముందు దీపాలు వెలిగించాలని శ్రీ రాంచందర్ రావు గారు పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లుతూ, దేశాన్ని 'వికసిత్ భారత్' వైపు నడిపించే సంకల్పానికి ప్రతి ఒక్కరూ మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు.

షహనాజ్ బేగంకు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

హైదరాబాద్ లోని సనత్ నగర్, డీఎస్‌ఎం కాలనీకి చెందిన షహనాజ్ బేగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి పీ హెచ్ డీ పట్టాను అందుకున్నారు. ఓయూ క్యాంపస్ లోని ఠాగూర్ ఆడిటోరియంలో, రాష్ట్ర గవర్నర్ మరియు ఓయూ ఛాన్సలర్ శివ్ ప్రతాప్ శుక్లా అధ్యక్షతన జరిగిన 85వ స్నాతకోత్సవ సభలో, ఓయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం చేతుల మీదుగా ఆమె డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఫతే నగర్ నివాసి మహ్మద్ హుస్సేన్, ఖాజాబీల కూతురైనా షహనాజ్ బేగం, వారి ప్రోత్సాహంతో బాల్యం నుండే విద్యలో తన ప్రతిభను చూపుతూ వచ్చారు. గజ్వేల్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది ఖాజా విజారత్ అలీతో ఆమె వివాహం జరిగింది. ఆ తర్వాత కూడా మరింత పట్టుదలతో, తన భర్త ప్రోత్సాహంతో ఉన్నత విద్యలో షహనాజ్ బేగం తన సత్తాను చాటి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, డేటా సెక్యూరిటీ యూసింగ్ హోమోమార్ఫిక్ ఎన్క్రిప్షన్ లో డాక్టరేట్ సాధించారు. షహనాజ్ బేగం డాక్టరేట్ పట్టాను పొందడం పట్ల ఆమె కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు, కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

ఉద్యాన పంటల విస్తరణకు ప్రభుత్వం పెద్దపీట

- ఈ ఏడాది అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటల సాగు లక్ష్యం
- ఆయిల్‌పామ్‌కు ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు
- ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.24,025 ధర
- ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్లతో కార్యాచరణ
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 16:

రాష్ట్రంలో వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు పంటల వైవిధ్యీకరణలో భాగంగా ఉద్యాన పంటల సాగును పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత–జౌళి శాఖల మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. బుధవారం శాసనసభలో ఉద్యాన పంటలు, ఆయిల్‌పామ్ సాగుకు సంబంధించి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిచ్చారు.2026–27 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రంలో వివిధ పథకాల కింద అదనంగా 2 లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలను సాగులోకి తీసుకురావాలని ప్రభుత్వం ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. పండ్లు, కూరగాయలు, ఆయిల్‌పామ్ తదితర పంటల వైపు రైతులను మళ్లించేందుకు అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.ఉద్యాన పంటల సాగు విస్తరణకు అవసరమైన మొక్కలు, ఎరువులు, మల్చింగ్, షేడ్‌నెట్, ఫామ్‌పాండ్లు, శీతల గిడ్డంగులు, శాశ్వత పందిళ్లు, బిందు, తుంపర సేద్యం వంటి సదుపాయాలను నిబంధనల ప్రకారం 40 శాతం నుంచి 90 శాతం వరకు రాయితీపై అందిస్తున్నామని మంత్రి వెల్లడించారు. 2026–27లో మొక్కలు, మల్చింగ్, షేడ్‌నెట్, కోత అనంతర నిర్వహణ సదుపాయాలు, శీతల గిడ్డంగులు, ఉద్యాన యాంత్రీకరణ, శాశ్వత పందిళ్ల కోసం రూ.150 కోట్లు, బిందు, తుంపర సేద్యం కోసం రూ.243 కోట్లు, ఆయిల్‌పామ్ అభివృద్ధికి రూ.261 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.

3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు...

రాష్ట్రంలో ప్రస్తుతం 88,282 మంది రైతులు 3.20 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేస్తున్నారని మంత్రి తెలిపారు. NMEO-OP పథకం కింద 2021–22 నుంచి ఇప్పటి వరకు 2.74 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు చేపట్టి తెలంగాణ దేశంలో అగ్రస్థానంలో నిలిచిందన్నారు. 2023 డిసెంబర్ నుంచి 1.37 లక్షల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగును విస్తరించామని చెప్పారు. 2026–27 సంవత్సరానికి 85 వేల ఎకరాల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 29,053 ఎకరాల్లో మొక్కలు నాటినట్లు మంత్రి వెల్లడించారు.సాంప్రదాయ పంటలతో పోలిస్తే ఆయిల్‌పామ్‌కు ఉన్న ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యీకరణలో భాగంగా ప్రభుత్వం ఈ పంటను ప్రోత్సహిస్తోందన్నారు. రైతులను ఆయిల్‌పామ్ సాగు వైపు ప్రోత్సహించేందుకు మొక్కలు, డ్రిప్, మొదటి నాలుగేళ్లకు ఎరువులు, అంతర పంటల సాగు తదితరాలకు కలిపి ఎకరానికి రూ.46,250 వరకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని తెలిపారు. ఫామ్‌పాండ్లు, వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలను కూడా రాయితీపై అందిస్తున్నట్లు చెప్పారు.

టన్నుకు రూ.24,025 ధర...

ఆయిల్‌పామ్ చట్టం–1993 ప్రకారం ఫ్యాక్టరీ జోన్ కేటాయించిన ప్రతి ఆయిల్‌పామ్ కంపెనీ ప్రభుత్వం నిర్ణయించిన ధరకు ప్రతి నెలా ఆయిల్‌పామ్ గెలలను కొనుగోలు చేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయిల్‌పామ్ గెలలకు టన్నుకు రూ.24,025 ధర ఉందన్నారు. కనీస హామీ ధర (MGP) ప్రకటించాల్సింది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని అంశమని, అయినప్పటికీ రైతులకు మరింత భరోసా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వాన్ని MGP ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం డిమాండ్ చేస్తోందని తెలిపారు.

కొత్తగా ఆరు ఆయిల్‌పామ్ మిల్లులు...

రాష్ట్రంలో ప్రస్తుతం నాలుగు ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తున్నాయని మంత్రి తెలిపారు. ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో అశ్వారావుపేట, అప్పారావుపేట, నర్మెట్టలో, గోద్రెజ్ ఆధ్వర్యంలో అంజనాపురంలో మిల్లులు పనిచేస్తున్నాయని చెప్పారు. మరో ఆరు మిల్లుల నిర్మాణ పనులు కల్లూరుగూడెం, ఇంచెర్ల, పెద్దరాతు, రేగొండ/చిన్నపాక, యాచారం, శంకరంరెడ్డిపల్లి ప్రాంతాల్లో కొనసాగుతున్నాయని, వచ్చే ఏడాదికి ఇవి అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.సిద్దిపేట జిల్లా నర్మెట్టలో ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో రిఫైనరీ, ఆధునిక ప్యాకేజింగ్ కేంద్రం ఏర్పాటు పనులు ప్రారంభమయ్యాయని చెప్పారు. మిల్లుల ఏర్పాటుకు అవసరమైన సహాయ సహకారాలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు.

10 వేల ఎకరాల్లో పంట ఉంటే ఫ్యాక్టరీ ఏర్పాటు...

ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్న ప్రాంతాల్లో ప్రాసెసింగ్ మిల్లుల ఏర్పాటుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ఒక ఫ్యాక్టరీ నిరంతరాయంగా పనిచేయాలంటే కనీసం 10 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ పంట హార్వెస్టింగ్ దశకు రావాల్సి ఉంటుందని వివరించారు. ఇప్పటికే పలు ఫ్యాక్టరీలకు అనుమతులు ఇచ్చి నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని, అన్ని ఉమ్మడి జిల్లాల్లో మిల్లుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ములుగు, భూపాలపల్లి ప్రాంతాల్లో ఇప్పటికే ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించామని, జనగామ, మహబూబాబాద్ ప్రాంతాల్లో కూడా ఆయిల్‌పామ్ సాగు విస్తరిస్తున్నందున అక్కడ అదనపు ప్రాసెసింగ్ సదుపాయాల ఏర్పాటుపై దృష్టి సారిస్తున్నామని మంత్రి తెలిపారు. ఆరు నెలల్లో ఫ్యాక్టరీల నిర్మాణం పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని, ఎమ్మెల్యేలు తమ నియోజకవర్గాల్లో కనీసం 10–15 వేల ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు విస్తరించేలా రైతులను ప్రోత్సహిస్తే అక్కడే ఫ్యాక్టరీ ఏర్పాటుకు ప్రభుత్వం బాధ్యత తీసుకుంటుందని చెప్పారు.

మార్కెటింగ్, కోతుల బెడదకు పరిష్కారం...

ఆయిల్‌పామ్‌కు మార్కెటింగ్ సమస్య ఉండదని మంత్రి తెలిపారు. పంట కొనుగోలు కోసం ప్రాసెసింగ్ సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, కోతుల బెడద, అడవి జంతువుల వల్ల కలిగే ఇబ్బందులు కూడా ఆయిల్‌పామ్ సాగుతో తగ్గుతాయని చెప్పారు. ఆయిల్‌పామ్ పంట ఎగుమతులకు కూడా అవకాశాలు ఉన్నాయని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, బీసీలు, చిన్నకారు రైతులకు 80 శాతం, ఇతర రైతులకు 70 శాతం వరకు సబ్సిడీలు అందిస్తున్నామని మంత్రి తెలిపారు.

మల్చింగ్, షేడ్‌నెట్, డ్రిప్, స్ప్రింక్లర్ తదితర ఉద్యాన సదుపాయాలకు ప్రభుత్వం రాయితీలు అందిస్తోందన్నారు.

ఉద్యాన రంగ అభివృద్ధికి రూ.1,000 కోట్ల కార్యాచరణ...

వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలను అనుసంధానం చేసుకుని ఈ సంవత్సరం సుమారు రూ.1,000 కోట్లతో ఉద్యాన పంటల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు అవసరమైన అన్ని రకాల మౌలిక సదుపాయాలను దశలవారీగా అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు.

ఫామ్‌పాండ్ల ఏర్పాటుకు కూడా సబ్సిడీ అందిస్తున్నామని, ఉపాధి హామీ పథకం ద్వారా రైతులు ఉచితంగా ఫామ్‌పాండ్లు తవ్వుకునే అవకాశం ఉందన్నారు. వర్షపు నీటిని నిల్వ చేసుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవాలని రైతులకు సూచించారు. ఆయిల్‌పామ్ పంట వరి తో పోలిస్తే తక్కువ నీరు అవసరమవుతుంది, మొక్క నాటిన తర్వాత సుమారు 40 సంవత్సరాల వరకు దిగుబడి అందించే అవకాశం ఉన్నందున రైతులు ఈ పంట వైపు దృష్టి సారించాలని మంత్రి కోరారు.

బొప్పాయి మార్కెట్ ఏర్పాటుపై పరిశీలన...

జుక్కల్ నియోజకవర్గంలో బొప్పాయి మార్కెట్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కోరిన అంశంపై మంత్రి స్పందిస్తూ, ప్రస్తుతం అక్కడ సుమారు 36 ఎకరాల్లో మాత్రమే బొప్పాయి సాగు జరుగుతున్నందున తక్షణం ప్రత్యేక మార్కెట్ ఏర్పాటు చేసే అవకాశం లేదని తెలిపారు. అయితే సాగు విస్తీర్ణం పెరిగి, మార్కెట్ అవసరం ఏర్పడితే తగిన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.పోడు వ్యవసాయం చేస్తున్న రైతులను కూడా సోలార్ వ్యవస్థ వైపు మళ్లించి, భవిష్యత్తులో ఉద్యాన పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలన్నది రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన అని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌కు సమీప ప్రాంతాల్లో పండే ఉద్యాన పంటలను ఎగుమతి చేసే అవకాశాలను కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో ఉద్యాన పంటల సాగు విస్తరణతో రైతుల ఆదాయాన్ని పెంచడం, పంటల వైవిధ్యీకరణను ప్రోత్సహించడం, ప్రాసెసింగ్ పరిశ్రమలను ఏర్పాటు చేయడం, మార్కెటింగ్ సదుపాయాలను మెరుగుపరచడం ద్వారా ఉద్యాన రంగాన్ని మరింత బలోపేతం చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.

ప్రపంచంలో అత్యంత బలమైన , బలహీనమైన పాస్‌పోర్ట్‌లు ఇవే.. భారత్ స్థానం ర్యాంక్ ఎంతంటే?

ప్రపంచంలో అత్యంత బలమైన , బలహీనమైన పాస్‌పోర్ట్‌లు ఇవే.. భారత్ స్థానం ర్యాంక్ ఎంతంటే?అంతర్జాతీయ ప్రయాణాల్లో భారతీయుల పాస్‌పోర్ట్ శక్తి ఈ ఏడాది కొంత తగ్గింది. 2026 తాజా గ్లోబల్ పాస్‌పోర్ట్ పవర్ ర్యాంకింగ్‌లో భారత్ 73వ స్థానానికి పడిపోయింది. గతేడాది 66వ స్థానంలో ఉన్న భారత్.. ఈసారి ఏకంగా ఏడు స్థానాలు దిగజారింది. తాజా ర్యాంకింగ్ ప్రకారం భారత్ జింబాబ్వే, ఉగాండా, ఉజ్బెకిస్తాన్, సావో టోమే అండ్ ప్రిన్సిపే, వియత్నాం దేశాలతో కలిసి 73వ స్థానాన్ని పంచుకుంది.

తగ్గిన మొబిలిటీ స్కోర్

భారత పాస్‌పోర్ట్ Mobility Score 2025లో 73 ఉండగా.. 2026లో 69కి తగ్గింది. ఈ స్కోర్ ప్రధానంగా పాస్‌పోర్ట్ హోల్డర్లు ఇతర దేశాలకు ఎంత సులభంగా ప్రయాణించగలరనే అంశాన్ని ప్రతిబింబిస్తుంది. తాజా లెక్కల ప్రకారం భారత పాస్‌పోర్ట్‌తో 25 దేశాలకు వీసా లేకుండా ప్రయాణించవచ్చు. మరో 39 దేశాల్లో Visa on Arrival సదుపాయం ఉంది. అయితే 129 దేశాలకు ముందుగానే వీసా తీసుకోవాల్సి ఉంటుంది. గతేడాది 44 దేశాల్లో వీసా ఆన్ అరైవల్ సదుపాయం ఉండగా.. ఈ సంఖ్య ఇప్పుడు 39కి తగ్గింది. అంటే.. గతేడాదితో పోలిస్తే ముందస్తు వీసా అవసరం లేని లేదా సులభంగా ప్రవేశం పొందగల గమ్యస్థానాల సంఖ్యలో మార్పు కనిపిస్తోంది.

గతేడాది పరిస్థితి ఎలా ఉంది?

2025లో భారత పాస్‌పోర్ట్ 66వ స్థానంలో ఉంది. అప్పట్లో మొబిలిటీ స్కోర్ 73గా నమోదైంది. 44 దేశాల్లో భారతీయులకు వీసా ఆన్ అరైవల్ సదుపాయం ఉండేది. 2026లో స్కోర్ 69కి తగ్గడంతో పాటు ర్యాంక్ కూడా 73కు చేరింది. అయితే ఒక ముఖ్యమైన విషయం గుర్తుంచుకోవాలి. పాస్‌పోర్ట్ ర్యాంకింగ్ అనేది ప్రపంచవ్యాప్తంగా ఒకే విధంగా అంగీకరించిన అధికారిక ప్రమాణం కాదు. వివిధ సంస్థలు వేర్వేరు పద్ధతుల్లో లెక్కలు వేస్తాయి.

ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్ ఏది?

తాజా Passport Index ర్యాంకింగ్‌లో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE) మొదటి స్థానంలో ఉంది. UAE పాస్‌పోర్ట్‌కు 181 Mobility Score నమోదైంది. UAE పాస్‌పోర్ట్ హోల్డర్లు 138 దేశాలకు వీసా లేకుండా, మరో 43 దేశాలకు ద్వారా వెళ్లవచ్చు. కేవలం 17 దేశాలకు ముందస్తు వీసా అవసరం అవుతుంది. అంటే ఈ ర్యాంకింగ్ పద్ధతి ప్రకారం UAE పౌరులకు అంతర్జాతీయ ప్రయాణంలో అత్యధిక సంఖ్యలో గమ్యస్థానాలకు సులభమైన ప్రవేశం ఉంది.

అత్యంత బలహీనమైన పాస్‌పోర్ట్ ఏది?

ర్యాంకింగ్‌లో మరో చివరన ఆఫ్ఘనిస్తాన్ ఉంది. ఆ దేశ పాస్‌పోర్ట్ 99వ స్థానంలో, 35 Mobility Scoreతో ఉంది. ఆఫ్ఘన్ పాస్‌పోర్ట్ హోల్డర్లు కేవలం 6 దేశాలకు వీసా లేకుండా, మరో 29 దేశాలకు Visa on Arrival ద్వారా వెళ్లగలరు. మరో 163 దేశాలకు ముందుగానే వీసా పొందాల్సి ఉంటుంది.

ర్యాంక్ తగ్గిందంటే పాస్‌పోర్ట్ 'బలహీన పడిందా'?

. సాధారణంగా ఇలాంటి సూచీలు వీసా లేకుండా లేదా సులభమైన ప్రవేశంతో ఎన్ని దేశాలకు వెళ్లగలరనే అంశాన్ని ప్రధానంగా పరిగణిస్తాయి. అదే సమయంలో ప్రతి సంస్థ వీసా విధానాలను లెక్కించే విధానం వేర్వేరుగా ఉండొచ్చు. అందువల్ల ఒక ఇండెక్స్‌లో భారత్‌కు వచ్చిన ర్యాంక్‌ను మరో ఇండెక్స్‌లోని ర్యాంక్‌తో నేరుగా పోల్చడం సరైనది కాదు.

కేంద్ర ప్రభుత్వం ఏమంటోంది?

భారత పాస్‌పోర్ట్ ర్యాంకింగ్‌లపై కేంద్ర ప్రభుత్వం గతంలోనే స్పష్టత ఇచ్చింది. 2026 జూలై 31న లోక్‌సభలో ఇచ్చిన లిఖితపూర్వక సమాధానంలో విదేశీ వ్యవహారాల సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్.. కొన్ని ప్రైవేట్ సంస్థలు తమ సొంత ప్రమాణాలు, విధానాల ఆధారంగా పాస్‌పోర్ట్ రేటింగ్‌లు ప్రచురిస్తున్నాయని తెలిపారు. అలాగే పాస్‌పోర్ట్‌ల కు ర్యాంకులు కేటాయించేందుకు ప్రపంచవ్యాప్తంగా ఆమోదిం చిన ఏకైక ప్రమాణం లేదని, అందువల్ల ఏదైనా ఒక ర్యాం కింగ్ వ్యవస్థను ప్రపంచ ప్రమాణంగా పరిగణించలేమని ప్రభుత్వం పేర్కొంది. దీంతో తాజా 73వ ర్యాంక్‌ను కూడా ఒక ప్రైవేట్ ఇండెక్స్‌లోని కొలమానంగా చూడాల్సి ఉంటుంది.

ప్రయాణికులకు దీని అర్థం ఏమిటి?

సాధారణ భారతీయ ప్రయాణికుడికి ర్యాంక్ కంటే ముఖ్యమైన విషయం.. తాను వెళ్లాలనుకుంటున్న దేశం ప్రస్తుతం ఎలాంటి వీసా నిబంధనలు అమలు చేస్తుందన్నదే. ఒక దేశానికి వీసా అవసరం లేకపోవచ్చు. మరొక దేశంలో విమానాశ్రయంలోనే వీసా పొందే అవకాశం ఉండవచ్చు. ఇంకొన్ని దేశాలకు మాత్రం ప్రయాణానికి ముందే వీసా దరఖాస్తు చేసి అనుమతి పొందాలి. గమ్యస్థాన దేశం, ప్రయాణ ఉద్దేశం, బస వ్యవధి, అక్కడి తాజా ఇమ్మిగ్రేషన్ నిబంధనలు వంటి అంశాల ఆధారంగా వీసా అవసరాలు మారుతాయి.

తెలంగాణ లో ఆర్టీసీ బస్సు ప్రయాణికులకు శుభవార్త

కేసముద్రం .బస్ స్టేషన్

- కార్పొరేట్ లుక్‌లో మోడల్ బస్టాండ్లు, బిజినెస్ కాంప్లెక్స్‌లకు కేటాయింపులు!"
- మారిన ట్రెండ్.. మారిన ఆర్టీసీ: ప్రయాణానికే కాదు, వినోదానికి, షాపింగ్‌కు కేరాఫ్ అడ్రస్‌గా 13 హైటెక్ బస్టాండ్లు

- రైల్వేకు పోటీగా, మాల్స్‌కు దీటుగా! టీజీఎస్ ఆర్టీసీ సంచలన నిర్ణయం, మీ పట్టణంలోనూ 'హైటెక్' హంగులు
- ఇకపై బస్టాండ్ అంటే కేవలం వేచి చూడటం మాత్రమే కాదు. ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ అండ్ షాపింగ్ హబ్
- తెలంగాణ ఆర్టీసీ డిజిటల్ విప్లవం: 13 ప్రాంతాల్లో హైటెక్ 'ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్' బస్ స్టేషన్లు...
- ప్రయాణానికి వినోదం, వ్యాపారం తోడు: మల్టీప్లెక్స్ రేంజ్‌లో తెలంగాణ

'హైటెక్' బస్టాండ్లు...

హైదరాబాద్ వెలుతురు సెప్టెంబర్ 16:

మారే కాలానికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ ఆర్టీసీ) తన రూపురేఖలను సమూలంగా మార్చేస్తోంది. కేవలం ప్రయాణానికే పరిమితం కాకుండా.. వ్యాపారం, వినోదం, ఇతర రవాణా వ్యవస్థల కలయికగా 'ఇంటిగ్రేటెడ్ ట్రాన్సిట్ సిస్టమ్' విధానంలో 13 నూతన హైటెక్ బస్ స్టేషన్ల నిర్మాణానికి రంగం సిద్ధం చేసింది.ప్రయాణికులకు రైల్వేతో పాటు ఇతర రవాణా వ్యవస్థలతో అనుసంధానం కల్పిస్తూ, ఎయిర్‌పోర్ట్ స్థాయి సదుపాయాలతో వీటిని తీర్చిదిద్దబోతున్నారు. తెలంగాణ ప్రభుత్వ సహకారం, టీజీఎస్ ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి వినూత్న ఆలోచనతో రూపొందించిన ఈ బృహత్తర ప్రాజెక్టుకు ప్రభుత్వం, రవాణా శాఖల నుంచి ఇప్పటికే అధికారిక అనుమతులు లభించాయి.

మల్టీప్లెక్స్ రేంజ్ హంగులు – ఒకే చోట అన్నీ...

గతంలో బస్టాండ్ అంటే గుర్తొచ్చే ఇరుకు ప్రదేశాలు, అసౌకర్యాలకు ఇక చెక్ పడనుంది. నూతనంగా నిర్మించే

బస్ స్టేషన్లలో లభించే ప్రత్యేకతలు:

మల్టీ-మోడల్ కనెక్టివిటీ: బస్సు దిగగానే రైల్వే లేదా రవాణా సాధనాలను సులభంగా చేరుకునే సదుపాయం.

షాపింగ్ & బిజినెస్ కాంప్లెక్స్‌లు:

స్థానిక, ప్రముఖ వ్యాపారులు తమ బిజినెస్ విస్తరణ కోసం వాణిజ్య సముదాయాలు (కమర్షియల్ స్పేస్). వినోదం ఆహారం: ప్రయాణికులు వేచి సమయంలో ఆహ్లాదాన్ని పంచే గేమింగ్, ఎంటర్‌టైన్‌మెంట్ జోన్లు.

వ్యాపారవేత్తలకు ఆహ్వానం :

ఈ నూతన హైటెక్ బస్టాండ్లలో షాపులు, బిజినెస్ కాంప్లెక్సుల కేటాయింపు కోసం ఆసక్తిగల వ్యాపారులు ఆర్టీసీ యాజమాన్యాన్ని సంప్రదించవచ్చని సంస్థ ప్రకటించింది.

నూతన బస్ స్టేషన్లు ఏర్పాటు కానున్న 13

ప్రాంతాలు:

నాగర్‌కర్నూల్, రేగొండ, హుజూర్ నగర్, కోదాడ, కొడంగల్, కోస్గి, మద్దూరు, కేసముద్రం, హుస్నాబాద్, ములుగు, మధిర, నల్గొండ, కొత్తగూడెం ఆర్టీసీ తీసుకున్న ఈ నిర్ణయంతో ప్రయాణికులకు రవాణా మరింత సులభతరం కావడమే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణ ప్రాంగణాలు ఆధునిక హంగులతో కొత్త కళను సంతరించుకోనున్నాయి. త్వరలోనే ఈ మోడల్ బస్ స్టేషన్ల నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి.సరికొత్త వరవడితో పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్‌ను ప్రజాదరణ పొందేలా మారుస్తున్న టీజీఎస్ ఆర్టీసీ, ఈ హైటెక్ బస్టాండ్లతో ప్రయాణికులకు మరింత చేరువ కాబోతోందనడంలో ఎలాంటి సందేహం లేదు.

పొన్నం సత్తయ్య 16వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు

కరీంనగర్, వెలుతురు, సెప్టెంబర్ 16:

రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తండ్రి, దివంగత పొన్నం సత్తయ్య 16వ వర్ధంతి సందర్భంగా బుధవారం కరీంనగర్‌లోని తోటలో ఉన్న ఆయన ఘాట్ వద్ద ఘనంగా నివాళులు అర్పించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ తన సోదరులు పొన్నం అశోక్ గౌడ్, పొన్నం రవిచంద్రతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి పొన్నం సత్తయ్య సమాధి వద్ద పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు , సర్పంచ్‌లు, మున్సిపల్ చైర్మన్‌లు, మార్కెట్ కమిటీ చైర్మన్‌లు, కార్పొరేటర్లు, ప్రజాప్రతి

నిధులు, రవాణా, బీసీ సంక్షేమ శాఖల అధికారులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పొన్నం సత్తయ్య గారికి నివాళులు అర్పించారు. వర్ధంతి సందర్భంగా కుటుంబ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పొన్నం సత్తయ్య గారి సేవలను స్మరించుకున్నారు. ఆయన ప్రజా సేవా స్ఫూర్తిని,

ఆశయాలను కొనసాగిస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

కవులు, కళాకారుల పుట్టిల్లు కరీంనగర్

- దేశంలో ఎక్కడా లేనంత మంది కవులు, కళాకారులు కరీంనగర్ సొంతం
- మధుపాలీస్ "క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్" బుక్ అద్భుతం
- విద్యా సంస్థలకు, యువతకు ఎంతో ఉపయోగపడే పుస్తకం
- మోదీజీ చరిత్రను పుస్తక రూపంలో తెలుగు వారికి అందించండి
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కామెవంట్స్...
- సాయి మానేరు స్కూల్ లో మధుపాలీస్ పుస్తకావిష్కరణ
- కరీంనగర్ మేయర్, డిప్యూటీ మేయర్ సహా పలువురు హాజరు

కరీంనగర్ వెలుతురు సెప్టెంబర్ 16:

కవులు, కళాకారుల పుట్టిల్లు కరీంనగర్ అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. తాను దేశమంతా పర్యటిస్తున్నానని, అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నాని చెప్పిన బండి సంజయ్ కరీంనగర్ లో ఉన్నంత మంది కవులు, కళాకారులు మరే జిల్లాలోనూ లేరని చెప్పారు. సమాజానికి ఎంతో సేవ చేస్తున్న కవులు, కళాకారులు పుట్టిల్లు కరీంనగర్ నుండి తాను ఎంపీగా, మంత్రిగా కొనసాగడం చాలా సంతోషంగా ఉందన్నారు. బుధవారం రోజున కరీంనగర్ లోని మంకమ్మ తోట సాయి మానేరు స్కూల్ లో కవి, రచయిత, ఎస్సారార్ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్, లయన్ కెప్టెన్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ సమకాలీన అంశాలపై రాసిన ఆర్టికల్స్ తో రూపొందించిన పుస్తకాన్ని మధుపాలీస్ ''క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్' పేరుతో కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు కరీంనగర్ మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్, బీజేపీ కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, మానేరు స్కూల్స్ అధినేత అనంత రెడ్డి, టీబీఎస్ఎస్ అధ్యక్షులు దాస్యం సేనాధిపతి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏమన్నారంటే.నేను దేశమంతా తిరుగుతున్నాను. అనేక కార్యక్రమాల్లో పాల్గొంటున్నా. కానీ దేశంలో ఎక్కడా లేనంత మంది కళాకారులు కరీంనగర్ లో వున్నారు. వీరంతా సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారు. అందులో డాక్టర్ మధుసూదన్ రెడ్డి ఒకరు. ఇక్కడ నేను ఎంపీగా, మంత్రిగా ఉండటం నా అదృష్టం.మధుపాలీస్ ''క్యాలెండర్ ఆఫ్ ఈవెంట్స్'' పేరుతో లయన్ కెప్టెన్, ఎస్సారార్ కాలేజీ రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి గారు రాసిన ఆర్టికల్స్ ను ఈ విధంగా పుస్తక రూపంలో తీసుకురావడం, నా చేతుల మీదుగా ఆ పుస్తకాన్ని రిలీజ్ చేయడం చాలా సంతోషంగా ఉంది. ఎందుకంటే... ఈ 400 పేజీల పుస్తకం విద్యా సంస్థలకు, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న యువతకు ఎంతో ఉపయోగపడుతుంది. కాలేజీ ప్రిన్సిపాల్ గా రిటైర్డ్ అయి విశ్రాంతి తీసుకోవాల్సిన మధుసూదన్ రెడ్డి అవిశ్రాంతంగా ఇలాంటి ఆర్టికల్స్ రాస్తూ సమాజానికి ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నారు. రేపు ప్రధానమంత్రి మోదీ జన్మదినం. ఒకనాడు విదేశాలకు వెళతానంటే వీసా కూడా నిరాకరించిన దేశాలు సైతం నేడు మోదీ సేవలను చూసి రెడ్ కార్పెట్ తో స్వాగతం పలుకుతున్నాయి. ఆయన సాష్టాంగ పడుతున్నయి. మోదీ సేవను చూసి సగటు భారతీయుడు సైతం నేను ఇండియన్ అని గల్లా ఎగిరేసేలా పని చేస్తున్నారు. అంతటి గొప్ప చరిత్ర కలిగిన మోడీ గురించి ఎన్నో విషయాలున్నాయని, వాటిని పుస్తక రూపంలో తెలుగు వాళ్లకు అందించాల్సిన అవసరం ఉంది. ధుసూదన్ రెడ్డిని కలవడం అంటే చరిత్రను తరచి చూడటమే. ఇలాంటి పుస్తకాన్ని ఆయన మాత్రమే రాయగలరు. మోదీ చరిత్రను పుస్తక రూపంలో తెలుగు ప్రజలకు అందించాలని మధుసూదన్ రెడ్డిని కోరుతున్నా. నేడు మోదీ బర్త్ డే సందర్భంగా దేశమంతా ఆశీర్వాద దీపం వెలిగించి మోడీని ఆశీర్వదించేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా కేంద్రం నుండి లబ్ది పొందిన ప్రతి ఒక్కరూ ఒక్కో దీపాన్ని వెలిగించాలని కోరుతున్నా.

తెలంగాణలో రెండు మెగా లెదర్ పార్కులకు గ్రీన్ సిగ్నల్

- లెదర్ ఆర్టిసన్స్ కల నెరవేర్చేందుకు చర్యలు – పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 17:

తెలంగాణ రాష్ట్రంలో రెండు మెగా లెదర్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ మేరకు టీజీఎల్ఐపీసీ (టీఎస్ఐఐసీ/ లెదర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించిన సంస్థ) ఎండీకి అవసరమైన విధి విధానాలు రూపొందించి, ప్రాజెక్టు నివేదిక సిద్ధం చేయాలని పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలు జారీ చేసినట్లు తెలంగాణ స్టేట్ లెదర్ ఆర్టిసన్స్ ప్రమోషన్ కో–ఆపరేటివ్ సొసైటీ తెలిపింది.గత రెండు దశాబ్దాలుగా తెలంగాణలో లెదర్ పార్కుల పునఃప్రారంభం, లెదర్ ఆర్టిజన్లకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి కోసం కేటాయించిన భూములను పరిరక్షించడం కోసం డా. ఆరెపల్లి రాజేందర్ ఆధ్వర్యంలో ఆర్టిసన్స్ సంఘాలు పోరాటం చేస్తున్నాయని సొసైటీ జనరల్ సెక్రటరీ మొలుగురాజు తెలిపారు.సెప్టెంబర్ 15న పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో డా. ఆరెపల్లి రాజేందర్ చర్చించిన అనంతరం రెండు మెగా లెదర్ పార్కుల ఏర్పాటుకు సంబంధించి అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. 2001–2004 మధ్య శిక్షణ పొందిన మాస్టర్స్, ట్రైనర్స్, ఆర్టిసన్స్ ఐక్యంగా చేసిన పోరాటం ఫలితంగానే ఈ పురోగతి సాధ్యమైందని తెలిపారు.తెలంగాణలో ఇటీవల నిర్వహించిన కులగణనలో అత్యధిక జనాభా కలిగిన వర్గాల్లో మాదిగ సమాజం ఒకటిగా ఉందని, వారి సంప్రదాయ వృత్తితో అనుసంధానమైన లెదర్ ఉత్పత్తుల పరిశ్రమలను అభివృద్ధి చేయడం ద్వారా ఆర్థిక, ఉపాధి అవకాశాలను పెంచాల్సిన అవసరం ఉందని సొసైటీ పేర్కొంది .లెదర్ పరిశ్రమల పునఃప్రారంభానికి సంబంధించి జరిగిన ప్రభుత్వ సమీక్ష సమావేశా ల్లో పాల్గొని, సమావేశాల వివరాలు, మినిట్స్ ఆఫ్ మీటింగ్ తయారీలో సహకరించిన మంత్రులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వివేక్ వెంకటస్వామి, డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, అలాగే వివిధ ప్రజాప్రతినిధులు, సంఘాల నాయకులకు సొసైటీ కృతజ్ఞతలు తెలిపింది.లెదర్ పరిశ్రమల ఏర్పాటుకు కృషి చేసిన మందకృష్ణ మాదిగ, ప్రొఫెసర్ కాసిం, పల్లెల వీరాస్వామి, డాక్టర్ రాజమౌళి, మాదిగ మేధావుల ఫోరం నాయకులు, మోచి, సమగ్ర మోచి, డోర్ తదితర సంఘాల నాయకులు, మాస్టర్స్, ట్రైనర్స్, ఆర్టిసన్స్ అందరి ఐక్యత, పోరాటం ఫలితంగానే రాష్ట్రంలో రెండు మెగా లెదర్ పార్కుల ఏర్పాటు దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.రెండు మెగా లెదర్ పార్కుల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు ప్రారంభించడంపై తెలంగాణ రాష్ట్ర లెదర్ మాస్టర్స్, ఆర్టిసన్స్ సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి.

అడిడాస్‌లో భారీ ఉద్యోగ కోతలు.. గురుగ్రామ్ టెక్ హబ్‌లో 50 శాతం మందికి షాక్!

న్యూఢిల్లీ వెలుతురు సెప్టెంబర్ 16:

ప్రముఖ స్పోర్ట్స్‌వేర్ సంస్థ అడిడాస్ (Adidas) భారత టెక్నాలజీ విభాగంలో ఉద్యోగాల కోతకు నిర్ణయం తీసుకుంది. గురుగ్రామ్‌లోని ఇండియా టెక్ హబ్‌లో దాదాపు 50 శాతం మంది ఉద్యోగులు ప్రభావితమయ్యే అవకాశం ఉన్నట్లు తాజా నివేదికలు వెల్లడించాయి. అయితే ఎంతమంది ఉద్యోగాలు కోల్పోతారనే ఖచ్చితమైన సంఖ్యను కంపెనీ అధికారికంగా వెల్లడించలేదు.గురుగ్రామ్ టెక్ హబ్ లో సుమారు 700 మంది పనిచేస్తున్నారని కథనాలు వెలువడుతున్నాయి. వీరిలో సుమారు 300 నుంచి 350 మంది లేదా అంతకంటే ఎక్కువ మంది ఉద్యోగాల కోతకు గురయ్యే అవకాశం ఉందని సమాచారం. ప్రభావిత ఉద్యోగుల్లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, డేటా సైంటిస్టులు, డేటా ఇంజనీర్లు ఉన్నట్లు తెలుస్తోంది

ఉద్యోగులకు ఎప్పుడు సమాచారం?

సెప్టెంబర్ 15న నిర్వహించిన టౌన్‌హాల్ సమావేశంలో ఉద్యోగులకు పునర్వ్యవస్థీకరణ నిర్ణయాన్ని తెలియజేసినట్లు నివేదికలు చెబుతున్నాయి. ప్రభావిత ఉద్యోగులను రెండు గ్రూపులుగా విభజించినట్లు సమాచారం. కొందరికి ఎగ్జిట్ లెటర్లు అందగా, మరికొందరిని డిసెంబర్ వరకు కొనసాగించి ఇతర టెక్ హబ్‌లకు బాధ్యతలు అప్పగించే ప్రక్రియలో భాగం చేయనున్నట్లు తెలుస్తోంది. అంతర్గతంగా ఇతర అవకాశాలను వెతుక్కోవడానికి కూడా వారికి అవకాశం ఇవ్వనున్నట్లు సమాచారం.

కంపెనీ ఏమంటోంది?

భారత్‌లోని టెక్నాలజీ సంస్థలో కొన్ని ఉద్యోగా లను తగ్గించాలనే కఠినమైన నిర్ణయం తీసుకున్నట్లు అడిడాస్ ధృవీకరించింది. మారుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా ఆపరేటింగ్ మోడల్‌ను సర్దుబాటు చేసుకోవడం, సంస్థలోని కొన్ని విభాగాలను సరళీకృతం చేయడం, కీలక సామర్థ్యాలను బలోపేతం చేయడమే ఈ మార్పుల ఉద్దేశ్యమని కంపెనీ తెలిపింది. ప్రభావిత ఉద్యోగులకు ట్రాన్సిషన్ సపోర్ట్ అందిస్తామని పేర్కొంది. అయితే ఉద్యోగ

కోతల ఖచ్చిత సంఖ్యను మాత్రం వెల్లడించలేదు. అడిడాస్‌కు గురుగ్రామ్‌లో ఇంజినీరింగ్ టెక్ హబ్ ఉంది. డిజిటల్ అనుభవాలు, ఈ–కామర్స్ కార్యకలాపాలకు ఈ హబ్ పనిచేస్తోంది. కంపెనీ అధికారిక కెరీర్ పేజీ ప్రకారం గురుగ్రామ్‌లో అడిడాస్‌కు టెక్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయి. కాగా, ఉద్యోగ కోతలపై మరిన్ని వివరాలు, ప్రభావిత ఉద్యోగుల సంఖ్య, పరిహారం, రీ–హైరింగ్‌కు సంబంధించిన పూర్తి సమాచారం కంపెనీ నుంచి ఇంకా వెల్లడి కావాల్సి ఉంది.

తెలంగాణకు భారీ వర్షసూచన.. వాతావరణశాఖ అలర్ట్.. లేటెస్ట్ వెదర్ రిపోర్ట్ ఇదే..

హైదరాబాద్, వెలుతురు సెప్టెంబర్ 17:

పశ్చిమ రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల నుండి 2026 సెప్టెంబర్ 19 నాటికి నైరుతి రుతుపవనాలు వెనుదిరిగేందుకు పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయి. సముద్ర మట్టం వద్ద రుతుపవన ద్రోణి ప్రస్తుతం సౌరాష్ట్ర, పరిసర ఈశాన్య అరేబియా సముద్రం మీదుగా ఉన్న అల్పపీడన కేంద్రం, డీసా, జైపూర్, ఆగ్రా, లక్నో, గయా, సాగర్ దీవి మీదుగా ఆగ్నేయ దిశగా ఈశాన్య బంగాళాఖాతం వరకు వెళ్తోంది. ఈరోజు (2026 సెప్టెంబర్ 16) ఉదయం 08:30 గంటల సమయానికి ఉత్తర థాయ్‌లాండ్ ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడి, సముద్ర మట్టానికి 7.6 కిలోమీటర్ల ఎత్తు వరకు విస్తరించి ఉంది. ఇది సెప్టెంబర్ 18 సాయంత్రానికి ఉత్తర అండమాన్ సముద్రంపైకి ప్రవేశించే అవకాశం ఉంది. దీని ప్రభావంతో సెప్టెంబర్ 19 సాయంత్రం నాటికి అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉంది. ఆ తర్వాత ఇది క్రమంగా బలపడి రానున్న 3-4 రోజుల్లో పశ్చిమ-వాయువ్య దిశగా కదులుతూ దక్షిణ ఒడిశా – ఉత్తర ఆంధ్రప్రదేశ్ తీరాలను చేరుకునే అవకాశం ఉంది. దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ, పరిసర ప్రాంతాలలో ఉన్న ఉపరితల ఆవర్తనం, ప్రస్తుతం సముద్ర మట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్, ఆనుకుని ఉన్న రాయలసీమ ప్రాంతాలపై కొనసాగుతోంది.

వాతావరణ సూచన

ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం స్పష్టం చేసింది. రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కొన్నిచోట్ల కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈరోజు, రేపు, ఎల్లుండి రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఉరుములతో పాటు 30 నుండి 40 కి మీ వేగం కలిగిన ఈదురుగాలులతో కూడిన వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈదురు గాలులు బలంగా వీచే అవకాశం ఉన్న క్రమంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. రాబోయే మూడ్రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశముందని అంచా వేసింది.కాగా తెలంగాణలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో వానలు కురుస్తున్నాయి. మొన్నటివరకు ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు లేకపోవడంతో రైతులు నష్టపోయారు. ఇప్పుడు వర్షాలు పడుతుండటంతో కాస్త ఊరట చెందుతున్నారు. రాష్ట్రంలో గత ఏడాది పోలిస్తే తక్కువ వర్షపాతం నమోదైంది. ఎల్‌నినో ప్రభావంతో వర్షభావ పరిస్థితులు ఏర్పడ్డాయి.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com